
మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 31.08.2026 | సంపుటి : 01 | సంచిక : 242 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 31.08.2026 | Volume : 01 | Issue :242 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..



## నేడు వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం



- మార్కాపురంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందన్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల వెలిగొండ కలను నిజం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- నల్లమల కొండల గుండా నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు
- తొలి దశలో లక్షలాది మందికి సాగు, తాగునీటి ప్రయోజనం
- రేపు వెలిగొండ పండుగ వద్ద కలుద్దామంటూ ప్రజలకు పిలుపు

**అమరావతి, ఆగస్టు 30:** మార్కాపురం జిల్లా గడ్డపై సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు పడనుందని, రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆయన తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు మూడు దశాబ్దాలుగా కంటున్న వెలిగొండ కల, **మిగతాది 2లో...**

# ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం

- 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని

**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది.

ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన **మిగతాది 2లో...**





# మరో జల ప్రళయం..?
## నేపాల్‌లో హై అలర్ట్ జారీ

- నేపాల్‌లోని భోటే కోశి నదికి ఆకస్మిక వరద హెచ్చరిక జారీ
- నదిలో ప్రవాహం పెరిగిన శబ్దాలు రావడంతో అప్రమత్తమైన అధికారులు
- రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- హిమానీనదం విస్ఫోటనం తర్వాత మరో సంక్షోభంతో నేపాల్ ఆందోళన

**అమరావతి, ఆగస్టు 30:** ఇటీవలే హిమానీనదం విస్ఫోటనం కారణంగా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న నేపాల్‌ను మరో ముప్పు భయపెడుతోంది. భోటే కోశి నదిలో నీటి ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో జాతీయ విపత్తు అవాయ తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్‌ఆర్‌ఎంఏ) నేడు తీవ్ర వరద హెచ్చరికలు జారీ చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, స్థానిక అధికారులు అత్యంత **మిగతాది 2లో...**

# దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..

- జైపూర్‌లో కొందరికి మళ్లీ నిర్వహణ
- మొత్తం 2.65 లక్షల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- జైపూర్‌లో విద్యుత్ అంతరాయం... 2,445 మందికి మళ్లీ పరీక్ష
- సెప్టెంబర్ 5న ప్రభావిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణ
- భారీ భద్రత, నిఘా మధ్య పరీక్షలు నిర్వహించిన ఎన్‌బీఈఎంఎస్



**న్యూఢిల్లీ,ఆగస్టు 30:** దేశవ్యాప్తంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 2.65 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. అయితే, జైపూర్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అక్కడి అభ్యర్థులకు మళ్లీ పరీక్ష **మిగతాది 2లో...**

# 77వసారి ఢిల్లీకి సీఎం రేవంత్

- మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మంతనాలు







# మొక్కలు నాటే లక్ష్యం 91 శాతం పూర్తి

- ఇంటికో పండ్ల మొక్క..ఆరోగ్యానికి బంగారు బాట- వనమహోత్సవ పురోగతి సమీక్షలో మంత్రి సీతక్క



# మాజీ మంత్రి ధర్మాన పై కేసు

- బలవంతంగా గృహ ప్రవేశాలు చేయించారని ఆరోపణ
- ధర్మానతో పాటు మరో ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు
- గృహనిర్మాణ శాఖ డీఈఈ ఫిర్యాదుతో పోలీసుల చర్యలు
- హుద్‌హుద్ బాధితుల ఇళ్ల పంపిణీలో వివాదం

**అమరావతి,ఆగస్టు 30:** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా గృహ ప్రవేశాలు చేయించారన్న ఆరోపణల నేపథ్యంలో శనివారం **మిగతాది 2లో...**

# హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

- రూ.500 కోట్ల భూమిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే కుట్ర
- ఉపసంహరించుకోవాలని
- మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్
- సీఎం ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ




# నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

- రంగంలోకి భారత్, చైనా రెస్క్యూ బృందాలు
- 788కి పెరిగిన మృతుల సంఖ్య
- ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు




# ప్రచారం కోసమే జగన్పై నిందలు
## విజయసాయిపై సజ్జల ఫైర్

**అమరావతి,ఆగస్టు 30:** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విజయసాయి రెడ్డి విమర్శలపై తీవ్రంగాస్పందించారు. విజయసాయిని జగన్ గతంలోఎంతో అభిమానించారని, ఇప్పుడు సొంత రాజకీయాల కోసం, ప్రచారం కోసం జగన్ ను, వైసీపీనిఆయన విమర్శించడం సరికాదని అన్నారు. విజయసాయి రెడ్డి సొంతంగా రాజకీయాలు చేసుకోవచ్చని, అయితే తమను టార్గెట్ చేస్తే మాత్రం గట్టిగాస్పందిస్తామని సజ్జల హెచ్చరించారు. విజయసాయి **మిగతాది 2లో...**



# ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం

**(మొదటి పేజీ తరువాయి)**

30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.

రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.

# మరో జల ప్రళయం..?

**(మొదటి పేజీ తరువాయి)**

అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. టిబెట్ సరిహద్దు సమీపంలో హిమాలయాల్లో హిమానీనదం కూలిపోవడంతో అనేక గ్రామాలు ధ్వంసమై, భారీ వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పెను విషాదం నుంచి కోలుకోకముందే ఇప్పుడు భోటే కోశి నది నుంచి మరో ప్రమాదం పొంచి ఉంది.

"భోటే కోశి నదిలో వరద ప్రవాహం పెరిగిన శబ్దాలు వినిపించినట్టు రసువా జిల్లా పరిపాలన కార్యాలయానికి సమాచారం అందింది" అని ఎన్‌డీఆర్ఆర్ఎంఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ ద్వారా వెల్లడించింది. ఈ సమాచారం మేరకు రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. నది చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తదుపరి సమాచారం అందిన వెంటనే మరిన్ని వివరాలు అందిస్తామని తెలిపింది.

కొద్దిసేపటికే ఎన్‌డీఆర్ఆర్ఎంఏ మరో పోస్ట్ చేసింది. భోటే కోశిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు నివేదికలు అందుతున్నాయని, అందువల్ల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. "రసువాలోని భోటే కోశి నదిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు తెలుస్తోంది. కాబట్టి రసువా, నువాకోట్, ధాదింగ్, చిత్వాన్ సహా ప్రభావిత ప్రాంతాలలో సహాయ, పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమైన సిబ్బంది, నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని విజ్ఞప్తి చేసింది. ఈ ఆకస్మిక పరిణామంతో నేపాల్ అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. సహాయక బృందాలను అప్రమత్తం చేస్తూ, నష్టం జరగకుండా చర్యలు ముమ్మరం చేసింది.

# మాజీ మంత్రి ధర్మాన పై కేసు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆయనతో పాటు మరో ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

గృహనిర్మాణ శాఖ శ్రీకాకుళం డీఈఈ వి.వి. సత్యాజీ అందజేసిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరణం సురేశ్ వెల్లడించారు. గతంలో హుద్‌హుద్ తుపాను బాధితులైన మత్స్యకార కుటుంబాల కోసం ప్రభుత్వం గృహాలను నిర్మించింది. పంపిణీ సమయంలో కొంతమంది లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడంతో ఆయా ఇళ్లను ఖాళీగా ఉంచారు.

ఈ నేపథ్యంలో తమకు ఆ ఇళ్లను కేటాయించాలని కోరుతూ వైసీపీకి చెందిన కొందరు మత్స్యకారులు గతంలో కలెక్టరుకు విన్నవించుకున్నారు. అయితే, గత మే 14వ తేదీన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, జడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్యతో పాటు మరో ఆరుగురు మత్స్యకారులు నిబంధనలకు విరుద్ధంగా ఆ ఇళ్లలోకి బలవంతంగా ప్రవేశించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

డీఈఈ ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సురేశ్ వివరించారు. ఈ పరిణామం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది


# ప్రచారం కోసమే జగన్పై నిందలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆరోపణలను ఇకపై పట్టించుకోబోమని,పార్టీ నేతలు కూడా వాటికిప్రాధాన్యం ఇవ్వొద్దనిసూచించారు. జగన్ నాయకత్వాన్ని లక్ష్యంగాచేసుకుని వ్యక్తిత్వ హననం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందిజగనేనని, వైసీపీకి సుదీర్ఘకాలం నాయకత్వంవహించే సత్తా ఆయనకే ఉందన్నారు. పార్టీని వీడినవారి గురించి జగన్ ఎప్పుడూ ప్రతికూలంగామాట్లాడలేదనిచెప్పారు. జగన్ మతమార్పిడులనుప్రోత్సహించారని విజయసాయి చేసిన ఆరోపణలుదారుణమని సజ్జల మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే జగన్, వైసీపీపైవిమర్శలు చేస్తున్నారని, విజయసాయి పబ్లిసిటీకోసమే ఈ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

# నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**● రంగంలోకి భారత్, చైనా రెస్క్యూ బృందాలు ● 788కి పెరిగిన మృతుల సంఖ్య ● ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు**



**ఖాట్మండ్ ఆగస్టు 30:** నేపాల్‌లో జల ప్రళయం సృష్టించిన ముప్పునకు మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఆకస్మిక వరదలతో మృతుల సంఖ్య 788కు చేరిందని నేపాల్ పోలీసులు తెలిపారు. తాజా గణాంకాల ప్రకారం.. చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 264 మంది మరణించారు. ఆ తర్వాత నవల్పరాసి ఈస్ట్‌బిలో 194, నవల్పరాసి వెస్ట్‌బిలో 120, గూర్ఖాలో 58, నువాకోట్‌బిలో 52, ధాడింగ్‌బిలో 50, తున హున్‌బిలో 37, రుసువాలో 13 మంది ప్రాణాలు కోల్పో యారు. కాగా, నేపాల్ వరదల్లో ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు అయ్యారనీ, అందులో నేపాల్ పౌరులు ఉన్నారని ఎన్‌డీఆర్ఆర్ఎంఏ పేర్కొంది. గుర్తు తెలియని మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కోసం, వాటిని దేశవ్యాప్తంగా 21 ఆస్పత్రులలో భద్రపరిచినట్టు వివరిం చింది. ప్రస్తుతం 239 మంది క్షతగాత్రులు ఆస్ప త్రులలో చికిత్స పొందుతున్నారని పేర్కొంది. మరోవైపు 20వేల మంది భద్రతా సిబ్బంది భూమార్గం ద్వారా ఇప్పటివరకు మొత్తం 8,730 మందిని సురక్షిత ప్రాం తాలకు చేర్చారు. వైమానిక సిబ్బంది 363 హెలికాప్టర్ ట్రిప్పుల ద్వారా 236 మంది విదేశీయులతో సహా 3,081 మందిని సురక్షితంగా బయటకు తీసుకొ చ్చారు. వరదల్లో చిక్కుకున్న ఒక హైడ్రోపవర్ టన్నెల్ నుంచి 279 మందిని రక్షించారు. మరోవైపు శిథిలాల కింద ఉన్నవారిని రక్షించేందుకు భారత్, చైనా స్పెషల్ రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గుర్తుపట్ట లేనంతగా ఛిద్రమైన మృత దేహాలకు డీఎన్ఏ పరీక్షలు, సామూహిక అంత్య క్రియలతో నేపాల్‌లో హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి.

# దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించనున్నట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ పకటించింది.

దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 339 నగరాల్లో ఏర్పాటు చేసిన 1,111 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం 2.73 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 2,65,980 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పరీక్షల నిర్వహణ ప్రక్రియ అత్యంత భద్రత నడుమ, సజావుగా సాగిందని ఎన్‌బీఈఎంఎస్ ఒక ప్రకటనలో సంతృప్తి వ్యక్తం చేసింది.పరీక్షల నిర్వహణ దేశవ్యాప్తంగా సజావుగా సాగినప్పటికీ, జైపూర్‌లోని ఒక కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అక్కడ పరీక్ష రాస్తున్న 2,445 మంది అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభావిత విద్యార్థుల కోసం సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ స్పష్టం చేసింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బోర్డు తెలిపింది. వారికి పరీక్షా కేంద్రం వివరాలు త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చింది.

పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్‌బీఈఎంఎస్ భారీ ఏర్పాట్లు చేసింది. దేశవ్యాప్తంగా 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు 2,527 మంది ఫ్యాకల్టీ సభ్యులను ఇండిపెండెంట్ అప్రైజర్లుగా నియమించారు. అదనంగా, 700 మందికి పైగా డీన్లు, డైరెక్టర్లు, సీనియర్ ప్రొఫెసర్లతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. అన్ని పరీక్షా కేంద్రాలను లైవ్ సీసీటీవీ నిఘాలో ఉంచారు. వీటిని ఢిల్లీ ద్వారకలోని ఎన్‌బీఈఎంఎస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ సెంటర్ నుంచి నిరంతరం పర్యవేక్షించారు. ఈ రియల్-టైమ్ నిఘా కోసం ఎన్‌బీఈఎంఎస్, టీసీఎస్‌కు చెందిన 190 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పనిచేసింది.

పరీక్షల నిర్వహణ విజయవంతం కావడం వెనుక భాగస్వాములైన వైద్య సంస్థలు, ఫ్యాకల్టీ, భద్రతా ఏజెన్సీలు, టెక్నాలజీ బృందాల సమన్వయం ఉందని ఎన్‌బీఈఎంఎస్ పేర్కొంది. అభ్యర్థులు చూపిన సహనానికి, విశ్వాసానికి ధన్యవాదాలు తెలుపుతూ, పరీక్షల నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి కృషిని అభినందించింది.

# మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..

**(మొదటి పేజీ తరువాయి)**

కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరవుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.





## వెలిగొండ ప్రాజెక్టు ట్రయల్ విజయవంతం..

**హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్న కృష్ణా జలాలు..**

ప్రకాశం జిల్లాతో పాటు పలు జిల్లాల దశాబ్దాల సాగు, తాగునీటి కలను సాకారం చేసే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి అధికారులు ఆదివారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో కరవు సీమలో ఆనందం వెల్లివిరుస్తోంది.

ఆదివారం ఉదయం అధికారులు కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి సొరంగ మార్గంలోకి కృష్ణా జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్ల పనితీరు, సొరంగంలో నీటి ప్రవాహ వేగాన్ని, నీటి తరలింపు ప్రక్రియను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. సొరంగంలో పరుగులు తీసిన కృష్ణా జలాలు గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి సమీప ప్రజలను అప్రమత్తం చేశారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీశైలం జలాశయం ముందు భాగం నుంచి సుమారు 43.5 టీఎంసీల కృష్ణా వరద జలాలను తరలించి, నల్లమల సాగర్‌లో నిల్వ చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా మార్కాపురం వంటి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల నీటి కష్టాలకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

**హైదరాబాద్, ఆగస్టు 30:** హైదరాబాద్‌లోని అజామాబాద్ పారిశ్రామిక వాడలో గల రూ.500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాన్ని విరమించుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో ఉన్న భూమిని సదరు సంస్థకు కాకుండా ఇతరులకు అప్పనంగా ధారాదత్తం చేసేందు కు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో వందల కోట్ల విలువ గల భూమిని కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుయాయులకు తక్కువ ధరకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెనక్కి తీసుకోవాలన్నారు. మూడు దశాబ్దాలుగా ఆయిల్‌ఫెడ్ ఆధీనంలో 3 ఎకరాల 23 గుంటల భూమి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.87 కోట్లు చెల్లించడానికి సొంత ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నా, వారిని కాదని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం వెనుక దాగిన కుట్రను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ సర్కార్ రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు. 1987లోనే సుప్రీంకోర్టు ప్రయివేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలో తొక్కారని లేఖలో పేర్కొన్నారు. ఒక్క అజామాబాద్ అనే కాకుండా కోకాపేట, రాయదుర్గం, గచ్చిబౌలిలోనూ కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ దందా నడిపిస్తోందని ఆరోపించారు. స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్‌లో గుడికి, బడికి, చివరికి స్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దు చేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సొత్తును ప్రయివేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

# 77వసారి ఢిల్లీకి సీఎం రేవంత్

**● మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై మంతనాలు**

**హైదరాబాద్, ఆగస్టు 30:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఢిల్లీ వెళ్తున్నారు. సెప్టెంబర్ 3వ తేదీన ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్తారని సీఎం కార్యాలయం మీడియాకు లీకులు ఇచ్చింది. సీఎం ఢిల్లీకి వెళ్లడం ఇది 77వ సారి. సీఎం వెంట పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార, మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా వెళ్తారని చెప్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ క్రమశిక్షణ వంటి అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో వీరు చర్చిస్తారని తెలిసిందిమంత్రివర్గ విస్తరణ మీద చర్చలు జరుగుతాయని సీఎంవో కార్యాలయం లీకులు వదిలింది. దీనిని అధికారిక పర్యటనగా చెప్పుకొనేందుకు రాష్ట్రానికి సంబంధించిన విభజన హామీలు, పెండింగ్‌లో ఉన్న కేంద్ర నిధుల విడుదల అంశాలపై సీఎం పలువురు కేం ద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు సమయం కోరినట్టు చెప్తున్నారు

# మొక్కలు నాటే లక్ష్యం 91 శాతం పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 30:**

రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, పచ్చని రాష్ట్రంతో పాటు ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో చేపట్టిన వనమహోత్సవ పురోగతిపై ఆదివారం సమీక్షించారు. కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మితో కలిసి జిల్లాల వారీగా మొక్కలు నాటడం, ఇంటి ఆవరణల్లో మొక్కల పంపిణీ, గుంతల తవ్వకం, మొక్కల మనుగడపై ఈ సమీక్షలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది శాఖ పరిధిలో 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5.61 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీంతో లక్ష్యంలో 91 శాతం మేర మొక్కల నాటడం పూర్తయిందని తెలిపారు. గుంతల తవ్వకంలో కూడా 92 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడించారు. జిల్లాల పనితీరును సమీక్షించిన మంత్రి సీతక్క, నిర్దేశించిన లక్ష్యాల సాధనలో అధికారులు చూపుతున్న చొరవపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా వర్షాలు అనుకూలంగా ఉన్న ప్రస్తుత సమయంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని మంత్రి స్పష్టం చేశారు.నాటిన ప్రతి మొక్క బతికి ఎదగడమే వనమహోత్సవం అసలు విజయమని అన్నారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, సంరక్షణ చర్యలు చేపట్టడం, మనుగడను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా ఇంటి ఆవరణల్లో నాటేందుకు పెద్ద ఎత్తున మొక్కలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పండ్ల మొక్కలను ప్రతి కుటుంబానికి చేరవేసే కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ ఏడాది 2.75 కోట్ల పండ్ల మొక్కలను పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో పండ్ల మొక్క పెంచడం అంటే కేవలం పచ్చదనం పెంచడం మాత్రమే కాదు.. కుటుంబ ఆరోగ్యానికి పెట్టుబడి పెట్టడం కూడా అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. జామ, ఉసిరి, మామిడి, సీతాఫలం, మునగ వంటి పండ్ల మొక్కలను ఇంటి వద్ద పెంచుకోవడం ద్వారా కుటుంబ సభ్యులకు తాజా, సహజమైన పోషకాహారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రతి ఇంట్లో పండ్ల మొక్క, ప్రతి గ్రామంలో విస్తారమైన పచ్చదనం ఉండేలా ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన తుల్జాపూర్ స్వప్న



**అనంత పురం ఆగస్టు 30 ప్రజా వాణి** అనంతపురం నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కుమార్తె వివాహకార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడురావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని శిల్పారామం హెలిప్యాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్, లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న మర్యాదపూర్వకంగా కలిశారు.

# పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కుల జేబులు నింపుతోంది



**హుజూరాబాద్ న్యూస్ ప్రజావాణి"** హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలోని 'తిరుమల ఇండస్ట్రీస్' రైస్ మిల్లుపై సివిల్ సప్లైస్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు , సివిల్ సప్లై అధికారులు ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీ ఎత్తున నిల్వ ఉంచిన సుమారు 340 టన్నుల రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.బంధుత్వం తో అక్రమ దందా.. సీఎంఆర్‌కు మళ్లింపు..మిల్లు యజమాని ఉపేందర్‌కు సమీప బంధువైన శీల శీను అనే వ్యాపారి ఈ అక్రమ దందాకు సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు విచారణలో తేలింది. జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజురాబాద్ మండలాల్లో ఈ రేషన్ బియ్యాన్ని సేకరించినట్లు ట్రాలీ డ్రైవర్లు వెల్లడించారు. హుజురాబాద్ మండలంలోని ఇప్పల నరసింగాపూర్ గ్రామ రేషన్ డీలర్ నుంచి రేషన్ బియ్యం తీసుకొచ్చినట్లు ట్రాలీ డ్రైవర్ తిరుపతి సురేష్ వెల్లడించాడు. ఆయా గ్రామాల్లోని రేషన్ డీలర్లు, స్థానిక చిన్న వ్యాపారుల నుంచి ఈ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరిస్తున్నారు. అనంతరం ఆ బియ్యాన్ని తిరుమల ఇండస్ట్రీస్‌కు తరలించి, రీసైక్లింగ్ చేసి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్ ) కింద ప్రభుత్వానికి లెక్క చూపిస్తూ భారీ మోసానికి పాల్పడుతున్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. రెండు ట్రాలీలు సీజ్, ఇద్దరు డ్రైవర్లు అదుపులోకి..తనిఖీల సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా పరదాలు కప్పి మిల్లుకు తరలిస్తున్న సుమారు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడుతో ఉన్న రెండు ట్రాలీలను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ట్రాలీ డ్రైవర్లు తిరుపతి సురేష్, అంగిడి తిరుపతిలను సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ పోలీసులు కేసు నమోదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.లోతుగా విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు,మరిన్ని రేషన్ నిల్వలు బయటపడే అవకాశం ఉందని టాస్కోఫర్స్ అధికారులు వెల్లడించారు....

# శ్రావణమాస బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -- BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజక వర్గం ఆగస్టు 30** శ్రావణమాస బోనాల మహోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -- BLR పాల్గొన్నారు... ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అనంతరం స్థానిక ప్రజలు, మహిళలు, భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని వారిని ఆత్మీయంగా పలకరించారు.. శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,మన ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రజలు, మహిళలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో లింగంపల్లి చిరంజీవికి ఘన సన్మానం




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 30**
మిర్యాలగూడ: నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన లింగంపల్లి చిరంజీవి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (HRCCI) తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ భవన్ లో శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, మురళి యాదవ్ మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతికి పాటుపడుతూ, బీసీల హక్కుల సాధనకై అహర్నిశలు శ్రమిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్న బీసీ బిడ్డ లింగంపల్లి చిరంజీవికి మరెన్నో ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు.బీఆర్ఎస్ పార్టీ 48వ వార్డు ఇంచార్జ్, బీఆర్ఎస్ నాయకులు బంటు దుర్గయ్య మాట్లాడుతూ.. బీసీలంతా సమైక్యంగా ఏకమై ఎక్కడ అన్యాయం జరిగినా పోరాడాలని, 'మా జనాభా ఎంతో మాకు అంత వాటా' అనే నినాదంతో రాజకీయంగా బీసీలు ఎదగాలని, ప్రతి ఒక్కరూ బీసీల ఐక్యతకు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కుల సంఘాల నాయకులు బీఆర్ఎస్ నాయకులు బంటు దుర్గయ్య, నక్క వెంకన్న, బంటు శ్రీనివాస్, సుధాకర్, మహేందర్ , పున్న రాములు రాజ్ కుమార్ ఎజతీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం చంద్రబాబు ను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి

- మార్కెట్ యార్డ్ సమస్యలపై వినతి పత్రం అందజేసిన బల్లా
- సానుకూలంగా స్పందించిన సీఎం



**అనంతపురం బ్యూరో ఆగస్టు 30 ప్రజా వాణి** అనంతపురం నగరానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె వివాహం నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా శిల్పారామం హెలిప్యాడ్ వద్ద టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనంతపురం మార్కెట్‌యార్డ్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి చైర్ పర్సన్ బల్లా పల్లవి తీసుకెళ్లడం జరిగింది. క్యాటిల్ మార్కెట్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు పశువుల షెడ్ నిర్మాణం, మార్కెట్‌యార్డ్‌లో డాట్ మో కార్యాలయం వెనుక, నూతన ఫ్రూట్ షాపుల ముందు భాగంలో కవర్డ్ షెడ్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి తెలిపారు.

# నీట్--పీజీ పరీక్షలకు పటిష్ఠ భద్రత

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 30** పెద్దపల్లి పట్టణంలో ఆదివారం నిర్వహించిన నీట్--పీజీ 2026 పరీక్షల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పెద్దపల్లి డీసీపీతో కలిసి బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను సీపీ పరిశీలించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యతో పాటు భద్రతకు సంబంధించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా తరలించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. పెద్దపల్లి జోన్ పరిధిలో మొత్తం మూడు కేంద్రాల్లో నీట్--పీజీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు. పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నిర్వహణతో పాటు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ముగిసిన తర్వాత ప్రశ్నపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సీపీ అంబర్ కిషోర్ ఝూ సూచించారు.

# రాఖీ కట్టిన అక్కకు రక్తంతో గాజులు చేయించిన తమ్ముడు

- తుడుం వంశీ కుమార్ ఆత్మీయతకు నిదర్శనం





**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 30 (అందోల్ )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఓ తమ్ముడు తన అక్కపై ఉన్న అపారమైన ప్రేమను వినూత్నంగా చాటుకున్నాడు. సాధారణంగా రాఖీ పండుగకు అక్కాచెల్లెళ్లకు చీరలు, బంగారు ఆభరణాలు, నగదు వంటి బహుమతులు అందజేస్తుంటారు. అయితే తుడుం వంశీ కుమార్ మాత్రం తన అక్కకు తన రక్తంతో గాజులు చేయించి బహుమతిగా అందించడం ప్రత్యేకంగా నిలిచింది. ఆస్తులు, ఆభరణాలు, ఖరీదైన బహుమతులు ఇచ్చేవారిని చూసినా.. తన రక్తాన్ని పంచుకుని పుట్టిన అక్కకు రక్తంతో గాజులు చేయించడం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ వినూత్నమైన బహుమతి అందరి దృష్టిని ఆకర్షించింది.అందోలు కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన జెల్ల భాగయ్య కుటుంబంలో అక్క జెల్ల అశ్విని, తమ్ముడు తుడుం వంశీ కుమార్‌ల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం రక్షాబంధన్ సందర్భంగా మరోసారి వెలుగులోకి వచ్చింది. రాఖీ కట్టిన అక్కకు వంశీ కుమార్ తన ప్రేమకు గుర్తుగా ఈ ప్రత్యేకమైన బహుమతిని అందించాడు.ఈ సందర్భంగా వంశీ కుమార్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమ, నమ్మకం, జీవితాంతం ఒకరికొకరు అండగా నిలవాలనే వాగ్దానానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.అక్కాచెల్లెళ్లతోనే ఇంటికి ఆనందం, ఆత్మీయత వస్తుందని, ఈ రక్తసంబంధం కలకాలం ఇలాగే కొనసాగాలని భగవంతుడిని కోరుకుంటున్నానని వంశీ కుమార్ తెలిపారు. అక్కపై తనకున్న ప్రేమను మాటల్లో కాకుండా వినూత్నంగా చాటుకోవడం ద్వారా ఈ రక్షాబంధన్ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చుకున్నాడు.

# ప్రతి జిల్లాలో ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయండి
- ఎఐవైఎఫ్ రాష్ట్ర డా. సయ్యద్ వలీ ఉల్లాహ్ ఖాద్రీ
- ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




**ప్రజావాణి, ఆగస్టు 30, హన్మకొండ హనుమకొండ:** ప్రతి జిల్లాలో ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో AIYF తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను యువత అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర డా. సయ్యద్ వలీ ఉల్లాహ్ ఖాద్రీ పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్ట అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో ఎఐవైఎఫ్ హనుమకొండ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వలీ ఉల్లాహ్ ఖాద్రీ మాట్లాడుతూ సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేసినప్పుడే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాలను తక్షణమే నిలిపివేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ప్రభుత్వ విద్య,వైద్యం అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, పాలనా విధానాల రూపకల్పనలో యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని అన్నారు.విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎఐవైఎఫ్ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ క్రమంలోనే "శక్తి వద్దు -- SBTET ముద్దు" అనే ప్రధాన డిమాండ్‌తో యువత సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. యువత హక్కుల సాధన కోసం యువతరం మొత్తం ఐక్యమై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్, జిల్లా కార్యదర్శి గన్నారపు రోహిత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాస్క శుదీర్, జిల్లా ఉపాధ్యక్షుడు పెనుకుల మధు, జిల్లా నాయకులు జెట్టి కృష్ణ, రాచపుడి యువన్, అల్లం శివ, విజయ్, జగదీశ్, హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ సాంకేతికతలపై రైతులతో క్షేత్ర పరిశీలన



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 30 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులు రావేపులో భాగంగా రైతులు అవలంబిస్తున్న నూతన వ్యవసాయ సాంకేతికతలను తెలుసుకునేందుకు క్షేత్ర పరిశీలన నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని వివిధ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతలను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింక్లర్ సాగు యంత్రాల వినియోగం ఆధునిక పద్ధతులు వంటి అంశాలపై విద్యార్థులు సమాచారం సేకరించారు నీటి కొరతను అధిగమించేందుకు కొంతమంది రైతులు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ నీటిపారుదల పద్ధతులను ఉపయోగిస్తున్నట్లు విద్యార్థులు గుర్తించారు. అలాగే వ్యవసాయ పనుల్లో శ్రమను తగ్గించేందుకు ట్రాక్టర్లు పవర్ వీడర్లు స్ప్రేయర్లు మరియు ఇతర వ్యవసాయ యంత్రాలను వినియోగిస్తున్నట్లు రైతులు వివరించారు.. విద్యార్థులు రైతులతో చర్చిస్తూ నూతన సాంకేతికతల వల్ల నీటి ఆ దాసమయ ఆదా శ్రమ తగ్గింపు ఉత్పత్తి పెరుగుదల మరియు వ్యవసాయ వ్యయాల నియంత్రణ వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయని తెలుసుకున్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవం లభిస్తుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ అధ్యాపకుల మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది గ్రామ రైతులు విద్యార్థులతో తమ అనుభ వాలను పంచుకుని వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతలప్రాముఖ్యతను వివరించారు.

# ప్రొఫెసర్స్ కాలనీకి హరిత కళ

● మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం.. డా. సాయిని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా హరితహారం









**హసన్‌పర్తి। మన ప్రజావాణి న్యూస్। రిపోర్టర్: ప్రణయ్ గొర్రె** హసన్‌పర్తి: పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రొఫెసర్స్ కాలనీలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డా. సాయిని వెంకటేశ్వర్లు గారి ముఖ్య అతిథ్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.కాలనీ పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలనే సంకల్పంతో డా. సాయిని వెంకటేశ్వర్లు గారు నూజివీడు నుంచి ప్రత్యేకంగా మొక్కలను తెప్పించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటి ముంగిట పచ్చదనం వెల్లివిరియాలని, కాలనీ వాతావరణం ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా ఉండాలనే ఉద్దేశంతో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. "ఒక మొక్క ఒక నీడను ఇస్తుంది.. ఒక చెట్టు ఒక తరానికి ఊపిరినిస్తుంది.. పచ్చదనం మన ఆరోగ్యానికి రక్షణ" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రొఫెసర్స్ కాలనీ అధ్యక్షుడు రమణయ్య, రిటైర్డ్ సివిల్ ఇంజనీర్ ప్రొఫెసర్ డా. రామయ్య, ఫార్చ్యూన్ రెసిడెన్సీ అధ్యక్షుడు బొక్క కుమార్, ఫార్చ్యూన్ హిల్స్ అధ్యక్షుడు కిషోర్, అభిరామ్ అపార్ట్మెంట్ అధ్యక్షురాలు పొన్నాల అరుంధతి తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు కాలనీ సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ మొక్కలను సమకూర్చిన డా. సాయిని వెంకటేశ్వర్లు గారిని కాలనీవాసులు అభినందించారు.భవిష్యత్తులోనూ పర్యావరణ పరిరక్షణ,కాలనీ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని డా. సాయిని వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేందర్ రాజు, మణిదీప్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మహేందర్ రెడ్డి పెద్దులు, వెంకటేశ్వర్లు, సంపత్ రెడ్డి, పాపిశెట్టి కిరణ్, బాలరాజు, హరి, వేణుగోపాల్, బాబురావు, పావని తదితరులు పాల్గొన్నారు."చెట్టు మన ఊపిరి.. పచ్చదనం మన ఆరోగ్యం.. హరితహారం మన బాధ్యత.. ప్రకృతి పరిరక్షణ మనందరి సమిష్టి సంకల్పం" అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 30** అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సర్పంచ్ నక్క వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ శ్రీ కేతావత్ శంకర్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలు, బాలంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దస్రు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇనుగుర్తి లో ప్రజావాణి..

● సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో



**ప్రజావాణి, ఇనుగుర్తి:**మండల కేంద్రం ఇనుగుర్తి లోని రైతు వేదికలో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బండారు పార్ధసారథి ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలు తమ సమస్యలను ఎక్కడికో వెళ్లి చెప్పుకోవడం కన్నా అందుబాటులో ఉన్న మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ప్రోగ్రాంలో వినతుల ద్వారా చెప్పుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించినందున వేదికను వినియోగించుకోవాలన్నారు.అన్ని శాఖల అధికారులు ప్రజావాణి పేరుతో ఒకే వేదికపై చేరుకోనున్న దృష్ట్యా సమస్యల పరిష్కారానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం రెండు మార్లు రైతు వేదిక కార్యాలయంలో జరిగినట్లు ఎంపీడీవో వెల్లడించారు.

# సుంక్లిలో ఘనంగా అన్న బాహు సాఠే విగ్రహావిష్కరణ

● గ్రామ అభివృద్ధికి రూ.80 లక్షల నిధులు.. బిజ్జూర్--పెంచికల్‌పాడ్ వయా సుంక్లి బీటీ రోడ్డు, వంతెన నిర్మాణానికి హామీ: ఎమ్మెల్యే రామారావు పటేల్









**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో,భైంసా, ఆగస్టు 30:-**భైంసా మండలం సుంక్లి గ్రామంలో సాహిత్య సామ్రాట్, సామాజిక ఉద్యమకారుడు అన్న బాహు సాఠే 106వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న బాహు సాఠే విగ్రహాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.అన్న బాహు సాఠే విగ్రహాన్ని గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి స్వయంగా విరాళంగా అందించి ఏర్పాటు చేయించడం విశేషంగా నిలిచింది. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన రచనలు, కవితల ద్వారా చైతన్యం కలిగించిన మహనీయుడి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. గ్రామ యువత, ప్రజలకు అన్న బాహు సాఠే ఆశయాలు, సామాజిక సమానత్వ సందేశం నిరంతరం గుర్తుండేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ముత్యం రెడ్డి చూపిన చొరవను నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ.. అన్న బాహు సాఠే తన రచనలు, కవితల ద్వారా బడుగు, బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. సామాజిక అసమానతలపై పోరాటానికి ఆయన రచనలు స్ఫూర్తినిచ్చాయని, అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అన్న బాహు సాఠే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుంక్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం సుంక్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.80 లక్షల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో బిజ్జూర్ నుంచి పెంచికల్‌పాడ్ మీదుగా సుంక్లి వరకు బీటీ రోడ్డు, వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వానల్‌పాడ్ నుంచి వంజర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సుంక్లి గ్రామంలో దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ముధోల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నాటి నుంచి రెండున్నరేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వీవో భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, గోదాముల నిర్మాణాలకు మంజూరు చేయించినట్లు చెప్పారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

అన్న బాహు సాఠే ఆశయాలను కొనసాగించాలి: సర్పంచ్

సుంక్లి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. అన్న బాహు సాఠే సమాజంలోని అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు, రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామంలో అన్న బాహు సాఠే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను స్మరించుకునే అవకాశం కలిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతారనే నమ్మకం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వానల్‌పాడ్ సర్పంచ్ వినోద్, బిచ్చూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సుంక్లి సర్పంచ్ సత్యనారాయణ, ముధోల్ పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం, భైంసా మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, దేగాం సర్పంచ్ సిర్రం సుష్మారెడ్డి, సుంకటి పోషటి, మండల సీనియర్ ఎంఆర్‌పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్న బాహు సాఠే అభిమానులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడికి తక్షణ పరిష్కారం.. ప్రజాసమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, ఆగష్టు 30:**దమ్మపేట మండలం మొద్దులగూడెం ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా తాగునీటి ఎద్దడితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాని తెలుసుకున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తక్షణమే స్పందించారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేసే ఎమ్మెల్యే కాలనీకి తక్షణమే కొత్త బోర్వెల్ ను మంజూరు చేయించి, బోర్ వేయించి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు.సమస్య చిన్నదైనా, పెద్దదైనా ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, వెంట వెంటనే పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న నాయకుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అని మొద్దులగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# డా ఏ ఎస్ రావు నగర్ లో మధు కలెక్షన్ గ్రాండ్ ఓపెనింగ్

● ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** Dr ఏఎస్ రావు నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మధు కలెక్షన్ 1 గ్రాము ఇమిటేషన్ జ్యువెలరీ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన డిజైన్లు, అందుబాటు ధరల్లో ఆభరణాలను అందించాలని ఆకాంక్షించారు.మధు కలెక్షన్‌లో వివిధ రకాల 1 గ్రాము ఇమిటేషన్ జ్యువెలరీ, ట్రెండీ ప్రత్యేక డిజైన్లు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను కూడా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నగడ్డపై 'వేం' మమకారం.. అర్పణపల్లి ప్రగతికి శ్రీకారం.!

■ పదవులు పెరిగినా పుట్టిన ఊరును మరువని నేత... రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి.!

■ గ్రామస్తులతో కలిసి బడి , గుడి, రోడ్ల.. వట్టివాగు వంతెన పనుల క్షేత్రస్థాయి పరిశీలన.!

■ నేడు కేసముద్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.





**కేసముద్రం ఆగష్టు 30,ప్రజావాణి.**అధికారం ఇచ్చే పదవులు తాత్కాలికం.. కానీ కన్నతల్లిపై, పుట్టిన గడ్డపై చూపించే అనురాగం శాశ్వతం. ఢిల్లీ రాజకీయంలో ఎంత బిజీగా ఉన్నా, తన మూలాలను మరిచిపోని అరుదైన ప్రజానేత, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి. పదవుల వైభవం కంటే సొంత ఊరి ప్రగతిలోనే తనకు పరమానందం ఉంటుందని ఆయన మరోసారి నిరూపించారు.సోమవారం కేసముద్రం పట్టణంలో జరగబోయే ప్రతిష్టాత్మక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన.. ఒక రోజు ముందుగానే ఆదివారమే తన స్వగ్రామమైన అర్పణపల్లి బాట పట్టారు. అధికార లాంఛనాలకు దూరంగా, ఒక సొంత ఇంటి బిడ్డలా గ్రామంలో కలిసి తిరిగి, ప్రగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తీరు స్థానికుల గుండెలను గెలుచుకుంది.

**దశాబ్దాల కష్టాలకు శాశ్వత ముగింపు.. వట్టివాగుపై వంతెన!**

అర్పణపల్లి గ్రామస్తులు ప్రతి ఏటా వర్షాకాలంలో ఎదుర్కొనే ప్రధాన సమస్య వట్టివాగు ఉధృతి. రాకపోకలు నిలిచిపోయి బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయే ఆ కష్టాలను చిన్నతనం నుండి కళ్లారా చూసిన నరేందర్ రెడ్డి.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నడుం బిగించారు. గ్రామంలో శరవేగంగా సాగుతున్న హైలెవెల్ వంతెన (బ్రిడ్జి) నిర్మాణ పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. "నా ఊరి ప్రజలు ఇకపై వర్షాలకు ఇబ్బంది పడకూడదు" అని ఆకాంక్షిస్తూ, నిర్మాణంలో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నాణ్యతతో కూడిన వంతెనను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని ఆదేశించారు.అనంతరం, భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేసే ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను కూడా ఆయన పరిశీలించారు.

**సొంతూరి' ముచ్చట.... ఆదర్శ గ్రామం!**

ఎంపీ పర్యటనలో అత్యంత ఆకట్టుకున్న ఘట్టం గ్రామస్తులతో ఆయన జరిపిన ముఖాముఖి. ఒక పెద్ద నాయకుడిగా కాకుండా, ఊరి పెద్ద దిక్కులా ప్రజల మధ్య గ్రామంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, రాత్రి వేళల్లో వెలుగులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, ప్రధాన జంక్షన్ల బ్యూటిఫికేషన్ (అభివృద్ధి) పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగంగా మాట్లాడుతూ.. "నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం నా అర్పణపల్లి గ్రామ ప్రజల ఆశీస్సులే. నా ఊరిని జిల్లాలోనే కాదు, రాష్ట్రంలోనే ఒక అత్యుత్తమ ఆదర్శ నమూనా గ్రామంగా తీర్చిదిద్దడమే నా జీవిత సంకల్పం" అని ప్రకటించారు. ఈ ప్రగతి ప్రస్థానంలో ఊరి ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా, సమిష్టిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**నేడు కేసముద్రం అంతా ప్రగతి పండగ!**

సొంతూరిలో ఆత్మీయ పర్యటన ముగించుకున్న ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సోమవారం కేసముద్రం పట్టణ కేంద్రంలో నిర్వహించే భారీ ప్రగతి ఉత్సవానికి సన్నద్ధమయ్యారు. పట్టణ రూపురేఖలను మార్చే పలు నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనుల ప్రారంభోత్సవాలు ఆయన చేతుల మీదుగా జరగనున్నాయి. ఎంపీ పర్యటన నేపథ్యంలో కేసముద్రం నియోజకవర్గ వ్యాప్తంగా పండగ వాతావరణం, క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# యాప్ చిక్కుల్లో యూరియా.. రైతన్నల అవస్థలు!

● అనంతగిరి మండలం వ్యాప్తంగా తీవ్ర కొరత.. సాంకేతిక సమస్యలతో మరింత ఇబ్బందులు

**ప్రజావాణి ప్రతినిధి అనంతగిరి మండలం అనంతగిరి:** మండలం వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా నెలకొనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు యూరియా అవసరమైన కీలక సమయంలో సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు ప్రభుత్వం యూరియా పంపిణీని పర్యవేక్షించేందుకు వినియోగిస్తున్న యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటంతో రైతుల కష్టాలు మరింత పెరుగుతున్నాయి.యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణాలు, పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకున్నప్పటికీ యాప్‌లో సాంకేతిక సమస్యలు రావడం, వివరాలు నమోదు కాకపోవడం, పంపిణీ ప్రక్రియలో జాప్యం ఏర్పడటం వంటి కారణాలతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతులు వాపోతున్నారు.ఇప్పటికే మండలం వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉండగా, యాప్ సాంకేతిక సమస్యలు కూడా తోడవడంతో రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు వేసిన తర్వాత అవసరమైన సమయంలో యూరియా అందకపోతే పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియాను ముందస్తుగా అందుబాటులో ఉంచడంతో పాటు, పంపిణీకి ఉపయోగిస్తున్న యాప్‌లోని సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రైతులు పేర్కొంటున్నారు. యూరియా అవసరం ఉన్న సమయంలోనే కొరత ఏర్పడటం, మరోవైపు సాంకేతిక సమస్యలతో పంపిణీ ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంపై అధికారుల పర్యవేక్షణ తీరుపై రైతులు ప్రశ్నలు సంధిస్తున్నారు. యూరియా కొరతను తక్షణమే నివారించి, యాప్‌లోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం...!

● రాష్ట్ర డిప్యూటీ సీఎం, మంత్రి భట్టి విక్రమార్క మల్లు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

చింతకాని మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం --నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని-- వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం-- అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, రూ.1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

అదేవిధంగా కలకోట - రాపల్లి--గన్నవరం-- ముసలిమడుగు--లక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లి--గన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు.

రోడ్లు, నీటిపారుదల, వైద్య రంగాలకు భారీగా నిధులు:లి

రాష్ట్రంలోని రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని,నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణను పూర్తిచేయడానికి భారీ ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.

ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా 14 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు..!

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భీమా

మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు.

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం క్రింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి దశదిన కర్మ కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 30 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కీర్తిశేషులు గీతా కార్మికుడు మద్దెల అంజయ్యగౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో శ్రీమహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజు గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ లు పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దూసరి రాజు గౌడ్, పకీర ప్రభాకర్ గౌడ్, కొత్తపల్లి రవి గౌడ్, అంజయ్యగౌడ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కోదాడ పట్టణ బంద్ ను విజయవంతం చేయాలి



**కోదాడ ఆగస్టు 30 ( ప్రజావాణి):** కోదాడ పట్టణంలో గత మూడు దశాబ్దాలుగా ఎవరికీ ఎలాంటి ఆటంకం కలిగించకుండా, చిరు వ్యాపారమైన పాన్ డబ్బా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ గంధం కనకమ్మపై కోదాడ టౌన్ సీఐ (ఇన్స్పెక్టర్) ప్రదర్శించిన పాశవిక దాష్టీకాన్ని, దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తు, అధికార బలంతో సామాన్య, నిరుపేద మహిళపై అమానుషంగా వ్యవహరించిన సదరు సీఐని తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని, బాధిత మహిళకు న్యాయం చేయాలని, కనకమ్మకు అండగా నిలబడి, మానవత్వాన్ని చాటుకునేందుకు ఆగస్టు 31 (సోమవారం) నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో " కోదాడ పట్టణ బంద్ " నిర్వహిస్తున్నట్లు కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. కావున ఈ నిరసన కార్యక్రమానికి కోదాడ పట్టణ, నియోజకవర్గ ప్రజలు, మేధావులు, పుర ప్రముఖులు, వర్తక-వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు, విద్యా సంస్థల యాజమాన్యాలు, వీధి వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించి బంద్ సంపూర్ణంగా విజయవంతం చేయవలసిందిగా కోదాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీం విలేఖరుల సమావేశం తెలిపారు.

## మామిళ్ళగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుని గా ఎన్నికైనా నవిలే శ్రీను



**ప్రజావాణి మోతే ఆగస్టు 30:**మోతె మండలం మామిళ్ళగూడెం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మరియుమాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు సమక్షంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆమోదంతో మామిళ్ళగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు నవీలే శ్రీను ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ కి మరియు గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన లిఅర్వపల్లి మధు ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరివి నాగమణి వీరస్వామి, మాజీ సర్పంచ్ చెరుకుపల్లి యల్లయ్య, మాజీ ఎంపీటీసీ గుండెపూరి వెంకన్న, జి యల్లారెడ్డి, అమృతారెడ్డి, సైదులు,మరియు వార్డు సభ్యులు గంగరాజు, అనిల్, వెంకన్న,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగ..

● ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పిల్లుట్ల రఘు



**గరిడేపల్లి ఆగస్టు 30(ప్రజావాణి)**గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ పండుగ పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాల్లో ప్రముఖ నాయకులు పిల్లుట్ల రఘు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన పిల్లుట్ల రఘు అన్న కి గ్రామ ప్రజలు, యువకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.పిల్లుట్ల రఘు మాట్లాడుతూ గ్రామ శ్రేయస్సు ముత్యాలమ్మ తల్లి దయతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

## అబ్దుల్లా కుటుంబాన్ని పరామర్శించిన బాజిరెడ్డి గోవర్ధన్.



**కోటగిరి/ప్రజావాణి:** -నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అబ్దుల్లా భార్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే,బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం అబ్దుల్లా నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా అబ్దుల్లాను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యు లకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అబ్దుల్లా కుటుంబ సభ్యు లను ఓదార్చారు.ఈ పరమర్శలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, కోటగిరి పోతంగల్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోరే కిషన్,తేల్ల రవి,సూదం నవీన్, హారిఫ్,సయ్యద్ ఏజాజ్,కప్ప సంతోష్,సయ్యద్ సాయబలి, సయ్యద్ మాజిద్,జల్లాపల్లి ఫారం నాయకులు తదితరులు ఉన్నారు.

## పేదల సొంతింటి కలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం

● తాడూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

● అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతిల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజు



**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 30** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజు అన్నారు. తాడూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాయకులు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ఇళ్ల నిర్మాణ ప్రక్రియపై వారు వివరించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటిని అందించి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. ఇళ్ల నిర్మాణం పేద కుటుంబాలకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిమెంట్, ఇసుక తదితర నిర్మాణ సామగ్రి ధరలను తగ్గిస్తూ జీఓ విడుదల చేసిందని తెలిపారు."ఇది పేదల ప్రభుత్వం.. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.ఇళ్ల మంజూరు పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన విధానంలోనే ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. తాడూర్‌లో భూమిపూజ నిర్వహించడంతో తమ సొంతింటి నిర్మాణానికి తొలి అడుగు పడిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరే అవకాశం రావడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాళ్ల నర్సింగం, సర్పంచ్ సదానందం, డైరెక్టర్ శైలజ, సెక్రటరీ కవిత, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, బండి పర్శరం, చేనామనేని ప్రశాంత్, రాజలింగం, ఎగుర్ల ప్రశాంత్, గుగిళ్ల భారత్, శ్రీరామ్, మిరాల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, రవి, ప్రేమ్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత కంటి, దంత వైద్య సేవలు

● జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోనేడు ప్రత్యేక వైద్య శిబిరం




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జర్నలిస్టులు, మీడియా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఆగస్టు 31, సోమవారం ఉదయం 9 గంటలకు గట్టయ్య సెంటర్‌లోని మహారాష్ట్ర బ్యాంక్ పైన రెండో అంతస్తులో ఈ శిబిరం జరుగుతుంది. శిబిరంలో జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత దంత వైద్య పరీక్షలు, అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు.కంటి విభాగంలో దృష్టి సమస్యలు, కంటి సంబంధిత ఇతర సమస్యలను వైద్యులు పరీక్షించి తగిన సూచనలు అందించనున్నారు. అలాగే దంత విభాగంలో పళ్ల సమస్యలు, చిగుళ్ల సమస్యలు, దంతాల శుభ్రత, రూట్ కెనాల్ తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు ఇవ్వనున్నారు.మీడియా రంగంలో నిరంతరం విధులు నిర్వహించే జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ప్రెస్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. బిజీ షెడ్యూల్ కారణంగా వైద్య పరీక్షలకు దూరంగా ఉండే మీడియా ప్రతినిధులకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల పరిధిలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ. ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రతి జర్నలిస్టు తప్పనిసరిగా శిబిరానికి హాజరై కంటి, దంత వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని ఆయన కోరారు.

## నేటితో ముగియనున్న చేయూత పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియ

● అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి ● ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గోనె లహరి రఘు




**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 30(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో చేయూత పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారులు ఈరోజు సాయంత్రం వరకు దరఖాస్తులు సమర్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గోనె లహరి రఘు కోరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత కార్మికులు, పైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, గీతా కార్మికుల నుంచి చేయూత పెన్షన్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని ఆమె అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించి కాంగ్రెస్‌కు అండగా నిలవాలని ఆమె కోరారు. చేయూత పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈరోజు చివరి తేదీ కావడంతో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెన్షన్ ప్రయోజనం పొందాలని చైర్‌పర్సన్ గోనె లహరి రఘు ఆకాంక్షించారు.

# సెప్టెంబర్ 3న 'హలో మాదిగ--చలో సిద్దిపేట'

- అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు మహా బైక్ ర్యాలీ
- ప్రతి దళిత కుటుంబం నుంచి ఒక బై క్‌తో తరలి రావాలి
- దేవులపల్లి రాజేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 30:** ఎస్సీల సంక్షేమం, హక్కులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 3న సిద్ధిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'హలో మాదిగ--చలో సిద్ధిపేట' మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్ధిపేట నియోజకవర్గ ఇంఛార్జి దేవులపల్లి రాజేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసు మోహన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 3న సిద్ధిపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీల సంక్షేమం, అభివృద్ధి కోసమే కేటాయించాలని రాజేందర్ డిమాండ్ చేశారు. ఎస్సీల కోసం ప్రకటించిన సంక్షేమ పథకాలు పక్కదారి పట్టకుండా వాటి ప్రయోజనాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన అభయహస్తం పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాజేందర్ అన్నారు. డ్రైనేజీల్లోకి దిగి మురుగు నీటి కాలువలను శుభ్రం చేస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న సఫాయి కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారికి నెలకు రూ.25 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, గ్రామాల పరిశుభ్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. "మన హక్కులను మనమే పోరాడి సాధించుకోవాలి" అని రాజేందర్ పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా పరిధిలోని ప్రతి దళిత కుటుంబం నుంచి కనీసం ఒక బైక్‌తో సెప్టెంబర్ 3న సిద్ధిపేటకు తరలి వచ్చి మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాల సాధన, ఎస్సీల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను బలంగా వినిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, కొంకటి బాబు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, డి.శ్రీకాంత్, డి.అజిత్, డి.శేఖర్, డి.బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ కమలాకర్ చొరవతో పోయిన ఫోన్ రికవరీ




**ఆగస్టు 30, (ప్రజావాణి ప్రతినిధి):** చింతలమానేపల్లి: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు రికవరీ చేసి బాధితుడికి అందజేశారు. డబ్బా బారేగుడకు చెందిన ఆదే సంతోష్ బైక్‌పై వెళ్తుండగా ఫోన్ జారిపడిపోయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అధికారులు పర్యవేక్షణలో ఎస్ఐ కమలాకర్ CEIR పోర్టల్ ద్వారా ఫోన్‌ను బ్లాక్ చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్‌ను గుర్తించి రికవరీ చేశారు. అనంతరం సంతోష్‌కు ఫోన్‌ను అప్పగించారు. ఫోన్ రికవరీలో చొరవ చూపిన ఎస్ఐ కమలాకర్‌ను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ అధికారి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 31న ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక




**దండేపల్లి, ఆగస్టు 30 (సక్రమ ప్రజావాణి):** మహాజన సోషలిస్ట్ రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న నూతన మండల కమిటీల జాతీయ స్థాయి మహాసభను విజయవంతం చేయాలనే పిలుపులో భాగంగా ఈ నెల 31న దండేపల్లి మండల కేంద్రంలో నూతన మండల కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. మహనీయుల అడుగుజాడల్లో సమసమాజ నిర్మాణం కోసం, ఎస్సీ వర్గీకరణ సాధన ద్వారా భవిష్యత్ తరాలకు న్యాయం అందించేందుకు ఎమ్మార్పీఎస్ చేస్తున్న సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు అధిక సంఖ్యలో హాజరై నూతన మండల కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని సీనియర్ నాయకులు సమావేశానికి హాజరై తమ సూచనలు, సలహాలు అందించి నూతన కమిటీకి దిశానిర్దేశం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి లింగంపెల్లి శ్రీనివాస్ మాదిగ, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి చిప్పకుర్తి మల్లేష్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఎమ్మార్పీఎస్ శ్రేణులు దండేపల్లి మండల కేంద్రానికి చేరుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జిలు తగరపు సత్యం మాదిగ, మల్యాల శ్రీనివాస్ మాదిగ, బచ్చుల అంజన్న, బచ్చుల సుభాష్, ఆవుల శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా రామగిరి ఖిల్లాకు విశిష్ట గుర్తింపు

- శ్రావణ సోమవారం, శుక్రవారాల్లో భక్తులు, పర్యాటకులతో సందడి
- చారిత్రక ప్రాధాన్యానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి











**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని చారిత్రక రామగిరి ఖిల్లా పర్యాటక ప్రాంతంగా విశిష్ట గుర్తింపు పొందుతోంది. శ్రావణ మాసం సందర్భంగా ప్రతి సోమవారం, శుక్రవారం భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో ఖిల్లాను సందర్శిస్తున్నారు. ప్రకృతి అందాలు, కొండ ప్రాంత వాతావరణం, చారిత్రక కట్టడాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

శతాబ్దాల చరిత్రకు సాక్ష్యం

రామగిరి ఖిల్లా తెలంగాణలోని ప్రముఖ చారిత్రక కోటల్లో ఒకటిగా నిలిచింది. ఎత్తైన కొండపై విస్తరించిన ఈ కోట నుంచి పరిసర ప్రాంతాలను వీక్షించే అవకాశం ఉండటంతోపాటు, నాటి పాలకుల రక్షణ వ్యూహాలకు నిదర్శనంగా దీని నిర్మాణ శైలి కనిపిస్తుంది. వివిధ రాజవంశాల పాలనకు ఈ ప్రాంతం సాక్ష్యంగా నిలిచినట్లు చరిత్రకారులు పేర్కొంటారు.

కోట పరిసరాల్లో కనిపించే పురాతన నిర్మాణ అవశేషాలు, రాతి కట్టడాలు, ఆలయ ఆనవాళ్లు నాటి వైభవాన్ని గుర్తు చేస్తున్నాయి. కాకతీయుల కాలంతో పాటు అనంతర కాలాల్లోనూ ఈ ప్రాంతానికి రాజకీయ, సైనిక ప్రాధాన్యం ఉన్నట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. అందుకే రామగిరి ఖిల్లా చరిత్ర, వారసత్వ సంపదను ఆసక్తిగా తెలుసుకోవాలనుకునే వారికి ఆకర్షణీయ ప్రాంతంగా మారింది.

శ్రావణ మాసంలో పెరుగుతున్న సందడి

ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఖిల్లాకు సందర్శకుల తాకిడి మరింత పెరిగింది. ముఖ్యంగా శ్రావణ సోమవారాలు, శుక్రవారాల్లో కుటుంబ సమేతంగా భక్తులు, యువత, ప్రకృతి ప్రేమికులు ఖిల్లాకు చేరుకుంటున్నారు. కొండపై నుంచి కనిపించే పచ్చని ప్రకృతి దృశ్యాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. చాలామంది ఖిల్లా చారిత్రక ప్రదేశాలను వీక్షిస్తూ ఫొటోలు తీసుకుంటూ ఆనందిస్తున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

చారిత్రక, పర్యాటక ప్రాధాన్యం ఉన్న రామగిరి ఖిల్లాను మరింత అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఖిల్లాకు వెళ్లే మార్గాన్ని మెరుగుపరచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, పార్కింగ్ సదుపాయం, విశ్రాంతి ప్రదేశాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చారిత్రక కట్టడాలను పరిరక్షిస్తూ సమాచార బోర్డులు ఏర్పాటు చేసి, ఖిల్లా చరిత్రను సందర్శకులకు తెలియజేయాలని కోరుతున్నారు. పర్యాటక శాఖ ప్రత్యేక దృష్టి సారించి రామగిరి ఖిల్లాను అభివృద్ధి చేస్తే పెద్దపల్లి జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడటంతోపాటు పర్యాటక సౌకర్యాలు పెంచితే ఈ ప్రాంతానికి మరింత ప్రాచుర్యం లభించడమే కాకుండా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

# నేటి ప్రజా వాణిని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- మద్దూరు ఎంపిడిఓ సోమిశెట్టి రామ్ మోహన్
- ప్రజా వాణి దిన పత్రిక వార్తకు స్పందన



**మద్దూరు ఆగస్టు30, ప్రజా వాణి,** నేడు (సోమవారం) మద్దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు ఎంపిడిఓ సోమిశెట్టి రామ్ మోహన్ ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు లేక వేల పోతున్నా ప్రజా వాణి అనే వార్తకు స్పందించిన ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా దరఖాస్తులను మండలకేంద్రంలో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యమంలో పాల్గొని దరఖాస్తులు సమర్పిస్తే సంబంధిత అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని ఆర్టీసీ నిర్లక్ష్యం.. ప్రయాణికుల నరకయాతన!

- పావుగంటకో బస్సు నడపకపోతే బస్టాండ్ ముట్టడిస్తాం
- ఎక్స్‌ప్రెస్ పేరుతో మధ్యదారిలో దింపేస్తే సహించేది లేదు
- అధిక ఛార్జీల వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి..
- బస్సుల సంఖ్య పెంచాలి
- ప్రజా సంఘాలు, ప్రయాణికుల డిమాండ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజావాణి:** మంథని ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మంథని నుంచి కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి తదితర ప్రధాన రూట్లలో రద్దీ అధికంగా ఉన్నప్పటికీ, అందుకు తగ్గట్టుగా బస్సుల సంఖ్యను పెంచకపోవడంపై ప్రయాణికులు, ప్రజా సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సర్వీసులను పెంచకపోవడంతో బస్టాండ్లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వృద్ధులు, విద్యార్థులు, మహిళలు, సాధారణ ప్రయాణికులు బస్సుల కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పావుగంటకో ఆర్డినరీ బస్సు నడపాలి

మంథని నుంచి కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి రూట్లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ మార్గాల్లో కనీసం ప్రతి 15 నిమిషాలకు ఒక ఆర్డినరీ బస్సు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రద్దీ సమయాల్లో అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఎక్స్‌ప్రెస్ పేరుతో అధిక ఛార్జీలు వద్దు

ఆర్డినరీ సర్వీసులను ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా మార్చి ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేయడం సరికాదని ప్రజలు అంటున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కిన సామాన్య ప్రయాణికులు, మహిళలు, వృద్ధులను గమ్యస్థానానికి చేరకముందే మార్గమధ్యంలో దింపివేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పండుగల వేళ ప్రత్యేక సర్వీసులు

రాబోయే పండుగలు, ఆదివారాలు, సోమవారాల్లో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక బస్సులు నడపాలని కోరుతున్నారు. రద్దీకి అనుగుణంగా సర్వీసులు అందుబాటులో ఉంచితే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొంటున్నారు.

స్పందించకపోతే బస్టాండ్ ముట్టడి

ప్రయాణికుల సమస్యలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మంథని డిపోకు అదనపు బస్సులు కేటాయించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పావుగంటకో బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని, అధిక ఛార్జీల వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నాయి.

సమస్యలు పరిష్కరించకపోతే బస్టాండ్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైతే బస్టాండ్ ముట్టడి చేస్తామని ప్రజా సంఘాలు, ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.

# ఒంటరి మహిళకు పెన్షన్ ఇప్పించండి

- ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసినా స్పందన లేదని ఆవేదన



**బెజ్జంకి, ఆగస్టు 30 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన బరిగెల జ్యోతి ఒంటరి మహిళ పెన్షన్ కోసం ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ధ్రువీకరణ పత్రం జారీ కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పెన్షన్ దరఖాస్తుకు ఆఖరి తేదీ కావడంతో తనకు ధ్రువీకరణ పత్రం జారీ చేసి పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. చిన్నప్పటి నుంచి ఎడమ వైపు కిడ్నీ సమస్యతో పాటు గర్భాశయం లేకపోవడం, థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నానని జ్యోతి తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని తన సమస్యను పరిష్కరించి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో 'చేయూత' పింఛన్ల అలర్ట్.. రేపటితో ముగియనున్న దరఖాస్తుల గడువు.. వెంటనే అప్లై చేసుకోండి



**(ప్రజావాణి) ఆగస్టు 30 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'చేయూత పింఛన్ల పథకానికి దరఖాస్తు చేసుకునే సమయం చివరి దశకు చేరుకుంది. ఆగస్ట్ 31తో ముగియనున్న అప్లికేషన్లు నిరుపేదలు, వితంతువులు, దివ్యాంగులకు అవకాశం మీసేవ లేదా పంచాయతీ ఆఫీస్ Cheyutha Pension Scheme: తెలంగాణలోని నిరుపేదలు, అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'చేయూత(Cheyutha Pension Scheme)µ పింఛన్ల పథకానికి దరఖాస్తు చేసుకునే సమయం చివరి దశకు చేరుకుంది. నూతన పింఛన్ల కోసం అప్లై చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిన తుది గడువు రేపటితో అనగా ఆగస్టు 31తో ముగియనుంది. అర్హత ఉండి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు వెంటనే తమ వివరాలను సమర్పించాలని అధికారులు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా లక్షలాది మందికి విడతలవారీగా ఈ పింఛన్లు అందజేసేందుకు ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్-పీజీ 2026 పరీక్ష....!

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లాలో నీట్-పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో నీట్ పరీక్షా నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష ప్రక్రియ పూర్తి పారదర్శకతతో జరిగినట్లు తెలిపారు. జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలకు 668 విద్యార్థులను కేటాయించగా, 642 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు తదితర అధికారులు ఉన్నారు.

# రోడ్డు అడిగితే కేసులా..?

- దీక్షకు పిలుపునిచ్చిన యువజన నాయకుల అరెస్ట్ దారుణం
- గుండ్లపల్లి పొత్తూర్ డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి: బుర్ర సూర్యగౌడ్




**ప్రజావాణి , ఇల్లంతకుంట** రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షకు పిలుపునిచ్చిన యువజన సంఘాల నాయకులను అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేయడం బాధాకరమని బీఆర్ఎస్ యువజన విభాగం ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ అన్నారు. ఇల్లంతకుంటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా గుండ్లపల్లి నుంచి పొత్తూర్ వరకు మంజూరైన డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రోడ్డు సమస్యపై దృష్టి సారించాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా యువత భయపడదని స్పష్టం చేశారు.గుండ్లపల్లి పొత్తూర్ డబుల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయకపోతే మానకొండూరు నియోజకవర్గ యువతతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని బుర్ర సూర్యగౌడ్ హెచ్చరించారు.

# రోడ్డుపైనే మళ్లీ రోడ్డు- ప్రజాధనం దుర్వినియోగం







**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ రోడ్డుపైనే మళ్లీ రోడ్డు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మంథని మండల కార్యదర్శి బూడిద విష్ణు వర్ధన్ అన్నారు ప్రజాధనాన్ని సక్రమంగా వినియోగించాల్సి ఉండగా ఉన్న రోడ్డుపైనే మళ్లీ కొత్తగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు ఇప్పటికే రోడ్డు అందుబాటులో ఉన్నప్పటికీ దానిపై మరోసారి రోడ్డు వేయడం వల్ల ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయని అన్నారు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అధికారులు అత్యవసరంగా ఉన్న డ్రైనేజీలు గుంతలు అంతర్గత రహ దారులు వంటి సమస్యలు పట్టించుకోకుండా ఉన్న రోడ్డుపైనే పనులు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు దీనికి అధికారులు స్పందించి నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని తెలిపారు

# సకల కళా సభ్యుడిగా భీమయ్యకు ప్రభుత్వ గుర్తింపు కార్డు



**దండేపల్లి, ఆగస్టు 30 (సక్రమ ప్రజా పాలన):**దండేపల్లి మండలం లక్ష్మీకాంతపూర్ గ్రామానికి చెందిన రాగిశెట్టి భీమయ్యను రాష్ట్ర ప్రభుత్వం సకల కళా సభ్యుడిగా గుర్తించి గుర్తింపు కార్డు అందజేసింది. ఈ గుర్తింపు కార్డును మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్‌సాగర్ రావు భీమయ్యకు అందజేశారు.గత 30 సంవత్సరాలుగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా, వసతి గృహ నిర్వాహకుడిగా సేవలందిస్తూ భారతీయ సాంస్కృతిక కళలను పరిరక్షించేందుకు భీమయ్య కృషి చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు చిరుతల రామాయణం, నృత్యాలు, వివిధ కళారూపాలు, విన్యాసాలను నేర్పిస్తూ సాంస్కృతిక కళలను భావితరాలకు అందిస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సకల కళా సభ్యుడిగా గుర్తింపు కల్పించింది. ఈ సందర్భంగా భీమయ్యను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంతపూర్ గ్రామ సర్పంచ్ చిలుకూరి మహేష్, వార్డు సభ్యుడు వేముల మధు తదితరులు పాల్గొన్నారు.ధ

# రాయినిగూడెం లో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

- వేడుక లో పాల్గొన్న సూర్యపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్





**గరిడేపల్లి ఆగస్టు 30 (ప్రజావాణి)** రాయినిగూడెం గ్రామంలో ఈ రోజు డీజే వాయిద్యాలు కోలాటాలు భక్తిశ్రద్ధలతో అత్యున్నత వైభవంగా నిర్వహించుకున్నాం ముత్యాలమ్మ బోనాల పండుగ రాయనిగూడెం ప్రజానీకం భక్తులు మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు మనస్ఫూర్తిగా పొందారు అమ్మవారు ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండు గురవయ్య గుండు నరసింహ గుండు నరేష్ గుండు అశోక్ గుండు ప్రవీణ్ గుండు శ్రీను తుమ్మల కోటయ్య పరమేష్ ముత్యాలు లక్ష్ముడు వీరాంజి మిథున్ ఎలేంద్ర అశోక్

# ఏకగ్రీవంగా మండల నూతన రెడ్డి సంఘం కార్యవర్గం

**ఇల్లంతకుంట, ప్రజావాణి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి హాజరయ్యారు.సంఘ సభ్యుల ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉమ్మెంతుల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి, పారుపల్లి దేవేందర్ రెడ్డి, భూంపెల్లి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు.జాయింట్ సెక్రటరీలుగా కంది శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా



అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పండుగ ఎల్లారెడ్డి, బోడ కమలాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి సమష్టిగా కృషి చేసి జిల్లాలోనే ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘాన్ని మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. అలాగే సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నూతన అధ్యక్షుడు ఉమ్మెంతుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుంకుంట రాజేందర్ రెడ్డి, కట్ట నరసింహా రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు..

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 30**నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన పలు వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేదికల వద్ద నూతన దంపతులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.వివాహ బంధంతో నూతన జీవితాన్ని ప్రారంభిస్తున్న దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులను పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొనడంతో కుటుంబ సభ్యులు, బంధువులు



ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు.



ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన నిత్యవసర ధరలు తగ్గించకంటే ఉద్యమాలు తప్పవు ...

- ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న వారిపై ధరలు పెంచడం తగదు..
- వానలు లేక పంటలు ఎండిపోతుంటే భారీగా ధరలు పెంచడం దారుణం
- ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర కార్య దర్శి కర్ణాకుల ఆంజనేయులు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పెంచిన నిత్యవసర– అత్యవసర ( బియ్యం, నూనె, పప్పులు, మొదలైన )ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నాడు గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం




ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కూలి పనులు లేక రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆయన విమర్శించారు. నిత్యాసర వస్తువుల ధరలు పెరిగిపోయి పేదలు ఒక పూట పస్తులు ఉండి, ఒక పూట తింటూ జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. అటు వర్షాలు లేక, పంటలు పండక రైతులు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోతున్నారని, రైతులకు సకాలంలో నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. నిత్యవసర– అత్యవసర ధరలు ఇలాగే ఉంటే కరువు తప్పదని ఆయన తెలిపారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల మా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కే. సతీష్, గోలి మూసలయ్య, చింతపల్లి మూసలయ్య, నరసమ్మ, వీర రాఘవ, లక్ష్మి, కాసులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రేగళ్లలో "మన గ్రోమోర్" సెంటర్ ప్రారంభం..

**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (30 ఆగస్టు 26):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి రేగళ్ళ గ్రామంలో "మన గ్రోమోర్" సెంటర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా మేనేజర్ కృష్ణయ్య, ఏరియా మేనేజర్ (మార్కెటింగ్) బాలకిషన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అన్నీ ఒకే చోట సరైన ధరలకు, సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని, అంతేకాకుండా పంట సాగుపై నిపుణులచే సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు. రైతు సంక్షేమమే




మన గ్రోమోర్ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ స్టోర్ టీం సభ్యులు,ఉమ్మడి రేగళ్ళ పరిధిలోని చుట్టు




పక్కల గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి ఒడికి దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికలు

**చెన్నారావుపేట ఆగస్టు 30 ప్రజావాణి** దివంగత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికల నిమజ్జనం ఆదివారం భద్రాచలం గోదావరి నది తీరాన పవిత్ర వాతావరణంలో జరిగింది. పెద్ది సతీమణి సప్న, కుమారుడు, కుమార్తె తో పాటు చెన్నారావుపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, మాజీ సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ మరియు పలువురు ముఖ్య నాయకులు చెన్నారావుపేట నుండి భద్రాద్రి పుణ్యక్షేత్రానికి తరలివెళ్లారు. అర్చకుల వేద మంత్రోచ్ఛారణల నడుమ పుణ్యతీర్థంలో అస్థికలను కలిపి తమ ప్రియతమ నేతకు అశ్రునయనాంజలి ఘటించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ సంతాపం



తెలిపారు. నాయకులు ఆయన ప్రజా సేవలను స్మరించుకుంటూ, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి పత్తి నాయక్,మురహరీ రవి, అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్,



రఫీ, కుసుమ నరేందర్, శరత్ చంద్ర, ధరావత్ రమేష్, ములుక సాంబయ్య కవి, సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, మూడు రమేష్, అన్వేష్,జైపాల్ రెడ్డి, సతీష్, అబిరెడ్డి, మహేందర్, సుమన్, రాజిరెడ్డి, మురి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఓ అక్రమాలపై 'పత్రికా' బాణం... బెంబేలెత్తుతున్న అధికారి, వ్యాపారులు!

**వెంకటాపురం (నూగూరు), ఆగస్టు 30 (ప్రజావాణి):** మండల వ్యవసాయ అధికారి తీరుపై వరుసగా వెలువడుతున్న పత్రికా కథనాలు మండలంలో తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అక్రమ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారికి ఈ వార్తలు చెమటలు పట్టిస్తున్నాయి.నిల్వల లెక్క తేల్చని నైజం:ఎరువులు, పురుగుమందుల షాపులకు వెళ్లి సరుకు నిల్వలను పక్కాగా లెక్క తేల్చాల్సిన బాధ్యతను సదరు అధికారి పూర్తిగా పక్కనబెట్టారు. గిడ్డంగుల్లో ఉన్న బస్తాలను, విక్రయ యంత్రాల్లోని వివరాలను సరిచూడకుండా... కేవలం వ్యాపారులతో మంతనాలు జరుపుతూ 'లాలూచీ' రాయబారాలకే ప్రాధాన్యమిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లొసుగులు కప్పిపుచ్చే యత్నం: నకిలీ మందులు, నిషేధిత రసాయనాల విక్రయాలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరితే... నిజాలు బయటపడతాయనే ఆందోళనతో సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారు. ఏకంగా పత్రికల్లో వార్తలు రాకుండా చూడాలంటూ ఎరువుల వ్యాపారులపై ఒత్తిడి తేవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్: వ్యాపారులను ముందుకెళ్లి రాయబారాలు నడపమని చెప్పడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంపై మండల రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉంది. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర తనిఖీలు చేపట్టాలని, సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్





**రాయపోల్ ఆగస్టు 30 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్ రాయపోల్ మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ గల్వ మహేందర్ రెడ్డి- అంగన్వాడీ టీచర్ గల్వ రేఖ దంపతుల కుమార్తె గల్వ మానస రెడ్డి వివాహం ముఖేష్ రెడ్డితో ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలోని జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితుల సమక్షంలో వివాహ వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మానస రెడ్డి, ముఖేష్ రెడ్డి దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సోలిపేట సతీష్ రెడ్డి. రణం శ్రీనివాస్ గౌడ్.సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు,మంతూర్ సర్పంచ్ మహమ్మద్ పర్వేజ్, గువ్వలేగి సర్పంచ్ అల్లి శేఖర్ రెడ్డి, గాజులపల్లి సర్పంచి స్వామి.ఉప సర్పంచ్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర శర్మ, రాజిరెడ్డి, జీడిపల్లి రాంరెడ్డి, కొండాపూర్ రాజిరెడ్డి, నాగులు, నగేష్, చిరంజీవి, వీరస్వామి, కాంగ్రెస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, జర్నలిస్టులు పుట్ట రాజు, సంతోష్, మహమ్మద్ షఫీ, కొంగరి శ్రీనివాస్.కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాత్రికేయులు, స్థానిక ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం : మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. 'కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా'పై బాన్సువాడలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. బాన్సువాడ నుంచి నిజామాబాద్?కు రోడ్డు..తమ హయాంలో బాన్సువాడ నుంచి నిజామాబాద్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, నిజాంసాగర్ కెనాల్ లైనింగ్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేయడంతోనే అభివృద్ధి పనులు జరిగాయని, ఇప్పుడు వాటిని తామే చేశామని చెప్పుకోవడం సరికాదన్నారు. దమ్ముంటే నిధులు తీసుకురండి.. అభివృద్ధి చేసి చూపించండి అంటూ సవాల్ విసిరారు. ప్రజలు ఇచ్చిన అధికారంతోనే ఇక్కడ బీఆర్ఎస్ జెండా ఎగురుతోందని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వారి పేర్లు రాసి పెట్టుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మోరీల్ శ్రీనివాస్, అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ కోటగిరి శ్రీనివాస్, కిషన్, జుబేర్, ధర్మతేజ, మోచి గణేష్, సాయిబాబా, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ గ్రాండ్ తెలంగాణ- 2026 ఫస్ట్ రన్నరప్ గా నిలిచిన రోహిణి కనకాల

- యూత్ ఐకాన్ గా నిలుస్తున్న బోడుప్పల్ యువతి
- వైద్య,సాంస్కృతిక రంగాలలో అద్భుత ప్రతిభా శాలి రోహిణి
- ఘనంగా సన్మానించిన శ్రీనివాస కాలనీవాసులు





**మేడిపల్లి ఆగస్టు 30(మన ప్రజావాణి)**మిస్ గ్రాండ్ తెలంగాణ-2026 పోటీల్లో బోడుప్పల్ ప్రాంతానికి చెందిన కుమారి రోహిణి కనకాల ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు.ఈ పోటీలను ఇలాహే మోడలింగ్ అండ్ ఫినిషింగ్ స్కూల్ ఆధ్వర్యంలో మిస్ భారతి బెర్రీ, స్టేట్ డైరెక్టర్ మిస్ గ్రాండ్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నేతృత్వంలో నిర్వహించారు.గ్రాండ్ ఫినాలే గత ఫిబ్రవరి 07న హైదరాబాద్ రాండా స్పల్లిలోని గాలా రిట్రీట్లో నిర్వహించారు.పోటా పోటీగా జరిగిన ఈ పోటీల్లో రోహిణి తన ఆత్మవిశ్వాసం ,ఆత్మస్థైర్యం,మేధస్సు,ఆకట్టుకునే స్టేజ్ ప్రదర్శనతో అత్యుత్తమ ప్రతిగా కనబరిచి రన్నర్ ఆఫ్ నిలిచారు.ఇలాహే మోడలింగ్ అండ్ ఫినిషింగ్ స్కూల్ నిర్వహించే ఈ పోటీలు యువతులను ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా,ఆదర్శప్రాయమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో ప్రసిద్ధి పొందాయి.కుమారి రోహిణి కనకాల జయప్రకాశ్ సవరప్ప, భారతి దంపతుల కుమార్తె.ఆమె తండ్రి జయప్రకాశ్ దక్షిణ మధ్య రైల్వేలో అసిస్టెంట్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ గా సేవలందిస్తున్నారు.2025 సెప్టెంబర్లో గోవాలో జరిగిన జాతీయస్థాయి మిస్ పీఅండ్ ఇండియా పోటీల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించిన రోహిణి మిస్ రియాలిటీ షో,మిస్ టాలెంట్ షో అనే రెండు ప్రతిష్ఠాత్మక సబ్ టైటిల్స్ ను గెలుచుకున్నారు.అలాగే మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2022 ఇసాబెల్లా నుంచి పొందిన మార్గదర్శకత్వం ఆమె ప్రయాణానికి మరింత ప్రేరణనిచ్చింది. విద్యతో పాటు రోహిణి శిక్షణ పొందిన కూచిపూడి శాస్త్రీయనర్తకి.2012 డిసెంబర్ 25న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన జాతీయ కూచిపూడి నృత్య సదస్సులో భాగంగా సిలికాన్ ఆంధ్ర ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచంలోనే అతిపెద్ద కూచిపూడి నృత్య ప్రదర్శన మహాబృంద నాట్యంలో ఆమె పాల్గొన్నారు.చదువులో ప్రతిభను చాటుతూ కళలు,మోడలింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటు తల్లిదండ్రుల సహకారంతో ఆమె కుటుంబంలోనే తొలి వైద్యురాలి గా,తొలి అందాల రాణిగా నిలిచారు.తమ కాలనీకి చెందిన రోహిణి కనకాల మిస్ గ్రాండ్ తెలంగాణ పోటీల్లో ఫస్ట్ రన్నరప్ గా నిలవడంతో బోడుప్పల్ శ్రీనివాస కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తోటకూర చందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.రోహిణి తల్లిదండ్రులను అభినందించారు

## చవితి కార్యక్రమానికి విరాళంగా పదివేలు ఇచ్చిన దువ్వాడ శ్రీధర్ (బాబా)



**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మున్సిపాలిటీ పరిధిలోని శివాజినగర్‌లో సెప్టెంబర్ 14న వినాయక చవితి సందర్భంగా నిర్వహించనున్న దైవ కార్యక్రమానికి దువ్వాడ శ్రీధర్ బాబా పదివేలు రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తున్నానట్లు తెలిపారు.వినాయకుని ఆశీస్సులు పలాస నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటు దువ్వాడ శ్రీధర్ బాబాద

## పలాసలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస పార్టీ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా దేవునల్తాడ గ్రామానికి చెందిన సోడిపిల్లి లక్ష్మి కుటుంబానికి రూ.81,000, ఉద్దానం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చింత వెంకటేష్ కుటుంబానికి రూ.1,42,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గౌతు శిరీష అందించారు.అనారోగ్యం, వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ గోవిందు పాపారావు, టీడీపీ నాయకులు తులే అప్పోజీ, చింత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నవంగరలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రతిష్టాత్మక కమిటీ ఏర్పాటు

- గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత లక్ష్యంగా కమిటీ సభ్యుల ఏకగ్రీవ ఎంపిక



**పెద్దవంగర ఆగస్టు 30 ప్రజావాణి.**పెద్దవంగర మండలంలోని చిన్నవంగర గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతిష్టాత్మక కమిటీని గ్రామ యువకులు, అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షుడిగా జలగం రంజాన్ ఎన్నికయ్యారు. వర్కింగ్ అధ్యక్షుడిగా యాసారపు భాస్కర్, రాంపాక యాకయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడిగా యాసారపు వెంకన్న బాధ్యతలు చేపట్టారు.ఉపాధ్యక్షులుగా యాసారపు అనిల్, యాసారపు వీరాస్వామి, రాంపాక శేఖర్, జలగం బిక్షపతి, రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా యాసారపు ప్రవీణ్ (డబ్బ), యాసారపు ప్రవీణ్ ఎంపికయ్యారు.సహాయ కార్యదర్శులుగా జలగం సందీప్, యాసారపు యాకన్న (బొండం), యాసారపు శ్రీను ఎన్నికయ్యారు. సోషల్ మీడియా కార్యదర్శిగా జలగం ప్రభాకర్, సాంస్కృతిక విభాగం బాధ్యతలను మధు(డీజే)కు ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా యాసారపు యాకన్న, యాసారపు కృష్ణ, జలగం బిక్షపతి, జలగం చిరంజీవి, జలగం భూపాల్ నియమితులయ్యారు. ముఖ్య సలహాదారులుగా జలగం లేనిన్, జలగం యాకయ్య, జలగం సుమన్, జలగం సమ్మయ్య, జలగం ఐలయ్య, జలగం కాంతారావు, రాంపాక నవీన్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జలగం రంజాన్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కొత్త కమిటీ సభ్యులకు గ్రామస్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖానాపురంలో ఘనంగా బోనాల పండుగ



**ప్రజావాణి అనంతగిరి మండలం**అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు, గ్రామస్థులు భారీ ఊరేగింపుగా బోనాలతో అమ్మవారి ఆలయానికి తరలివెళ్లి సమర్పించి మొక్కులు చెల్లించారు. డప్పు చప్పుళ్లు, సంప్రదాయ నృత్యాలతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు, యువత కూడా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

## మల్లాపూర్ ఎన్ టి ఆర్ నగర్ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు చేవెళ్ల రమేష్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం,మల్లాపూర్,ఎన్టీఆర్ నగర్ వీరాా నూతన యువజన కమిటీ ఎన్నిక ప్రమాణ స్వీకార మహోత్సవం మేడ్చల్ జిల్లా, ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన యువజన కమిటీని ఘనంగా ఎన్నుకోవడం జరిగింది మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ అన్న ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోరపాక అంజి మాదిగ నాయకత్వంలో, మేడ్చల్ జిల్లా మరియు ఉప్పల్ నియోజకవర్గ స్థాయి MRPS నాయకులు, అలాగే మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ దళిత సంక్షేమ సంఘం నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడింది ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన MRPS యువజన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, వారిని ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమానికి మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్ దళిత సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షులు చేవెళ్ల రమేష్ ప్రధాన కార్యదర్శి గొల్లూరి సోములు ఉపాధ్యక్షులు బొల్లారం యాదగిరి మరియు ఇతర ముఖ్య నాయకులు హాజరై నూతన కమిటీకి తమ శుభాకాంక్షలు తెలియజేశారు MRPSఎన్టీఆర్ నగర్ మల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గం నూతన యువజన కమిటీ వివరాలు అధ్యక్షుడు గొల్లూరి రవి ఉపాధ్యక్షుడు బొల్లారం మనోజ్ ప్రధాన కార్యదర్శి చేవెళ్ల సాయి శశాంక్ జాయింట్ సెక్రటరీ బొల్లారం విగ్నేష్ సలహాదారు మదాస్ అజయ్ కార్యవర్గ సభ్యులు కర్రె ఉదయ్ మద్దూరి కిరణ్ సన్నీ సిరియల కుమార్ శ్యామల సాయి ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన యువజన విభాగం నాయకులు మాట్లాడుతూ, మాదిగల హక్కుల పోరాటంలోనూ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని దళితుల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎంఆర్‌పిఎస్ ముఖ్య నాయకులు, యువకులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రామచంద్రపురంలో ఘనంగా ఓనమ్ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్






**రామచంద్రాపురం,ఆగస్టు 30 (ప్రజావాణి):**పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం శ్రీ కన్వెన్షన్‌లో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 21వ ఓనమ్ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కేరళ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొన్న పృథ్వీరాజ్, నిర్వాహకులు, నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కేరళ సోదర సోదరీమణులకు హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓనమ్ పండుగ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. మహాబలి చక్రవర్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా కేరళ సోదర సోదరీమణులకు తన హృదయపూర్వక ఓనమ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఓనమ్ పండుగ స్ఫూర్తితో ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం, సంపద నిండాలని మాద్రి పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కేరళ సోదర సోదరీమణులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## ఐక్యంగా పనిచేసి మండల ఎన్నికలను విజయవంతం చేయాలి.. ఎమ్మార్పీఎస్ పిలుపు



**చెన్నారావుపేట ఆగస్టు 30 ప్రజావాణి** మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు దళితరత్న కళ్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం చెన్నారావుపేటలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సెప్టెంబర్ 3న జరగనున్న మండల కమిటీ ఎన్నికలను విజయవంతం చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామ స్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, బలమైన సంస్థాగత నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. నాయకులు, కార్యకర్తలంతా విభేదాలు పక్కనబెట్టి ఐక్యంగా పనిచేసి మండల ఎన్నికలను విజయవంతం చేయాలని ప్రణయదీప్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, మండల నాయకులు మంచాల సదయ్య, మేకల సదయ్య, పరికె నవీన్ తదితర ముఖ్య నేతలు పాల్గొని ఎన్నికల నిర్వహణపై సూచనలు చేశారు.

## అంబేద్కర్ ఆశయాలతోనే సామాజిక న్యాయం

- విద్య, వ్యాపారం, రాజకీయాల్లో ఎదగాలి
- రాజ్యాంగ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలి:





**జవహర్‌నగర్: ఆగస్టు 30( ప్రజావాణి ప్రతినిధి)** అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం 111వ వారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విద్య, వ్యాపారం, రాజకీయ రంగాల్లో రాణించడమే మార్గమని అన్నారు. ప్రజలంతా రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు,న్యాయ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణతోనే సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం గిరి, సంగం కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ బూడిద నరేందర్, బాషిపాక మహేందర్, దుర్గం స్వామి, అంబాల విష్ణు, గాదరి స్వామి, పాలపర్తి రవి మరియు తదితరులు పాల్గొన్నారు...

## సిరిసిల్ల నుంచి జేబీఎస్‌కు ప్రత్యేక రిజర్వేషన్ బస్సులు



**సిరిసిల్ల, ప్రజావాణి :**ప్రయాణికుల సౌకర్యార్థం సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్ జేబీఎస్ (జూబ్లీ బస్ స్టేషన్)కు ప్రత్యేక రిజర్వేషన్ ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రకాశరావు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు ఉదయం 5 గంటల నుంచి 8:15 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రతి అరగంటకు ఒక బస్సు చొప్పున నడుస్తాయని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ ప్రత్యేక రిజర్వేషన్ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## కళాకారుడిని సన్మానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు మునగాల వెంకటరత్నం ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం సత్కరించారు. ఇటీవల హైదరాబాదులోని రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలందిస్తూ దేశ సమగ్రతను జాతీయ సమైక్యతను కాంక్షిస్తున్నందున జాతీయ సమైక్యత అవార్డుతో పాటు ప్రశాంశపత్రం పొందిన గ్రహీత ప్రముఖ జానపద సీనియర్ కళాకారులు పిట్టలదొర, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు మునగాల వెంకటరత్నం ను చింతకాని లో రాష్ట్ర డిప్యూటీ సీఎం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, చింతకాని గ్రామ సర్పంచ్ కిలారుమనోహర్ బాబు, తదితరులు ఉన్నారు.

## రాయినిగూడెంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ





**గరిడేపల్లి, ఆగస్టు 30 (ప్రజావాణి):**రాయినిగూడెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డీజే వాయిద్యాలు, కోలాటాలు, భక్తిశ్రద్ధలతో గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ వేడుకల్లో సూర్యాపేట జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్ పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాయినిగూడెం గ్రామం సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని భక్తులు కోరుకున్నారు. పండుగ సందర్భంగా నిర్వహించిన కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండు గురవయ్య, గుండు నరసింహ, గుండు నరేష్, గుండు అశోక్, గుండు ప్రవీణ్, గుండు శ్రీను, తుమ్మల కోటయ్య, పరమేష్, ముత్యాలు, లక్ష్మడు, వీరాంజి, మిథున్, ఎలేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రామడుగులో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నూతన కమిటీల ఘన నియామకం

- మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల స్థాయి నాయకత్వానికి కొత్త ఊపు
- కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మందరాజు మాదిగ
- రేణుకుంట సాగర్‌కు ఎమ్మార్పీఎస్ పగ్గాలు.. లంక నర్సింగ్ మాదిగకు ఎంఎస్పీ బాధ్యతలు





**ప్రజావాణి కరీంనగర్ ప్రతినిధిరామడుగు, ఆగస్టు 30 (మన ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీల నియామక కార్యక్రమం సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కుల పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

ప్రముఖ నాయకుల సమక్షంలో కమిటీల ఎన్నిక

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు రామడుగు మండల బాధ్యుడు తడగొండ శంకర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా బాధ్యుడు మంద రాజు మాదిగ, జాతీయ నాయకులు రామచందర్ మాదిగ, మాదిగ ఉద్యోగస్తుల జాతీయ నాయకులు తాండ్ర నరసన్న మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్‌కు రేణుకుంట సాగర్.. ఎంఎస్పీకి లంక నర్సింగ్

నూతన కమిటీలో ఎమ్మార్పీఎస్ రామడుగు మండల అధ్యక్షుడిగా రేణుకుంట సాగర్, ఉపాధ్యక్షుడిగా కొత్తూరి బాబు మాదిగ ఎన్నికయ్యారు. అలాగే ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా లంక నర్సింగ్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బడుగు చంద్రయ్య మాదిగ ఎన్నికైనట్లు నాయకులు ప్రకటించారు.

సంఘ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి

నూతనంగా ఎన్నికైన నాయకులు సంఘాల బలోపేతంతో పాటు మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని సీనియర్ నాయకులు సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో సంఘాల నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.

పెద్ద సంఖ్యలో నాయకుల పాల్గొనడం

కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుముల రాజయ్య మాదిగ, సీనియర్ నాయకులు పూడూర్ మల్లేశం, ద్యావ సంజీవ్ మాదిగ, గంగాధర రవి మాదిగ, కల్లేపెల్లి గంగసాగర్ మాదిగ, గజ్జల ఎల్లన్న మాదిగ, గంగాధర మల్లేశం మాదిగ, గుడిసె విజయ్ తదితరులతో పాటు పలువురు గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభకు వేదికగా పోత్కపల్లి.. మూడు రోజుల పాటు ఎస్‌జీఎఫ్ పోటీలు

- సెప్టెంబర్ 1 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు
- పోత్కపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో మూడు రోజుల పాటు పోటీలు



**ఓదెల, ఆగస్టు 30 ప్రజావాణి :**ఓదెల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో పోత్కపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 1న బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు, సెప్టెంబర్ 2న బాలురకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 3న బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి.

వయో పరిమితి

01-01-2013 తర్వాత జన్మించిన విద్యార్థులను అండర్-14 విభాగంలో, 01-01-2010 తర్వాత జన్మించిన విద్యార్థులను అండర్-17 విభాగంలో పోటీలకు అర్హులుగా పరిగణించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు తమ తమ విద్యాసంస్థల నుంచి అర్హత ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యార్థులను ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా ఓదెల మండల విద్యాధికారి వై. రమేష్, పోత్కపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్, ఓదెల మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వ్. హాయికృష్ణ, మండల పీఈటీలు పీ. సదానందం, జె. శ్రీవిష్ణు, కె. రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

- అధ్యక్షుడిగా ఉమ్మెంతుల మహిపాల్ రెడ్డి..
- ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్ రెడ్డి



**ఇల్లంతకుంట, ఆగస్టు 30 (ప్రజావాణి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి హాజరయ్యారు. సంఘ సభ్యుల ఆమోదంతో అధ్యక్షుడిగా ఉమ్మెంతుల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రవీందర్ రెడ్డితో పాటు ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి, పారుపల్లి దేవేందర్ రెడ్డి, భూంపెల్లి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా కంది శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పందుగ ఎల్లారెడ్డి, బోడ కమలాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి సమష్టిగా కృషి చేసి ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. అలాగే సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు ఉమ్మెంతుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.10 లక్షల విరాళం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుంకుంట రాజేందర్ రెడ్డి, కట్ట నరసింహ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఆర్థిక భారం లేని భవిష్యత్తు

- వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులు







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 30(ప్రజా వాణి )** ఖరీదైన కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని ప్రతిభావంతులైన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ గొప్ప ఆయుధం,ఆర్థిక భారం లేని భవిష్యత్తు అని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన ఉచిత కోచింగ్ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. అభ్యర్థులు నిరుత్సాహ పడకుండా కష్టపడి అవసరమైతే నిద్రలేని రాత్రులు గడుపుతూ లక్ష సాధన కోసం సిద్ధమై ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో యువత పోలీసు ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. యువతకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు,అవకాశాలు కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువత కోసం అనేక నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. జిల్లాలోని యువత ప్రతి ఒక్కరూ కలెక్టర్,ఎస్పీలను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో విద్యను అభ్యసించి ముందుకు సాగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్,డిఎస్పీలు సిఐలు,ఎస్ఐలు,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరుగుల వీరుడు గెరిగంటి లక్ష్మీనారాయణ

- **42 కిలోమీటర్ల మారథాన్‌ను 3 గంటల 54 నిమిషాల్లో పూర్తి చేసిన కామారెడ్డి కౌన్సిలర్**







**ప్రజావాణి ఆగస్టు: 30 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డి, ఆగస్టు 30: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటలకు ఎన్ఎండీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 42 కిలోమీటర్ల మారథాన్‌లో కామారెడ్డి మున్సిపల్ 46వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి లక్ష్మీనారాయణ పాల్గొని తన సత్తా చాటారు. నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమైన పరుగు రాష్ట్ర సచివాలయం, హుస్సేన్‌సాగర్ కట్ట, కేబీఆర్ పార్క్, దుర్గం చెరువు, ఓల్డ్ బాంబే రోడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మీదుగా గచ్చిబౌలి స్టేడియం వరకు సాగింది. మొత్తం 42 కిలోమీటర్ల దూరాన్ని 3 గంటల 54 నిమిషాల్లో నాన్‌స్టాప్‌గా పూర్తి చేసి మారథాన్‌ను విజయవంతంగా ముగించారు.

**మూడు నెలలుగా కఠోర సాధన**

మారథాన్‌లో పాల్గొనేందుకు గెరిగంటి లక్ష్మీనారాయణ గత మూడు నెలలుగా కఠోర సాధన చేశారు. ప్రతిరోజూ ఇందిరా స్టేడియం, రాశివనం, డిగ్రీ కళాశాల గ్రౌండ్, సిరిసిల్ల రోడ్డు రాజీవ్ పార్క్ ప్రాంతాల్లో సుమారు 5 కిలోమీటర్ల మేర పరుగు సాధన చేశారు.

అదేవిధంగా ప్రతి ఆదివారం కామారెడ్డి రైల్వే కమాన్ నుంచి కామారెడ్డి చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు 30 కిలోమీటర్ల చొప్పున తొమ్మిది సార్లు పరుగు సాధన చేసినట్లు తెలిపారు. పెద్దమ్మ అటవీ ప్రాంతం, దగ్గి, బుగ్గ రామలింగేశ్వర స్వామి ప్రాంతం, మద్దికుంట, లింగంపేట మండలం మెంగారం, రామాయంపేట మండలం కోమటిపల్లి, బీబీపేట మండలం తుజాల్‌పూర్, హవేలీ ఘనపూర్ మండలం బూర్గుపల్లి, వడ్లూరు, ఉప్పల్‌వాయి, రామారెడ్డి మీదుగా గర్గుల్, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి వరకు వివిధ మార్గాల్లో సాధన చేశారు.

మారథాన్‌కు ముందు గత పది రోజులుగా రోజుకు 10 కిలోమీటర్ల చొప్పున పరుగులు చేస్తూ శారీరక సామర్థ్యాన్ని పెంచుకున్నారు. మొక్కవోని దీక్షతో చేసిన సాధన ఫలితంగా 42 కిలోమీటర్ల మారథాన్‌ను నిర్ణీత సమయంలో విజయవంతంగా పూర్తి చేశారు.

**ఏడేళ్లుగా రన్నింగ్ ప్రాక్టీస్**

గెరిగంటి లక్ష్మీనారాయణ గత ఏడేళ్లుగా రన్నింగ్ ప్రాక్టీస్ చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు 10 పతకాలు సాధించినట్లు తెలిపారు. మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల క్రీడాభిమానులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

# అగస్టు 31 న జరిగే మాలల ఛలో సెక్రటేరియట్ ను విజయవంతం చేయండి

- **మాల మానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి**



**సిద్దిపేట్ ఆగస్టు 30 : (ప్రజావాణి)**మాలలకు విద్య,ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు డిమాండ్ చేసింది. ఈ నెల 31న 'చలో సెక్రటేరియట్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ 99లో మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, 20 పాయింట్లలోపు రెండు పాయింట్లు మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె



**చంద్రుగొండ,ప్రజావాణి న్యూస్,ఆగష్టు 30** చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అయ్యన్నపాలెంలోని ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన బూరుగు వారి వివాహ వేడుకకు నూతన దంపతులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ తాడూరి గగన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 30 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** గణేష్ ఉత్సవ సమితి డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ కన్వీనర్‌గా తాడూరి గగన్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 2026 సంవత్సరం గణేష్ ఉత్సవాల సందర్భంగా డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా జమ్మిగడ్డ వాసి తాడూరి గగన్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈరోజు డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో, పలువురు అభ్యర్థుల సమక్షంలో జరిగిన సమావేశంలో అందరి ఏకాభిప్రాయంతో తాడూరి గగన్ కుమార్‌ను 2026 సంవత్సరానికి డివిజన్ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఫౌండర్లు పుల్లారెడ్డి, కె. రమేష్ యాదవ్, మర్రి మోహన్ రెడ్డి, వెంకట హరి గుప్తా, మల్కా రమాదేవి, బొజ్జ రాఘవరెడ్డి తదితరుల ఆశీస్సులు అందించారు.అలాగే మాజీ కన్వీనర్లు కిషోర్ చారి, నిరుకొండ సతీష్ బాబు, అలాగే రామసామి ప్రభాకర్ రెడ్డి, తేలు నాగరాజు, పృథ్వీ,కాసం మహిపాల్ రెడ్డి, నితిన్ తదితరుల సహకారంతో ఈ ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగింది.ప్రస్తుత తోటి మిత్రబృందం కుమారస్వామి, ఉమేష్ చారి, ఆదినారాయణ చౌదరి,పాత కోటి రామలింగం, సింగం కిరణ్, సత్యనారాయణ గౌడ్, పెద్ది నవీన్ గుప్తా, మురళి, సతీష్ తదితరుల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించబడింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పెద్దలకు, మాజీ కన్వీనర్లకు, ఉత్సవ సమితి సభ్యులకు, మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు.డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్‌లో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో, ఘనంగా నిర్వహించేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.

# నూతనగృహప్రవేశకార్యక్రమంలో పాల్గొన్న పోల్సాని వేణు రావుబండారి ప్రశాంత్



**జమ్మికుంట ఆగస్టు 30 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం లోవెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన రామడుగు అశ్విని శ్రీనివాసరావు కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయుల సమక్షంలో ఘనంగా జరిగిందిఈ శుభకార్యానికి పోల్సాని వేణు రావు బండారి ప్రశాంత్ హాజరై నూతన గృహ యజమానులను ఆత్మీయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు నూతన గృహంలో అడుగుపెట్టిన కుటుంబానికి సుఖసంతోషాలు ఆయురారోగ్యాలుఐశ్వర్యం శాంతి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి కుటుంబం సొంతింటి కలను సాకారం చేసుకోవడం ఎంతో ఆనందకరమైన విషయమని కుటుంబ సభ్యులందరూ ఐకమత్యంతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారుగ్రామ ప్రజలతో కుటుంబాలతో ఎల్లప్పుడూ ఆత్మీయ సంబంధాలను కొనసాగిస్తూ వారి సుఖదుఃఖాల్లో భాగస్వాములవుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే తమ లక్ష్యమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు గ్రామ ప్రముఖులు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారుపోల్సాని వేణు రావు బండారి ప్రశాంత్

# ఆదివారం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ.. మొక్కులు చెల్లించుకున్న భక్తులు





**వేములవాడ, (ప్రజావాణి) ఆగస్టు 30 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సెలవు దినం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఉదయం నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు కొబ్బరికాయలు సమర్పించగా, మరికొందరు ప్రదక్షిణలు చేసి కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయంలో నిర్వహించిన అర్చనలు, హారతుల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.భక్తుల రద్దీకి అనుగుణంగా దేవస్థాన అధికారులు క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాద పంపిణీ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో దర్శనం ప్రశాంతంగా కొనసాగింది.ఆదివారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారి, స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ప్రసాదం స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందంతో తిరుగు ప్రయాణమయ్యారు.

# పవిత్ర గోదావరిలో పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికల నిమజ్జనం



**నల్లబెల్లి,ఆగస్టు 30 ప్రజావాణి :**ఓరుగల్లు మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికలను ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం భద్రాచల దివ్యక్షేత్రంలోని పవిత్ర గోదావరి నదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు.అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్న, కుమారుడు పెద్ది నిదర్శన్ రెడ్డి, కుమార్తె ధర్మిష్ఠ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిదర్శన్ రెడ్డి, ధర్మిష్ఠలు తమ తండ్రి అస్థికలను గోదావరి జలాల్లో కలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి అశ్రునయనాలతో నివాళులర్పించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పోరాటాలను ముందుండి నడిపించిన నేతగా పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు స్మరించుకున్నాయి.

# ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

- **250 గజాల స్థలం పెన్షన్ హెల్త్ కార్డులు ఉచిత ఆర్టీసీ ప్రయాణంపై సీఎం సానుకూల స్పందన**
- **కేకే కమిటీతో భేటీ అనంతరం తీపి కబురు**
- **సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**



**జమ్మికుంట ఆగస్టు 30 (ప్రజావాణి)**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి కోరారు ఆదివారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం హర్షణీయమన్నారుఇటీవల కేకే కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కమిటీ నిర్ణయాలను వివరించిందని సంజీవరెడ్డి తెలిపారు ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు తెలంగాణ కోసం పోరాడిన వారికి 250 గజాల స్థలం పెన్షన్ హెల్త్ కార్డులు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించే అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు ఉద్యమకారుల నుంచి దరఖాస్తులను సులభంగా స్వీకరించేందుకు ప్రత్యేకంగా వెబ్‌సైట్, పోర్టల్ ఏర్పాటు చేసి డిజిటల్ విధానంలో దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున కృతజ్ఞతలు తెలిపారుఎఫ్ఐఆర్ ఉన్నవారితోనే గుర్తింపు పరిమితం చేయొద్దు తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ కేసులు ఎఫ్ఐఆర్‌లు నమోదైన వారినే ఉద్యమకారులుగా గుర్తించడం సరికాదనిసంజీవరెడ్డిఅన్నారుఎలాంటి కేసులు నమోదు కాకపోయినా గ్రామాలు మండలాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు ధర్నాలుర్యాలీలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి నిజమైన ఉద్యమకారుడిని గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారుగ్రామస్థాయి నుంచి ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలను సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారుతెలంగాణ సాధన కోసం తమ జీవితాలను, సమయాన్ని, శ్రమను అంకితం చేసిన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో చిరునాగుల బీరయ్య, మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ లాల్ వనం సదానందం తాళ్లపెల్లి సారయ్య రిటైర్డ్ ఎస్ఐ రాజ అంకుశావళి డి.వెంకటేశ్ మొత్కూరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు

# హమాలీ కార్మికులటి హెచ్ డ బ్ల్యు యు శిక్షణ తరగతులు కార్యక్రమం

- **తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం**



**జమ్మికుంట ఆగస్టు 30 (ప్రజావాణి)** తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా కార్మికుల శిక్షణా తరగతులు జమ్మికుంట పట్టణంలోని పత్తి మార్కెట్లో జరిగాయి హమాలీ కార్మికుల శిక్షణా తరగతులకు హాజరైన రైతు స్వరాజ్ వేదిక సభ్యులు కన్నెగంటి రవి తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, కరీంనగర్ జిల్లా బాధ్యులు మోహన్ మాట్లాడుతూ కార్మికులు ఐకమత్యంతోనే హక్కులు సాధిస్తారని ఎవరికోసం ఎవరు పోరాటం చేయాలని మన హక్కుల కోసం మనమే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు కరీంనగర్ జిల్లా కార్మిక వర్గ పోరాటాలకు పురిటి గడ్డ అని రేపటి సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎఫ్ సి ఐ కార్మికుల తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్....



**రంగారెడ్డి జిల్లా బ్యూరో. ఆగస్టు 30. ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో ఆదివారం లలిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బిపి. షుగర్. జ్వరం. తదితరులాంటివి వైద్య పరీక్షలు నిర్వహించారు. మరియు గ్రామ ప్రజలకు వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నరసింహులు. ఉప సర్పంచ్ నీరెట్ల సావిత్రి. మాజీ సర్పంచ్ కేతావత్ రవీందర్ నాయక్. గ్రామపంచాయతీ పాలకవర్గం. గ్రామములో ఉచిత వైద్యం అందించడం లలిత హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- త్రిషుల్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన మాజీ మేయర్



మేడిపల్లి ఆగస్టు 30( మన ప్రజావాణి) క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఆదివారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో త్రిషుల్ బాక్స్ క్రికెట్ నిర్వాహకులు వంశీ కృష్ణ,ధీరజ్ కృష్ణ ల తోకలిసి బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, ఆలోచన శక్తి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ప్రతిఒక్కరు ప్రతిరోజు ఒక గంట ఫిజికల్ ఫిటినెస్ పైన శ్రద్ధ చూపాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,ఆసర్ల బిరప్ప,బేజాడి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ



చెన్నారావుపేట ఆగస్టు 30 ప్రజావాణి చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామానికి చెందిన గట్ల మణెమ్మ ఇటీవల కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ఆదేశాలతో, సర్పంచ్ యాట సుధాకర్ సహకారంతో 50 కిలోల బియ్యాన్ని మణెమ్మ కుటుంబానికి అందజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగెం రమేష్, సముద్రాల బిక్షపతి, వర్రే రమేష్, ఎండి అక్బర్, షాజహాన్, దొంతరబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



ప్రజావాణి ఆగస్టు 30 కమలాపూర్ మండలం శంమునిపల్లి గ్రామంలో పోచమ్మ బోనాల పండుగను ఆదివారం రంగ రంగ వైభవంగా నిర్వహించారు భక్తిశ్రద్ధలతో గ్రామంలో పండుగ వాతావరణన్ని సంచరించుకుంది తలపై బోనం ఎత్తుకొని డప్పు సప్పులతో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు యువత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నారు పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని వర్షాలు పడి పంటలు పండాలని భక్తులు కోరుకున్నారు

# పురుగుమందుల డబ్బాలను పడేస్తే ముప్పే!






చెన్నారావుపేట ఆగస్టు 30 ప్రజావాణి పురుగుమందుల ఖాళీ డబ్బాలను ఇష్టానుసారంగా పారేస్తే పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదమని 'సీపీఎఫ్' బెటర్ కాటన్ ఇనిషియేటివ్ ప్రతినిధులు హెచ్చరించారు. మండలంలోని ఎల్లయ్యగూడెం, అమీనాబాద్, సూర్యాపేట తండాల లో ఆదివారం రైతులకు సురక్షిత యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. వాడిన డబ్బాలను మూడుసార్లు శుభ్రం చేసి భద్రంగా పారవేయాలని, గృహ అవసరాలకు వాడకూడదని సూచించారు. పంటలపై పిచికారీ చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా 'పిపిఈ కిట్లు' ధరించాలని విజ్ఞప్తి చేశారు. మందు డబ్బాలను పిల్లలకి,పశువులకి దగ్గర్లో ఉంచకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తిరుపతి, రమేష్, సంతోష్, ఈర్య,రాజు,గణేష్, కుమారస్వామి,సందీప్,శివరాజు,శృతి,ప్రియాంక గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేటకు నాలుగు దిక్కులా రోడ్డు నరకయాతన

- రోడ్లు వేస్తావో.. రాజీనామా చేస్తావో తేల్చుకోవాలి
- బీఆర్ఎస్ యువజన నాయకుడు కొలివి తిరుపతి ముదిరాజ్




బెజ్జంకి,ఆగస్టు 30 (ప్రజావాణి) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామానికి నాలుగు వైపులా ఉన్న రహదారులు గుంతలు, కంకరతో అధ్వానంగా మారి ప్రజలకు నరకయాతనగా మారాయని బీఆర్ఎస్ యువజన నాయకుడు కొలివి తిరుపతి ముదిరాజ్ అన్నారు. బేగంపేట--బెజ్జంకి, బేగంపేట--తాళ్లపెల్లి, బేగంపేట--కొండాపూర్, బేగంపేట--ఖాసీంపేట, బేగంపేట--వీరాపూర్ రహదారులు అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. వాహనదారులు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. "రోడ్డు కావాలి.. ఇది ప్రజల హక్కు. రోడ్లకు న్యాయం చేయాలి. ప్రజల గళం మార్పు ఖాయం" అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఆయుర్వేదంలో చక్రమర్ద తగర అని పిలిచే సెన్నా టోరా

(ప్రజావాణి) ఆగస్టు 30 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్. మొక్క ఆకులు, విత్తనాలు మరియు వేర్లు మలబద్ధకం నివారణకు, తామర, దురద వంటి చర్మ వ్యాధులకు, జీర్ణ సమస్యలకు, మరియు శరీరంలోని మలినాలను తొలగించడానికి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగపడతాయి. సెన్నా టోరా (పర్యాయపదం కాసియా టోరా) అనేది ఫాబేసియే కుటుంబానికి చెందిన ఒక వార్షిక మూలిక లేదా చిన్న పొద. దీని లేత ఆకుల నుండి వచ్చే విలక్షణమైన దుర్వాసన కారణంగా దీనిని సాధారణంగా సికిల్ సెన్నా, సికిల్‌పాడ్ లేదా స్టింకింగ్ కాసియా అని పిలుస్తారు. ఇది ఉష్ణమండల మరియు ఉప-ఉష్ణమండల ప్రాంతాలలో కలుపు మొక్కగా విస్తృతంగా పెరుగుతుంది.

మొక్కల లక్షణాలు

స్వరూపం: 30--90 సెం.మీ (మరియు అప్పుడప్పుడు 150 సెం.మీ వరకు) ఎత్తు పెరిగే నిటారుగా ఉండే గుల్మ మొక్క.

ఆకులు: ఏకాంతరంగా అమర్చబడిన, పిన్నేట్‌గా సంయుక్తమైన ఆకులు, వీటిలో గుండ్రని కొనలతో మూడు జతల అభిముఖ అండాకార పత్రకాలు ఉంటాయి.

పువ్వులు: ఆకు కణుపులలో జంటలుగా పూసే లేత నుండి ప్రకాశవంతమైన పసుపు రంగు పువ్వులు. కాయలు ఒ విత్తనాలు: అనేక కోణీయ, మెరిసే విత్తనాలను కలిగి ఉండే సన్నని, వంగిన, కొడవలి ఆకారపు విత్తన కాయలు (10--20 సెం.మీ. పొడవు).

ఉపయోగాలు మరియు ప్రాముఖ్యత



సాంప్రదాయ వైద్యం: ఆయుర్వేదం మరియు సాంప్రదాయ పద్ధతులలో, గజ్జి, ఎగ్జిమా మరియు దురద వంటి చర్మ వ్యాధుల చికిత్సకు ఆకులు మరియు విత్తనాలకు విలువ ఉంది (వీటిని తరచుగా పేస్ట్‌గా పూస్తారు). విత్తనాల సారాన్ని సాంప్రదాయకంగా కంటి ఆరోగ్యానికి మరియు జీర్ణక్రియను మెరుగుపరచడానికి కూడా ఉపయోగిస్తారు.

ప్రధాన ఉపయోగాలు

చర్మ వ్యాధులు: ఆకుల పేస్ట్ లేదా రసాన్ని బాహ్యంగా రాస్తే తామర (ringworm), గజ్జి, దురద మరియు ఇతర ఫంగల్ ఇన్ఫెక్షన్‌లు తగ్గుతాయి.

మలబద్ధకం నివారణ: ఇది తేలికపాటి భేదిమందులా (laxative) పనిచేసి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

జీర్ణక్రియ మెరుగు: కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

గాయాల నివారణ: దీని యాంటీమైక్రోబయల్ గుణాల వల్ల గాయాలను శుభ్రం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్లు రాకుండా చేయడానికి ఉపయోగిస్తారు.

ఆహారంగా వినియోగం: లేత ఆకులను కొన్ని ప్రాంతాలలో కూరగాయగా వండుకుంటారు. వేయించిన విత్తనాలను కాఫీకి ప్రత్యామ్నాయంగా కూడా వాడతారు.

ఆహారం ఒ పానీయాలు: కొన్ని ప్రాంతాలలో, లేత ఆకులను కూరగా వండుకుంటారు లేదా వేయిస్తారు, అయితే వేయించిన గింజలను చారిత్రాత్మకంగా కాఫీకి ప్రత్యామ్నాయంగా ఉపయోగించారు. వ్యవసాయం: ఈ మొక్కను సేంద్రీయ వ్యవసాయ పద్ధతులలో సహజ పురుగుమందుగా లేదా నేల సంకలితంగా ఉపయోగిస్తారు.

# ఆర్టీసీ డిపోలో కె.జె. రెడ్డి ఘన వీడ్కోలు 32 ఏళ్ల సేవలకు ఘనంగా సన్మానం







జమ్మికుంట ఆగస్టు 30 (ప్రజావాణి):తెలంగాణ ఎస్ ఆర్ టి సిడిపోలో 19 ఏళ్లుగా డిస్పాచ్ సెక్షన్‌లో విశేష సేవలందించిన కంకణాల జలంధర్ రెడ్డి (కె.జె. రెడ్డి) సుదీర్ఘ 32 ఏళ్ల ఆర్టీసీ ఉద్యోగ ప్రస్థానం ముగించుకుని ఘనంగా పదవీ విరమణపొందారు హుజూరాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన కె.జె. రెడ్డి 1993లో ఐటీఐ ఫిట్టర్ పూర్తి చేసి ఆర్టీసీలో మెకానిక్‌గా ఉద్యోగంలోచేరారుఅంకితభావానికి నిదర్శనండిపో మేనేజర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూడ్రైవర్లకు ఏ బస్సులు కేటాయించాలి బస్సుల మెయింటెనెన్స్ నిర్వహణ ఎలా ఉండాలనే విషయంలో మేము పూర్తిగా కె.జె. రెడ్డిపైనే ఆధారపడేవాళ్లం ఆయన సమయస్ఫూర్తిఅంకితభావం అసాధారణమైనవిఆయన ఖాళీ చేసిన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు అని కొనియాడారు?స్వాతంత్ర్య సమరయోధుని కుమారుడిగా సామాజిక కార్యకర్త జిల్లా అవార్డు గ్రహీత కంకణాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తమ సోదరుడు అధికారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆర్టీసీకి 32 ఏళ్లపాటు నిష్కళంకమైన సేవలు అందించారని తెలిపారుఈ సందర్భంగా కె.జె. రెడ్డి తల్లిదండ్రులు స్వాతంత్ర్య సమరయోధుడు కంకణాల రాజిరెడ్డి అహల్య దంపతులను డిపో యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానించింది?కె.జె. రెడ్డి పూర్తి బయోడేటా సేవలను కొనియాడుతూ పదవీ విరమణ శుభాకాంక్షల పత్రంతో పాటు శాలువాతో డిపో అధికారులు సహోద్యోగులు సత్కరించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ శ్రీనివాస్ యాదవ్ ఏ ఎం ఎంఆర్ రాంచందర్ వీఆర్వోడిపో కార్మికులు డ్రైవర్లు కండక్టర్లు కె.జె. రెడ్డి కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# కాంగ్రెస్ కమిటీ ఎన్నికలకు కసరత్తు.. దరఖాస్తుల స్వీకరణ

- సంస్థాగత ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు
- మండల కమిటీ పదవులకు దరఖాస్తుల స్వీకరణ
- సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా సమావేశం
- పార్టీ బలోపేతంపై ఎమ్మెల్సీ దండే విఠల్ దిశానిర్దేశం
- గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని పిలుపు
- నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగాలని సూచన
- సమావేశానికి హాజరైన సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు





(ఆగస్టు 30, ప్రజావాణి ప్రతినిధి)సిర్పూర్(టి): మండల కాంగ్రెస్‌లో సంస్థాగత ఎన్నికల సందడి మొదలైంది. హుడ్కుల్లి గ్రామ పంచాయతీలో సిర్పూర్ టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ అఖిల్ అధ్యక్షతన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా మండల కమిటీ ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించి, వివిధ పదవులకు ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి, కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్‌ను మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ దండే విఠల్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,వార్డు సభ్యులు, తాజా మాజీప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సేవకురాలు శోభారాణి కి గౌరవ డాక్టరేట్ అవార్డు

- యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ నుండి ప్రధానం
- అమెరికన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ తమిళనాడు మాజీ న్యాయమూర్తి డాక్టర్ కే వెంకటేశన్ అధ్యక్షతన
- అమెరికన్ యూనివర్సిటీ రీజినల్ జాయింట్ డైరెక్టర్ గౌని నరసింహ గౌడ్ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




జమ్మికుంట ఆగస్టు 30 (ప్రజావాణి)సామాజిక సేవకురాలు స్పందన సేవ సంస్థ చైర్మన్ అనుమాండ్ల శోభారాణి అంతర్జాతీయ స్థాయిలో యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు శనివారం పుదుచ్చేరిలోని కంబన్ కలైరంగం ఆడిటోరియంలో యునైటెడ్ అమెరికన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ తమిళనాడు మాజీ న్యాయమూర్తి డాక్టర్ కే వెంకటేశన్ అధ్యక్షతన సామాజిక నాయకులు దార్శనికుల సమ్మేళనం 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా శోభారాణి 20 సంవత్సరాలుగా దివ్యాంగుల కోసం చేసిన సేవలుమహిళా సాధికారత యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ రీజినల్ జాయింట్ డైరెక్టర్ గౌని నరసింహ గౌడ్ తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పిఆర్ సంపత్ లు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు

శోభారాణి కి గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల ప్రజాప్రతినిధులుసామాజిక సేవకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు

# హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో కాశీ (వారణాసి) ప్రథమ స్థానంలో నిలుస్తుంది

**(ప్రజావాణి) ఆగస్టు 30 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** సాక్షాత్తూ పరమశివుని నివాస స్థానంగా, ఆయన త్రిశూలంపై ఈ నగరం నిలిచి ఉందని భక్తుల నమ్మకం. ప్రపంచంలోనే అతి పురాతనమైన మరియు నిరంతరం ప్రజలు నివసిస్తున్న నగరాలలో ఇది ఒకటి. మోక్ష పురి పునర్జన్మ నుంచి విముక్తి: భువిపై ఉన్న సప్త మోక్ష పురాలలో కాశీ అత్యంత ప్రధానమైనది.తారక మంత్రం: ఇక్కడ మరణించే ప్రతి జీవి చెవిలో పరమశివుడు స్వయంగా 'రామ' నామ తారక మంత్రాన్ని ఉపదేశించి మోక్షాన్ని ప్రసాదిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.కర్మల దహనం: ఇక్కడి ఆధ్యాత్మిక శక్తి మనిషి యొక్క పూర్వజన్మల పాపాలను, కర్మ బంధాలను పూర్తిగా నశింపజేస్తుంది.2. కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగంప్రధాన దైవం: ద్వాదశ జ్యోతిర్లింగాలలో కెల్లా శ్రేష్ఠమైన శ్రీ కాశీ విశ్వనాథ ఆలయం ఇక్కడ కొలువై ఉంది.దివ్య కాంతి: శివుడు ఇక్కడ కాంతి స్తంభం రూపంలో వెలిశాడని ప్రతీతి.స్వర్ణ శిఖరం: ఈ ఆలయ ప్రధాన శిఖరానికి మహారాజా రంజిత్ సింగ్ దాదాపు 800 కేజీల బంగారాన్ని విరాళంగా ఇచ్చి స్వర్ణ మయం చేశారు.3. పవిత్ర గంగానది ఉ ఉత్తరవాహినిపాప వినాశిని: కాశీ గుండా ప్రవహించే



గంగానదిలో స్నానం చేయడం వల్ల సర్వపాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.ఉత్తరవాహిని: సాధారణంగా

తూర్పు వైపు ప్రవహించే గంగ, కాశీలో మాత్రం శివుని వైపు లంగరు వేస్తూ 'ఉత్తరం' వైపు ప్రవహిస్తుంది. దీనినే ఉత్తరవాహిని అంటారు, ఇది అత్యంత పవిత్రమైనది.గంగా హారతి: ప్రతిరోజూ సాయంత్రం దశాశ్వమేధ ఘాట్ వద్ద జరిగే గంగా హారతి ప్రపంచ ప్రసిద్ధి గాంచింది.4. శక్తిపీఠం ఉ క్షేత్రపాలకులువిశాలాక్షి అమ్మవారు: అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ విశాలాక్షి దేవి ఆలయం ఇక్కడ ఉంది.కాలభైరవుడు: కాశీ నగరానికి రక్షకుడు లేదా కోత్వాల్‌గా కాలభైరవుడిని కొలుస్తారు. ఈయన అనుమతి లేనిదే ఎవరూ కాశీలో అడుగు పెట్టలేరని, అలాగే కాశీ యాత్ర పూర్తయిన తర్వాత కాలభైరవుడిని దర్శించుకుంటేనే యాత్రా ఫలం దక్కుతుందని నమ్ముతారు.5. దివ్య క్షేత్రాల సముదాయంఘాట్లు: వారణాసిలో దాదాపు 84 చారిత్రాత్మక ఘాట్లు ఉన్నాయి. అందులో మణికర్ణిక, హరిశ్చంద్ర ఘాట్లు అత్యంత పవిత్రమైన స్మశాన వాటికలుగా ప్రసిద్ధి.ఆధ్యాత్మిక క్షేత్ర జ్యామితి: కాశీ నగరం కేవలం ఒక నగరం కాదు, ఇది ఒక లివింగ్ యంత్రం లాంటిది. ఇక్కడ 56 వినాయక విగ్రహాలు, నవదుర్గల ఆలయాలు ఒక క్రమ పద్ధతిలో విశ్వశక్తిని కేంద్రీకరించేలా నిర్మించబడ్డాయి.

# హసన్ పర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం



**ప్రజావాణి ఆగస్టు 30 హసన్ పర్తి** పోలీస్ స్టేషన్ సమీపంలో కారు బస్సు ఢీకొన్న ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది ప్రమాద సమయంలో కారు ఎయిర్ బ్యాగ్స్ తెచ్చుకోవడంతో అందులో ఉన్నవాళ్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఘటనతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు

# కాంగ్రెస్ నాయకుడి తల్లికి పలువురి నాయకుల అంజలి



**చెన్నారావుపేట ఆగస్టు 30 ప్రజావాణి:** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అమృతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాటోత్ వీరా సింగ్ తల్లి జాటోత్ రామి అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకటరెడ్డి స్థానిక నాయకులతో కలిసి అమృతండాలోని వారి నివాసానికి వెళ్లారు. అక్కడ రామి భౌతికకాయానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం శోకసంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోడ వీరసింగ్, బోడ రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న, మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, నాయకులు భూక్య భాస్కర్, ఉప్పరి వీరస్వామి, కస్తం కుమార్, బానోత్ మహేందర్, బోడ పంతులు, బోడ శ్రీను, బోడ స్వామి, బానోత్ రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలతో తరతరాలుగా పేదరికం కొనసాగుతుంది

**● డా పరికిపండ్ల అశోక్**

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 30** చిన్న వయసులో పెళ్లిళ్లతో మహిళలపై తీవ్ర ప్రభావం.. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా. పరికిపండ్ల అశోక్ చిన్న వయసులో వివాహం చేసుకున్న వారిలో గృహహింస అధికంగా ఉంటోందని, బాల్యవివాహాల కారణంగా తరతరాలుగా పేదరికం కొనసాగడంతో పాటు సమాజంలో మహిళలు అట్టడుగు స్థాయిలో ఉండే పరిస్థితి ఏర్పడుతోందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యాసంస్థల్లో శనివారం అధినేత ఎల్లంకి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సామాజిక చైతన్య సదస్సులో డాక్టర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నివారణకు రూపొందించిన ఏడు పోస్టర్లను ఆవిష్కరించారు.డాక్టర్ అశోక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం



చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం ఉందని హెచ్చరించారు. బాల్యవివాహాల నివారణపై ప్రతి కుటుంబంలో,

అలాగే సంబంధిత కుల సంఘాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు.చిన్న వయసులోనే గర్భధారణ, కుటుంబంలో ప్రధాన బాధ్యతలు స్వీకరించాల్సి రావడం వల్ల బాలికలు వ్యక్తిగతంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశు మరణాలు, బాల్య మరణాలు, ప్రసవ సమయంలో చోటుచేసుకునే మరణాలకు బాల్యవివాహాలు కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు.గాయత్రి విద్యాసంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పరిశీలన ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో బాల్యవివాహాల సమస్య అధికంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలనకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ ఎల్లంకి రజనీదేవి, పులి విజయ్, మహేందర్, సుమన్, స్వరాజ్ టీవీ అధినేత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



**చిలుకూరు ఆగస్టు30(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాత చిలుకూరు బొడ్రాయి వద్ద నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు.అనంతరం మహిళలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన

**● కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి**

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, ఆగస్టు 30** నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చెందుతున్నాయి.ఇందులో భాగంగా వికారాబాద్, తాండూరు,నాంపల్లి, సికింద్రాబాద్,మౌలాలి,చర్లపల్లి వంటి స్టేషన్లను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారు .అదనంగా,చర్లపల్లి టెర్మినల్ ను అత్యద్భుతంగా సిద్ధం చేశారు. రూ. 27 కోట్ల వ్యయంతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ స్టేషన్ ద్వారా రోజుకు సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా,నిత్యం 60 రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్, వీఐపీ లాంజ్, మరియు పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి ఈ అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఉమ్మడి పాలనలో తెలంగాణ రైల్వే రంగం తీవ్ర అన్యాయానికి గురైంది.ప్రస్తుతం ఆ పరిస్థితి మారి,రాష్ట్రంలో రూ. 80 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డబ్లింగ్, ట్రిప్లింగ్,క్వాడ్రప్లింగ్ పనులతో పాటు రైల్వే లైన్లలో వంద శాతం విద్యుద్దీకరణ పూర్తి చేయబడింది.





హైదరాబాద్ – సిద్దిపేట- జగిత్యాల మార్గంలో నెట్ వర్క్ ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే సిద్దిపేట వరకు సేవలు ప్రారంభమయ్యాయని తెలిపారు.రైల్వే ప్రమాదాలను నివారించేందుకు మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెచ్చిన స్వదేశీ సాంకేతిక 'కవచ్' మరియు 'కవచ్ 2.0' తొలిసారిగా తెలంగాణలోనే అమలవుతున్నాయి. అలాగే, స్వదేశీ సాంకేతికతతో తయారైన వందే భారత్ రైళ్లలో భాగంగా హైదరాబాద్ నుంచి 5 రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి.త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఇది ప్రారంభం కానుంది.భవిష్యత్తులో హైదరాబాద్

నుంచి బెంగళూరు మరియు పుణే నగరాలకు బుల్లెట్ రైళ్లు రానున్నాయి.విమాన ప్రయాణం కంటే వేగంగా సాగే ఈ బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులు గేమ్ ఛేంజర్‌గా నిలిచి, తెలంగాణలో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడంతో పాటు నగరంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తాయి.కాజీపేట,ఖమ్మం తర్వాత వికారాబాద్ ప్రజలే ఎక్కువగా రైలు ప్రయాణాలు చేస్తుంటారు.ఈ ప్రాంతంతో పాటు తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.రైల్వేతో పాటు వికారాబాద్ జిల్లాలో నేషనల్ హైవే(జాతీయ రహదారి)పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# మా భూమి సమస్య పరిష్కరించండి రైతు రవీందర్



**ప్రజావాణి శాయంపేట** మండలం సాధన పల్లి గ్రామ నివాసి మిట్టపల్లి రవీందర్, స్వరూప గత ఏడు సంవత్సరాలుగా భూమి సాగు చేస్తున్న సమయంలో మా భూమి లోకి అక్రమంగా కృపాకర్ రెడ్డి అనే వ్యక్తి ప్రవేశించి పత్తి చేను విరగొట్టడం జరిగింది. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో కృపాకర్ రెడ్డి పై దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ దరఖాస్తు మేరకు సాధనపల్లి గ్రామ కుల పెద్దమనుషులు సమక్షంలో మాట్లాడుకోమని చెప్పడం జరిగింది.కానీ కృపాకర్ రెడ్డి మాట్లాడుకోవడానికి రాలేదు. అధికారులు ఈ కృపాకర్ రెడ్డి పై చర్య తీసుకుని మిట్టపల్లి రవీందర్ సరూపలకు ల్యాండ్ విషయంలో సహాయం చేయాలని కోరుతున్నారు. న్యాయం జరగని సమయంలో పురుగుల మందు తీసుకొని తాగి చనిపోతామని బహిరంగంగా చెప్పారు. కృపక రెడ్డి నుండి సమస్యను పరిష్కరించి అధికారులు తక్షణమే చొరవ తీసుకోవాలని. సమస్యను పరిష్కరించమని కోరారు.

# గ్రామంలో పోతుగల్ గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు...





**రంగారెడ్డి జిల్లా బ్యూరో. ఆగస్టు 30. ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో రెండు హైమాక్స్ లైట్లు ఆదివారం ఏర్పాటు చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు మాట్లాడుతూ హైమాక్స్ లైట్లు గ్రామంలో ద్వారా బిల్డింగ్ పక్కన మరియు హనుమాన్ టెంపుల్ దగ్గర రెండు హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు దీంతో గ్రామంలో వెలుతురు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.ప్రజల భద్రతకు హైమాక్స్ లైట్లు ఎంతగానో సహాయపడతాయని రాత్రి వేళల్లో వెలుతురు సౌకర్యాన్ని మెరుగుపరచడంతో గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు అని పేర్కొన్నారు. పోతుగల్ గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి పోతుగల్ గ్రామ ప్రజలు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ యువజన సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎందుకు.....ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ యువజన సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని అభివృద్ధి.

**● నస్కల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఆగస్టు 30** పరిగి--వికారాబాద్ ప్రధాన రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న నస్కల్ బ్రిడ్జి అభివృద్ధి పనులను పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎమ్మెల్యేగా కాకముందే నస్కల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చామని,ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.నస్కల్ బ్రిడ్జికి పక్కనే మరో బ్రిడ్జి నిర్మాణం కూడా చేపడుతున్నాం.పరిగి--వికారాబాద్ రహదారిని నాలుగు లైన్ల (ఫోర్ ట్రాక్)రహదారిగా అభివృద్ధి చేస్తున్నాం.రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.పరిగి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోంది.పరిగి--షాద్‌నగర్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాఘవాపూర్--నంచర్ల వరకు డబుల్ లైన్ రహదారి నిర్మాణం చేపట్టాం.ప్రస్తుతం దానిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పరిగికి వచ్చిన సందర్భంగా ప్రకటించారు.రేడియల్ రోడ్డుకు సంబంధించిన భూసేకరణ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి .గడిసింగాపూర్--రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి.లాల్‌పహాడ్--చిట్యాలపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు మెరుగైన రహదారి సౌకర్యం







కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం.అప్పా జంక్షన్--మన్నెగూడ నాలుగు లైన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ రహదారి నిర్మాణానికి గతంలో అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ, అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించి, రహదారి పనులను దగ్గరుండి ప్రారంభించాను.వికారాబాద్--

పరిగి--నస్కల్ రైల్వే స్టేషన్ మీదుగా కొడంగల్ వరకు రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయి.పరిగి పట్టణంలోని తుంకలగడ్డలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌ను అధునాతన వసతులతో నిర్మిస్తున్నాం.వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌లో తరగతులు ప్రారంభమవుతాయి. రహదారులు,రైల్వే,విద్య, మౌలిక వసతుల తదితర అన్ని రంగాల్లో పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్‌లో పరిగి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తా

అని ఎమ్మెల్యే తెలిపారు.పరిగి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పెద్ద కోడెపాక శివారులో భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.



**ప్రజావాణి శాయంపేట :** మండల కేంద్రంలోని పెద్ద కోడెపాక శివారులో భూముల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 632, 633 సర్వే నంబర్లలో ఉన్న భూములపై అసలు హక్కు ఎవరిది? అవి ప్రభుత్వ భూములా..? లేక ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయా..? ప్రభుత్వ భూములైతే వాటికి రక్షణ ఎందుకు కల్పించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఇన్నాళ్లుగా పెద్దపెద్ద బండలు, రాళ్లు, రప్పలతో ఉన్న ఈ భూములను అసలు ఎవరు సాగు చేశారు? ఒక్కసారిగా ఈ భూములపై ఆసక్తి పెరగడానికి కారణమేంటి? ఆర్థికంగా బలమైన వ్యాపారులు, ఉద్యోగస్తుల చేతుల్లోకే ఈ భూములు వెళ్తున్నాయా? అన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పేదలకు ఉపయోగపడాల్సిన భూమిని పేదలకు ఇవ్వకుండా, ప్రభుత్వ అవసరాలకువినియోగించకుండా ఇతరుల ఆధీనంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందా? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. గతంలో ఈ ప్రాంతంలో 'ప్రభుత్వ భూమి' అని సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఆ బోర్డు ఎందుకు తొలగిపోయింది? మళ్లీ ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎందుకు ఏర్పాటు చేయలేదన్న ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్పాలి?"అని గ్రామ ప్రజలు వాపోతున్నారు

## ముగిసిన సబ్‌జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

- విజేత జట్లకు బహుమతులు అందజేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా





**పటాన్‌చెరు,ఆగస్టు30(ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజక వర్గంలోని ఎం.ఐ.జి.లోని శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో స్వర్గీయ కాటూరి శంకరరావు జ్ఞాపకార్థం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 45వ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో విజయం సాధించిన జట్లకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మూడు రోజులపాటు క్రీడాస్ఫూర్తితో సాగిన ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు ముగిశాయి.

## వేపచెట్టు వివాదంలో రక్తపాతం.. ముగ్గురు అరెస్ట్



**మేళ్లచెరువు, ప్రజావాణి ఆగస్టు 31:** సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం ఎర్రగట్టుతండాలో వేపచెట్టు విషయంలో తలెత్తిన వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను మేళ్లచెరువు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం.. ఎర్రగట్టుతండాలో శనివారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో పరస్పర వివాదం నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వెంకటేశ్వర్లును హత్య చేసేందుకు నిందితురాలు భూక్యా లక్ష్మి తన కుమారులకు సహకరించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు పేర్కొన్నారు. అలాగే, వెంకటేశ్వర్లుకు మద్దతు ఇస్తున్నావంటూ తన తండ్రి భూక్యా సైదాను కూడా ఇద్దరు కుమారులు దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై క్రైం నంబర్ 170/2026 కింద BNS సెక్షన్లు 333, 103(1), 61(2) రెడ్‌విత్ 3(5) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో భూక్యా పెద్దబాబు, భూక్యా రాము, భూక్యా లక్ష్మిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## మహిళా నేత అలివేలు కన్నుమూత

- కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..
- ఎంపీ వేం నరేందర్ రెడ్డి






**ప్రజావాణి,నెల్లికుదురు:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన మహిళా నేత ఆకస్మిక కన్నుమూత కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం నెల్లికుదురుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు హెచ్చు అలివేలు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు డా.ఉమా మురళి నాయక్, పార్టీ మండల అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి ప్రభృతులతో కలిసి ఆదివారం స్వర్గీయ అలివేలు ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలివేలు భర్త హెచ్ఎం నరేంద్ర కుమార్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భౌతికంగా అలివేలు మన మధ్య లేన ప్పటికీ ఆమె పార్టీ కోసం చేసిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండిపోతాయన్నారు. గత ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హెచ్ఎం నరేంద్ర కుమార్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి పులి వెంకన్న,ఉపసర్పంచి మంచాల వెంకన్న,పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి,హెచ్చు వెంకటేశ్వర్లు,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో విడాకుల కేసులు విపరీతంగా పెరుగుతున్నాయనేది ముమ్మాటికీ నిజం;

**కూకట్పల్లి విలేజ్ (ప్రజావాణి) ఆగస్టు 30 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** ముఖ్యంగా ఐటీ హబ్‌గా ఉన్న హైదరాబాద్ వంటి నగరాల్లో గత ఐదేళ్లలో విడాకుల పిటిషన్లు దాదాపు 25% పైగా పెరిగాయి. జాతీయ స్థాయి నివేదికల ప్రకారం, దేశంలో అత్యధిక విడాకుల రేటు ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ 6.7 శాతంతో 6వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ ట్రెండ్ వేగంగా విస్తరిస్తోంది. మారుతున్న సామాజిక పరిస్థితులు, జీవనశైలి కారణంగా ఈ విడాకుల సంఖ్య పెరగడానికి గల ప్రధాన కారణాలు,. విడాకులు పెరగడానికి ప్రధాన కారణాలు

ఆర్థిక స్వాతంత్ర్యం: మహిళలు విద్యావంతులై, సొంతంగా సంపాదిస్తుండటంతో గతంలోలాగా వేధింపులను ఓర్చుకుంటూ కలిసి ఉండాల్సిన అవసరం లేదని భావిస్తున్నారు. అహంభావ సమస్యలు (Ego Clashes): భార్యాభర్తలిద్దరూ సమాన హోదాలో ఉండటంతో ఒకరికొకరు లొంగిపోవడానికి లేదా సర్దుకుపోవడానికి ఇష్టపడకపోవడం. పని ఒత్తిడి ఐ ఐటీ ఉద్యోగాలు: సాఫ్ట్‌వేర్ రంగంలోని విపరీతమైన పని ఒత్తిడి, వేర్వేరు షిఫ్టుల వల్ల భార్యాభర్తల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ పెరుగుతోంది. సోషల్ మీడియా ప్రభావం సోషల్ మీడియా యాప్స్ కారణంగా




అనుమానాలు, వివాహేతర సంబంధాలు (Adultery) మరియు ఒకరినొకరు అపార్థం చేసుకోవడం ఎక్కువవుతోంది. మ్యాట్రిమోనియల్ మోసాలు: పెళ్లికి ముందే మ్యాట్రిమోనియల్ సైట్లలో తప్పుడు వివరాలు (ఉద్యోగం, వయస్సు, ఆదాయం) చెప్పి పెళ్లి చేసుకోవడం వల్ల పెళ్లైన కొద్దిరోజులకే బంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి. వ్యసనాలు: భర్త మద్యపానం, గంజాయి లేదా ఇతర జూదాలకు బానిసలై భార్యలను శారీరకంగా, మానసికంగా హింసించడం. మారుతున్న సామాజిక దృక్పథం: ఒకప్పుడు విడాకులు అంటే సమాజంలో ఒక చిన్నచూపు ఉండేది. కానీ ఇప్పుడు మానసిక ప్రశాంతత కోసం విడిపోవడం తప్పుకాదనే ధోరణి యువతలో పెరిగింది. తాజా కోర్టుల ధోరణి మరియు మార్పులుగతంలో విడాకులు పొందాలంటే ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇటీవల కోర్టులు కూడా కొన్ని కీలక మార్పులు తీసుకొచ్చాయి: కూలింగ్ పీరియడ్ మినహాయింపు: పరస్పర అంగీకారంతో (Mutual Consent) విడాకులు తీసుకునే జంటలకు తప్పనిసరిగా ఉండే 6 నెలల 'కూలింగ్ పీరియడ్' రూల్ అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల స్పష్టం చేసింది.

భార్యల సౌకర్యానికే ప్రాధాన్యత: విడాకుల కేసుల విచారణ ఎక్కడ జరగాలో నిర్ణయించేటప్పుడు భర్త కన్నా భార్యకు కలిగే అసౌకర్యాన్నే కోర్టులు ప్రాధాన్యతగా తీసుకుంటున్నాయి. పరిష్కారాలుప్రీ-మ్యారిటల్ కౌన్సెలింగ్: పెళ్లికి ముందే ఇద్దరి ఆలోచనలు, బాధ్యతలపై కౌన్సెలింగ్ తీసుకోవడం. సహనం ఐ కమ్యూనికేషన్: చిన్న చిన్న గొడవలను పెద్దవి చేసుకోకుండా, ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోవడం. కుటుంబాల మద్దతు: సమస్యలు వచ్చినప్పుడు ఇరువైపులా పెద్దలు గొడవలను పెంచకుండా, సర్దిచెప్పే ప్రయత్నం చేయడం.

## పలాస ఉద్ధానాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి టైంలోనే ?

- పలాస లో కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటు చేసింది ఆనాటి వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు
- మూలపేట పోర్టు నిర్మాణము పనులు 90 శాతం పూర్తి ఆనాడే జరిగాయి.
- ఉద్దాన మూత్ర పిండాల వ్యాధి రాకుండా ఉండేందుకు స్వచ్ఛ నీటి ప్రాజెక్టు నిర్మాణము చేసింది ఆనాడే కదా ?
- పలాస ను రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసింది ఆనాడే అని చెప్పక తప్పదు
- రెండేళ్ల తెలుగు దేశము పలాస లో చేసింది..
- ఈనా టికి ఏమి లేదు..
- నాడు చేసినా అభివృద్ధిని ఎమ్మెల్యే గౌతు శిరీష తానే చేసి నట్లుగా డప్పు వేసుకోవడం విడ్డూరంగా ఉంది.
- పలాస లో సారా పై చిల్లర వసూళ్లు చేస్తున్న వారి కోసము ఎమ్మెల్యే కు తెలియదా ?
- సుదీర్ఘంగా వివరించిన మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని ప్రజాస్వామ్యానికి మారూ పేరుగా ఉన్న పలాస నియోజకవర్గం నేడు తెలుగు దేశము పాలనలో రాజకీయ కుతంత్రాలకు నిలయంగా మారిందని, రాజకీయం పేరుతో ప్రత్యర్థులపై తప్పుడు కేసులు వేయడం అదే పనిగా సాగుతుందని మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు స్పష్టం చేశారు. తనపై రాజకీయ వేధింపుల్లో భాగంగా అక్రం కేసులు పెట్టి కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేశారని అవేదన వ్యక్తము చేశారు. ఈ మేరకు ఆదివారం కాశీబుగ్గ లోనీ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పలాస నియోజవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ

నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పలాస నియోజకవర్గం ఎంతవరకు అభివృద్ధి చేశారు.. నేడు తెలుగుదేశం ప్రభుత్వం రెండు సంవత్సరాల తర్వాత ఎంతవరకు పలాసను అభివృద్ధి చేశారో.. బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు.

ప్రధానంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వారి కోసం 200 పడగల కిడ్నీ ఆసుపత్రిను కట్టించింది ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గుర్తు చేశారు.

దశాబ్దాల కాలంగా మూలపెట పోర్టు నిర్మాణము కోసము ఎందరో ప్రభుత్వాలు వచ్చిన మూలపేట పోర్ట్ పనులు జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూలపేట పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయగలిగారని వివరించారు. పలాస నియోజకవర్గం లో సారా పై చిల్లర వసూళ్లు చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష కె దక్కుతుందని ఆరోపణలు చేశారు. గతములో తాము అధికారం ఉన్నప్పుడు ఎలాంటి రాజకీయ కక్షాదింపులు చేయలేదని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాము అధికారంలోకి వచ్చినప్పటికీ రాజకీయ కక్షసాధింపు చర్యలు చేసేది లేదని స్పష్టం చేశారు.

రెండేళ్లల్లో చేసిన అబివృద్ధి చేయక పోయిన డప్పు భలేగా వాయిస్తున్న ఎమ్మెల్యే శిరీష

పలాస నియోజక వర్గంలో తెలుగు దేశము సర్కారు రెండేళ్ళు పూర్తి చేసిన ఇక్కడ అభివృద్ధి చేసింది ఏమి లేదని మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు అన్నారు. పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన శ్రమ జీవులు తమ కష్టాలు మరచి పోడానికి మద్యం కోసం వెళితే, సారా పై చిల్లర వసూళ్లు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన స్పష్టం చేశారు. అక్రమంగా కోట్లు రూపాయలు వసూలు చేస్తున్నారన్న ని తెలిపారు. కేటీ రోడ్డు విస్తరణ పనులు పూర్తి స్థాయి లో పనులు చేసిన ఘనత ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు కే దక్కుతుందినీ వివరించారు. ఈకార్యక్రమంలో వైసీపీ పార్టీ నేతలు జిల్లా పార్టీ అదికార ప్రతినిధి బమ్మిడి దుర్యదన రావు, వజ్రపు కొత్తూరు పార్ట్ నేత పాలిని శ్రీనివాస్ యాదవ్, పలాస మాజీ ఎంపీ పి బత్తిన హేమేశ్వర రావు , పార్టీ నేత పైల చిట్టి, మందస మండలం మాజీ ఎంపీపి దానయ్య, పలాస మండల ఎంపీపీ ప్రతినిది ఉంగ సాయి కుమార్ , వజ్రపు కొత్తూరు మండలం వైసిపి పార్టీ అధ్యక్షుడు ఉప్పర పల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రియల్ తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

- తొమ్మిది రోజుల పాటు బంజారా గిరిజన సంప్రదాయాలతో వైభవంగా నిర్వహణ





**రామాయంపేట:** రామాయంపేట మండలంలోని కాట్రియల్ తండాలో బంజారా గిరిజన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే తీజ్ పండుగ వేడుకలను తొమ్మిది రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించారు. తండావాసులు భక్తిశ్రద్ధలతో పాటు సంప్రదాయబద్ధమైన ఉత్సాహంతో పండుగలో పాల్గొని వేడుకలను విజయవంతంగా ముగించారు. తొమ్మిది రోజుల పాటు తండాలో పండుగ సందడి నెలకొనడంతో మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీజ్ పండుగ బంజారా గిరిజన సమాజంలో ఎంతో ప్రత్యేకమైన పండుగగా కొనసాగుతోంది. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను కొనసాగిస్తూ కాట్రియల్ తండాలో ఈ పండుగను నిర్వహించడం విశేషంగా నిలిచింది. పండుగ సందర్భంగా తండాలోని మహిళలు సంప్రదాయ పద్ధతులను పాటిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో పాటు సంప్రదాయ పాటలు, నృత్యాలతో వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు.

తీజ్ పండుగ వేడుకల్లో తండాకు చెందిన మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు ధరించి బంజారా సంస్కృతికి అద్దం పట్టే విధంగా వేడుకల్లో పాల్గొనగా, యువకులు కూడా వారికి తోడుగా నిలిచి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తమవంతు సహకారం అందించారు. సంప్రదాయ పాటలు ఆలపిస్తూ, బంజారా నృత్యాలతో సందడి చేస్తూ తీజ్ పండుగను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు.

తొమ్మిది రోజుల పాటు కొనసాగిన పండుగ సందర్భంగా ప్రతిరోజూ తీజ్ సంప్రదాయానికి అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సమూహాలుగా చేరి పూజలు నిర్వహించడం, సంప్రదాయ గీతాలు పాడటం, నృత్యాలు చేయడం వంటి కార్యక్రమాలతో తండాలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం నెలకొంది. సాయంత్రం వేళల్లో మహిళలు, యువత ఒకచోట చేరి సంప్రదాయ నృత్యాలు చేయడంతో తండా మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

ఈ సందర్భంగా బంజారా గిరిజన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పే విధంగా వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆధునిక కాలంలోనూ తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తండావాసులు పేర్కొన్నారు. తీజ్ పండుగ వంటి సంప్రదాయ పండుగల ద్వారా బంజారా సమాజం యొక్క సంస్కృతి, జీవన విధానం, ఐక్యత, ఆచార వ్యవహారాలు మరింత బలపడతాయని తెలిపారు.

పండుగ సందర్భంగా తండాలోని మహిళల భాగస్వామ్యం ప్రత్యేకంగా కనిపించింది. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు యువతను కూడా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేశారు. చిన్నారులకు, యువతకు తీజ్ పండుగ విశిష్టతను వివరించి, పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను పరిచయం చేశారు. దీంతో తీజ్ పండుగ కేవలం వేడుకగా కాకుండా బంజారా సంస్కృతి పరిరక్షణకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి శీల నాయక్, బీజేపీ మెదక్ జిల్లా ఎస్టీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ నరేష్ నాయక్ పాల్గొని తీజ్ పండుగ వేడుకలను వీక్షించారు. ఈ సందర్భంగా తండావాసులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బంజారా గిరిజన సమాజం తరతరాలుగా కొనసాగిస్తున్న సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యువత సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకుని వాటి పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.

తీజ్ పండుగ సందర్భంగా తండాకు చెందిన మహిళలు, యువకులు, పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. అందరూ కలిసి సోదరభావంతో, ఐక్యతతో పండుగను నిర్వహించడం పట్ల తండావాసులు ఆనందం వ్యక్తం చేశారు. తొమ్మిది రోజుల పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా పండుగ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించి విజయవంతంగా ముగించడంతో తండాలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

తీజ్ పండుగ ముగింపు సందర్భంగా తండాలోని మహిళలు, యువత సంప్రదాయ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. పండుగ చివరి రోజు వరకు ఉత్సాహం ఏమాత్రం తగ్గకుండా వేడుకల్లో పాల్గొన్నారు. బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత ఒకచోట చేరడంతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు సైతం వేడుకలను ఆసక్తిగా తిలకిస్తూ ఆనందించారు. తీజ్ పండుగ ద్వారా బంజారా గిరిజన సమాజంలో ఉన్న ఐక్యత, ఆత్మీయత, సంప్రదాయాల పట్ల ఉన్న గౌరవం మరోసారి వెల్లడైందని తండావాసులు తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి సంవత్సరం తీజ్ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు విజయవంతంగా కొనసాగి ముగియడంతో కాట్రియల్ తండాలో పండుగ సందడి ముగిసింది.

ఈ కార్యక్రమంలో తండాకు చెందిన మహిళలు, యువకులు, యువతులు, పెద్దలు, చిన్నారులు, గ్రామ ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సహకారంతో తొమ్మిది రోజుల తీజ్ పండుగ వేడుకలు విజయవంతంగా ముగియడంతో తండావాసులు ఆనందం వ్యక్తం చేశారు

# హైదరాబాద్‌లో రూ.183 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్.. వ్యాపారి ఖాతా హ్యాక్ చేసి దందా!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో వెలుగుచూసిన భారీ జీఎస్టీ మోసం వ్యాపార సంస్థ జీఎస్టీ ఖాతా హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు రూ.183.61 కోట్లకు 730 నకిలీ ఇన్వాయిస్‌ల సృష్టి అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందేందుకు యత్నం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు, దర్యాప్తు హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపార సంస్థకు చెందిన జీఎస్టీ ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు, ఏకంగా రూ.183.61 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ మోసం వెనుక వ్యవస్థీకృత ముఠా హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అసలేం జరిగిందంటే..!నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన నిఖిల్ రెడ్డి, అనంతరెడ్డి అనే సోదరులు హయత్‌నగర్‌లో 'యుక్తా ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఆగస్టు 3న ఆ సంస్థ అకౌంటెంట్, జీఎస్టీ పోర్టల్‌లో లాగిన్ అయ్యేందుకు ప్రయత్నించగా సాధ్యపడలేదు. లాగిన్ వివరాలు (క్రెడెన్షియల్స్) తప్పుగా ఉన్నాయని సందేశం వచ్చింది. అనుమానంతో



పరిశీలించగా, జులై 23వ తేదీనే గుర్తుతెలియని వ్యక్తులు తమ కంపెనీ జీఎస్టీ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని మార్చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని యజమానులకు తెలియజేశారు.చార్టర్డ్ అకౌంటెంట్ సలహా మేరకు వారు జీఎస్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు జోక్యం చేసుకుని ఖాతాలోకి లాగిన్ అయిన తర్వాత అసలు మోసం బయటపడింది. ఖాతాను హ్యాక్ చేసిన దుండగులు, దాని ద్వారా రూ.183.61 కోట్ల విలువైన 730 నకిలీ ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు సృష్టించినట్లు తేలింది. ధన్‌శ్రీ ఎంటర్‌ప్రైజెస్, ట్రస్ట్ ట్రేడర్స్, హిందుస్థాన్ ట్రేడర్స్ వంటి పలు సంస్థల పేర్లతో ఈ నకిలీ బిల్లులను తయారు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పొంది, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది.విచారణలో కీలక అంశాలుఈ కేసులో నేరగాళ్లు అనుసరించిన విధానం అధికారులను సైతం ఆశ్చర్యపరిచింది. సాధారణంగా జరిగే మోసాల్లా నకిలీ జీఎస్టీ నంబర్‌ను సృష్టించకుండా, ఇప్పటికే వ్యాపారం చేస్తున్న అసలైన సంస్థ ఖాతానే లక్ష్యంగా చేసుకున్నారు. ఖాతాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాని ద్వారా భారీగా నకిలీ లావాదేవీలు జరిపారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరున్నారు? ఈ ఫేక్ బిల్లుల ద్వారా ఎంత మొత్తం క్లెయిమ్ చేశారు? వాస్తవంగా ప్రభుత్వానికి ఎంత నష్టం వాటిల్లింది? అనే కోణాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఓ వ్యవస్థీకృత సైబర్ ముఠా ప్రమేయం ఉన్నట్లు బలంగా అనుమానిస్తున్నారు.

## ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ విషయంలో రాంచందర్ రావు నిందలు హాస్యాస్పదం



**హైదరాబాద్ :** ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ విషయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బీఆర్ఎస్‌పై చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాంచందర్ రావు అజ్ఞానంతో మాట్లాడుతున్నట్టు గా మాకనిపించింది. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో మాట్లాడాల్సిన మాటలు కావన్నారు. వారు గతంలో కూడా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కొడుకు బండి భగీరథ్ మైనర్ బాలికను అత్యాచారం చేసిన ఘటనపై రాష్ట్రమంతటా పెద్ద ఎత్తు ఆందోళన జరిగింది. ఆ ఆందోళనలో ఎక్కడా కూడా రాంచందర్ రావు ఆ మైనర్ బాలికకు సపోర్ట్ చేసినట్టుగా కనిపించలేదు. అదేవిధంగా బండిసంజయ్‌ను రాజీనామా చేయాలని కూడా రాంచందర్ రావు డిమాండ్ చేయలేదు. ఈ రోజు అదే రాంచందర్ రావు ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ విషయంలో చాలా విచిత్రంగా బీఆర్ఎస్ పార్టీ మీద నిందలు వేస్తున్నారు. నిజంగా హాస్యాస్పదమన్నారు.ఈ రెండు సంఘటనల మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉంది. ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ విషయంలో బాధిత మహిళ ఇంకా బయటకు రాలేదు. వారి కుటుంబం వివరాలు తెలియవు. కేవలం సోషల్ మీడియాలో ప్రచారం మాత్రం జరుగుతున్నది. కొంతమంది కార్యకర్తల దగ్గర ఆ వీడియో ఉంది.. అసదుద్దీన్ ఒవైసీ దగ్గర చేతికి కూడా ఆ వీడియో పోయింది. అందుకోసం ఆయన దాన్ని చూసి మరేమనుకున్నారో ఏమో ఆయన వాళ్ల పార్టీ ఎమ్మెల్సీని సస్పెండ్ చేశారు. రాజీనామా కూడా చేయమన్నారు. ఇంతవరకు ఆ బాధిత మహిళ కూడా బయటకు రాలేదు. పోలీస్‌స్టేషన్‌లో కూడా బాధిత మహిళ ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదు. నిజంగా ఆ బాధిత మహిళ ఎవరో తెలిస్తే ఆమెను తీసుకొని పోలీస్ కమిషనర్ కానీ, డీజీపీ దగ్గరకు తీసుకెళ్లి కేసు నమోదు చేసి వెంటనే బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూడాలని అసదుద్దీన్ ఒవైసీకి చెబుతున్నమన్నారు.

## వివాహ వేడుకలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



**(ప్రజావాణి) ఆగస్టు 30 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** జహీరాబాద్ పట్టణం ఎన్ కన్వెన్షన్, రాజా ప్యాలెస్, ఝరసంఘం మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను లిగౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు , మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆశీర్వదించారు, అనంతరం దత్తగిరి కాలనీ లో జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఉ బసవ ఫంక్షన్ హాల్ లో జరిగిన శుభకార్యాల్లో పాల్గొన్నారు.వారితో పాటు గా ఝరసంఘం మండల పార్టీ వెంకటేశం , మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,ప్రభు పటేల్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మాజి సర్పంచ్ లు మాజి ఎంపీటీసీ లు , నాయకులు కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## రంగారెడ్డిలో మద్యం తాగి పరీక్షకు వచ్చిన స్టూడెంట్ - గుర్తించి వెనక్కి పంపిన అధికారులు

**హైదరాబాద్ :** నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగి సింది. దేశవ్యాప్తంగా 2,73,183 మంది విద్యా ర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 1,300 కేంద్రాల్లో ఎగ్జామ్? నిర్వహించారు. ఇక తెలంగాణలో 17,627 మంది దరఖాస్తు చేసుకోగా, రాష్ట్రవ్యాప్తంగానూ 56 కేంద్రాల్లో నీట్ ప్రశాంతంగా ముగిసింది.రంగారెడ్డి జిల్లా శేరిగూడలో ఓ విద్యార్థి మద్యం తాగి పరీక్ష రాసేందుకు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడిని సిబ్బంది గుర్తించి వెనక్కి పంపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.3 0 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో పరీక్ష జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మంథని జేఎన్టీయూలో నీట్ పీజీ పరీక్ష : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో



నీట్ పీజీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మంథని జేఎన్టీయూ కళాశాలలో 100 మంది విద్యార్థులకు గాను 98 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అభ్యర్థులను ఉదయం 7:30 నుంచి 8:45 వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థుల ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, ఎంబీబీఎస్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, అడ్మిట్ కార్డును క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్ర ంలోకి అనుమతించారు.సాంకేతిక సమస్య ల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు.తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్? చేశారు.'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవ దంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష, నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయి లో కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

## 'టాక్సిక్'లో అసభ్యత తప్ప సమాజానికి ఉపయోగపడే సందేశం లేదు

హైదరాబాద్, ఆగస్టు 30 (): టాక్ సినిమా పైగోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమాలో అశ్లీలత ఎక్కువగా ఉందని విమర్శించారు. స్నేహితులతో కలిసి మూ వీకి వెళ్లిన తాను, సినిమాలోని కొన్ని సన్ని వేశాలను చూసిన అనంతరం మధ్యలోనే బయ టకు వచ్చానని తెలిపారు.సినిమా అంటే కేవలం వినోదం మాత్రమే కాకుండా సమాజానికి ఏదో ఒక మంచి సందేశాన్ని అందించేలా ఉండాలని రాజాసింగ్ అభిప్రాయపడ్డారు. అయితే టాక్సిక్ మూవీలో డ్రగ్స్, హత్యలు, మహిళల పట్ల అసభ్యకరమైన ప్రదర్శన తప్ప సమాజానికి ఉపయోగపడే సందేశం పెద్దగా కనిపించలేదని పేర్కొన్నారు.ఇరుముడి సినిమాలో మంచి సందేశం ఉంది..ఇదే సమయంలో ఇతర సిని మాలను ఉదాహరణగా రాజాసింగ్ ప్రస్తావిం చారు. ప్రముఖ నటుడు రవితేజ నటించిన




ఇరుముడి సినిమాలో మంచి సందే శం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే దైవ సం బంధమైన అంశాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చే సినిమాలు ప్రేక్షకుల్లో మంచి ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు.ఛావా సినిమాను ధార్మిక విలువలను కాపాడేలా తెరకెక్కించా రు..ఛావా సినిమా గురించి కూడా రాజాసింగ్ ప్రస్తావించారు. ఆ సినిమాలో హిందూ ధర్మానికి సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించా రని తెలిపారు. ధార్మిక విలువలను కాపాడేలా కథను తెరకెక్కించారని వివరించారు. హీరో యష్‌కు కూడా రాజాసింగ్ సలహా..టాక్సిక్ మూవీలో నటించిన హీరో యష్‌కు కూడా రాజాసింగ్ సలహా ఇచ్చారు. ఇలాంటి సినిమాల్లో నటించడం వల్ల భవిష్యత్తులో చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, కథలను ఎంపిక చేసుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరి ంచాలని సూచించారు. సినిమా రంగానికి భారీ స్థాయిలో అభిమానులు ఉన్న నేపథ్యంలో, హీరోలు తమ సినిమాల ద్వారా సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజాసింగ్ సూచించారు. ప్రస్తుతం టాక్సిక్ మూవీపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాదయాత్ర



**మెదక్ :** అభివృద్ధి పనులను అడ్డుకోవడం కోసం కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరుపై మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కదం తొక్కనున్నారు. రోడ్డు నిర్మాణం కోసం సునీతా లక్ష్మారెడ్డి పాదయాత్ర చేపట్టనున్నారు.సోమవారం ఉదయం 8 గంటలకు వెల్దుర్తి నుంచి మెదక్ కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెల్దుర్తి నుంచి పిల్లి కొట్టాల, మెదక్ వరకు రోడ్డు నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వం 18 లక్షలు మంజూరు చేసింది. కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో అధికారులు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులను రద్దు చేసింది. రోడ్డు నిర్మాణం చేపట్టాలని సునీతా లక్ష్మారెడ్డి వెల్దుర్తి నుంచి పాదయాత్ర చేయాలని నిర్ణయించారు.

## హైదరాబాద్‌లో అనుమానాస్పద స్థితిలో నర్సు మృతి



**హైదరాబాద్, ఆగస్టు 30 :** హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడలో జరిగిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తుక్కుగూడ ప్రైమ్ కేర్ ఆస్పత్రి షెల్టర్ రూమ్‌లో నర్సు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మృతురాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువతి(21)గా గుర్తించారు. ముఖం, కాళ్లపై తీవ్ర గాయా లతో నర్సు మృత దేహం పడి ఉంది. సమాచారం అందడంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. గత 8 నెలలుగా ప్రైమ్ కేర్ ఆస్పత్రిలో ఆ యువతి నర్సుగా పనిచేస్తోంది. (ఆదివారం) మధ్యాహ్నం డ్యూటీకి ఆమె రాకపోవడంతో అనుమానంతో గదిని ఆస్పత్రి సిబ్బంది పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు నిన్న (శనివారం) అర్ధరాత్రి హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు.

## హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం.

**హైదరాబాద్ :** నగరానికి మరో ప్రతిష్ఠాత్మక క్రీడా వేదిక అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. 2026 డిసెంబరులో ఈ స్టేడియానికి శంకుస్థాపన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతిపాదిత స్టేడియాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించడంతో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ప్రస్తుతం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉన్న నరేంద్ర మోదీ స్టేడియం 1.32 లక్షల ప్రేక్షకుల సీటింగ్ సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా గుర్తింపు పొందింది. దానికంటే ఎక్కువ సీటింగ్ సామర్థ్యంతో హైదరాబాద్ స్టేడియాన్ని రూపొందించే ప్రతిపాదన ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ప్రపంచ ప్రసిద్ధి చెందిన లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌తో పాటు ఆస్ట్రేలియాలోని ప్రముఖ క్రికెట్ స్టేడియాల తరహాలో ఆధునిక డిజైన్, ప్రేక్షకుల సౌకర్యాలు, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో ఈ వేదికను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. స్టేడియం కేవలం క్రికెట్ మ్యాచ్‌లకే పరిమితం కాకుండా అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లు, వినోద కార్యక్రమాలకు కూడా వేదికగా ఉండేలా




ప్రణాళిక రూపొందించనున్నట్లు సమాచారం. స్టేడియం నిర్మాణం, నిర్వహణకు భారత క్రికెట్ నియంత్రణ మండలి నిధులు సమకూర్చడం, అవసరమైన భూమిని తెలంగాణ ప్రభుత్వం కేటాయించడం వంటి అంశాలపై ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. స్టేడియం అభివృద్ధి, నిర్వహణలో బీసీసీఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త భాగస్వామ్యంపై చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం.ఫ్యూచర్ సిటీలోనే ఎందుకు..?భారత్ ఫ్యూచర్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనకు ప్రధాన కారణం కనెక్టివిటీ. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న మెట్రో రైలు విస్తరణతో ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. దీంతో దేశ, విదేశాల నుంచి వచ్చే క్రికెట్ అభిమానులకు ప్రయాణం సులభతరం కానుంది. ఫ్యూచర్ సిటీలో ప్రతిపాదిస్తున్న స్పోర్ట్స్ సిటీ, పర్యాటక అభివృద్ధి, నెట్-జీరో సిటీ లక్ష్యాలకు ఈ స్టేడియం కీలక భాగంగా మారే అవకాశం ఉంది. ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే హైదరాబాద్ అంతర్జాతీయ క్రికెట్ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించడంతో పాటు ప్రపంచ స్థాయి క్రీడా గమ్యస్థానంగా ఎదిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం తెలంగాణలో ఉప్పల్ స్టేడియం మాత్రమే అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో స్టేడియం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నగరం కీర్తి మరింత విశ్వవ్యాప్తం కానుంది.హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణంపై మీ అభిప్రాయం ఏమిటి? దయచేసి కామెంట్ బాక్స్‌లో మీ భావాలు పంచుకోండి.

# వైసీపీ మాజీ మంత్రిపై కేసు నమోదు



వైసీపీ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరా వుపై కేసు బలవంతంగా గృహ ప్రవేశాలు చేయించారని ఆరోపణ ధర్మానతో పాటు మరో ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు గృహనిర్మాణ శాఖ డీఈఈ ఫిర్యాదుతో పోలీసుల చర్యలు హుద్‌హుద్ బాధితుల ఇళ్ల పంపిణీలో వివాదం వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా గృహ ప్రవేశాలు చేయించారన్న ఆరోపణల నేపథ్యంలో శనివారం ఆయనతో పాటు మరో ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గృహనిర్మాణ శాఖ శ్రీకాకుళం డీఈఈ వి.వి. సత్యాజీ అందజేసిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరణం సురేశ్ వెల్లడించారు. గతంలో హుద్‌హుద్ తుపాను బాధితులైన మత్స్యకార కుటుంబాల కోసం ప్రభుత్వం గృహాలను నిర్మించింది. పంపిణీ సమయంలో కొంతమంది లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడంతో ఆయా ఇళ్లను ఖాళీగా ఉంచారు. ఈ నేపథ్యంలో తమకు ఆ ఇళ్లను కేటాయించాలని కోరుతూ వైసీపీకి చెందిన కొందరు మత్స్యకారులు గతంలో కలెక్టరుకు విన్నవించుకున్నారు. అయితే, గత మే 14వ తేదీన మాజీ మంత్రి ధర్మాన ప్రసా దరావు, జడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్యతో పాటు మరో ఆరుగురు మత్స్యకారులు నిబంధ నలకు విరుద్ధంగా ఆ ఇళ్లలోకి బలవంతంగా ప్రవేశించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఈఈ ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సురేశ్ వివరించారు. ఈ పరిణామం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది

# రిటైర్డ్ ఉద్యోగులకు ఏపీ హైకోర్టు ఊరట – జీపీఎఫ్ బకాయిలు చెల్లించాల్సిందేనని కీలక ఆదేశాలు

రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హౌసింగ్ బోర్డుల మధ్య ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన వివాదం ఇంకా పరిష్కారం కాలేదనే కారణంతో ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు నిలిపివేయడం సరికాదని ఏపీ హైకోర్టు తేల్చిచెప్పింది. ఉమ్మడి హౌసింగ్ బోర్డుకి చెందిన 96% ఆస్తులు తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్(టీఎస్‌హెచ్‌బీ) ఆధీనంలో ఉన్నందున పిటిషనర్లకు ఇవ్వాల్సిన విభజనకు పూర్వపు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బ్యాలెన్స్ బకాయిలను చెల్లించాల్సిన బాధ్యత టీఎస్‌హెచ్‌బీపైనే ఉందని స్పష్టం చేసింది. పిటిషనర్లకు రావాల్సిన జీపీఎఫ్ బకాయిలను వడ్డీతో ఎనిమిది వారాల్లో చెల్లించాలని టీఎస్‌హెచ్‌బీని ఆదేశించింది. ఎనిమిది వారాల్లో సొమ్ము చెల్లించకపోతే, పదవీ విరమణ తేదీ నుంచి ఇప్పటి వరకు సంవత్సరానికి 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. తమ ఆదేశాల మేరకు చేసే చెల్లింపులను రెండు రాష్ట్రాల హౌసింగ్ బోర్డుల మధ్య జరిగే ఆస్తులు, అప్పుల విభజన



సమయంలో సర్దుబాటు చేసుకోవచ్చని తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 47(4), 71 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య హౌసింగ్ బోర్డు ఆస్తులు–అప్పుల విభజనకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 'ప్రయోజనాలు నిలిపివేయడం సరికాదు' : రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల హౌసింగ్ బోర్డుల మధ్య ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన వివాదం ఇంకా పరిష్కారం కాలేదనే కారణంతో ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు నిలిపివేయడం సరికాదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగులకు అందించే పదవీ విరమణ ప్రయోజ నాలు దాతృత్వం, ఉదారత, ప్రభుత్వ దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కాదని తెలిపింది. ఏళ్ల తరబడి సేవలు అందించి ఉద్యోగులు సంపాదించుకున్న విలువైన హక్కు అని స్పష్టం చేసింది. సర్వీసు కాలంలో పొందిన వేతనం నుంచి క్రమం తప్పకుండా మినహాయించిన సొమ్మును పీఎఫ్‌లో జమ చేస్తారు. పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపులో జాప్యం జరిగితే వడ్డీతో సహా పొందే హక్కు ఉద్యోగికి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని హైకోర్టు గుర్తుచేసింది. ప్రస్తుత కేసులోని అంశాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయని, నాలుగు దశాబ్దాలకు పైగా సేవలు అందించి చాలా ఏళ్ల కిందట పదవీ విరమణ చేసిన పిటిషనర్లు తమ జీతాల నుంచి మినహాయించిన సొమ్మును రాబట్టుకునేందుకు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి కల్పించడం బాధాకరమని కోర్టు తెలిపింది. ఉద్యోగులకు చట్టబద్ధంగా దక్కాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను అనవసర జాప్యం లేకుండా అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సంస్థలపై ఉందని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చారు. ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు : ఉమ్మడి ఏపీ హౌసింగ్ బోర్డులో దాదాపు 32 నుంచి 35 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించి, విభజన అనంతరం ఏపీ హౌసింగ్ బోర్డుకి కేటాయించిన పలువురు ఉద్యోగులు 2018–2020 మధ్య కాలంలో పదవీ విరమణ చేశారు. వారికి రావాల్సిన పూర్తి జీపీఎఫ్ సొమ్ము అందకపోవడంతో 2021, 2022 సంవత్సరాల్లో హైకోర్టును ఆశ్రయించారు. వ్యాజ్యాలపై విచారణ పెండింగ్‌లో ఉండగా ఏపీహెచ్‌బీలో పనిచేసిన కాలానికి జీపీఎఫ్ సొమ్ము అందుకున్నారు.

# సెప్టెంబర్ 2న అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలు

గోదావరి జలాలు అనకాపల్లి జిల్లా పోలవరం కాలువ ద్వారా తరలింపునకు సర్వం సిద్ధమైంది. సెప్టెంబర్ 2న సీఎం చంద్రబాబు పాయకరావుపేట పర్యటనలో భాగంగా గోదావరి జలాలు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో జల హారతి కార్యక్రమానికి రానున్న ముఖ్యమంత్రి పర్యటనకు అనకాపల్లి జిల్లా అధికారులు పాయకరావుపేటలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా పాయరావుపేట మండలంలోని పీఎల్? పురం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. రైతులు, మహిళలు, కార్యకర్తలు కలిపి సుమారు 40 వేల మంది వరకు సభను వీక్షించేందుకు హాజరుకానున్నారు. ఇందుకుగానూ రవాణా శాఖ అధికారులు సుమారు 700 బస్సులను సిద్ధం చేస్తున్నారు. అందుకు అనుగుణంగా భారీ టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు హెలిపాడ్, వాహనాల పార్కింగ్‌కు, సభ వద్దకు నేరుగా చేరుకునే విధంగా మార్గాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను హోం మంత్రి అనిత, జిల్లా ఇన్?చార్జి మంత్రి



కొల్లు రవీంద్ర, కలెక్టర్ విజయకృష్ణన్ పర్యవేక్షిస్తున్నారు. పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమానికి సంబంధించి నక్కపల్లి మండలంలో నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 14న జలహారతి ఇవ్వాలని తొలుత భావించినా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పనుల్లో జాప్యం చోటుచేసుకోవడం సెప్టెంబరుకు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఆరో ప్యాకేజీలో భాగంగా పాయకరావుపేట నుంచి దార్లపూడి వరకు 24 కిలోమీటర్ల పరిధి ఉంది. ఇందులో నక్కపల్లి మండల ంలోనే సగానికిపైగా ఉండటం, చాలా మెరక గ్రామాల మీదుగా కాలువ తవ్వకం జరిగింది. పలు గ్రామాల వద్ద ప్రజల రాకపోకల నిమిత్తం వంతెనలు, పంట కాలువలు నిర్మించారు. జలహారతి తేదీ ప్రకటించినప్పటి నుంచి మిగిలిన పనులను అధికార యంత్రాంగం ఉరుకుల పరుగులతో చేయించింది. రమణయ్యపేట: ఈ గ్రామం మీదుగా రేబాక, రేవళ్ల, తిరుపతిపాలెం గ్రామాలకు జనం రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ ర.భ.శా. పరిధిలో రోడ్డును దాటాల్సి ఉంది. దీంతో ప్రత్యామ్నాయంగా భారీ పైపులతో పెద్ద వంతెన నిర్మించారు. దీన్ని కేవలం 3 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం. దీనిపై రాకపోకలు మొదలు పెట్టి, పాత రోడ్డును తవ్వేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. ముకుందరాజుపేట: ఇక్కడ ఓ వంతెనతోపాటు గెడ్డపై మినీ అక్విడక్టు తరహాలో భారీ మదుము నిర్మిస్తున్నారు. ఇందులో వంతెన నిర్మాణం పూర్తి కాగా రెయిలింగ్, అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది. గెడ్డపై కాలువ నిర్మాణం తుది దశకు చేరింది. గెడ్డ నీరు అడుగు భాగం నుంచి వెళ్లేలా, పైనుంచి పోలవరం నీరు వెళ్లనుంది. ముకుందరాజుపేట గ్రామానికి ఇరువైపులా ఇటు జి.జగన్నాథపురం, అటు గుల్లిపాడు మీదుగా రాకపోకలు సాగించడానికి వీలుగా రెండు వంతెనలుండటం విశేషం. సీతంపాలెం: ఈ గ్రామం నుంచి సీహెచ్‌బీ అగ్రహారం, వెదుళ్లపాలెం మీదుగా జాతీయ రహదారికి చేరుకోడానికి వీలుగా వంతెన అవసరమైంది. దీంతో అధికారులు 2 నెలల కిందట దీని నిర్మాణం మొదలు పెట్టి ప్రస్తుతం పూర్తి చేశారు. రెయిలింగ్, అప్రోచ్ రోడ్డు పని మిగిలి ఉంది. ఇటీవల కాలం వరకు దీనికి పక్కనే ఉన్న మట్టిరోడ్డుపై నుంచి స్థానికులు రాకపోకలు సాగించారు. ఈ క్రమంలో దీనికి ప్రత్యామ్నాయంగా కాంక్రీటు గెడ్డ మార్గంలో రాకపోకలకు ఏర్పాటు చేసి, మట్టి రోడ్డును తొలగించారు.

# అంబటి రాంబాబుకు ఫోన్ చేసిన జగన్.. ఆరోగ్య పరిస్థితిపై ఆరా



అపోలోలో చికిత్స పొందుతున్న అంబటి రాంబాబు గుండెకు రెండు స్టెంట్లు వేసినట్లు వెల్లడి ఫోన్‌లో పరామర్శించిన మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలో డిశ్చార్జ్ అవుతానని వెల్లడి రెండు రోజుల్లో సత్తెనపల్లి వస్తానని చెప్పిన అంబటి మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబును ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన అంబటి రాంబాబుకు వైద్యులు రెండు స్టెంట్లు అమర్చారు. ఈ నేపథ్యంలో జగన్ ఆయనకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనకు అందించిన చికిత్స వివరాలను అంబటి రాంబాబు జగన్‌కు వివరించారు. అనూహ్యంగా ఆసుపత్రికి రావాల్సి వచ్చిందని, వైద్య పరీక్షల అనంతరం రెండు స్టెంట్లు వేసినట్లు తెలిపారు. అపోలో వైద్యులు తనకు మెరుగైన చికిత్స అందించారని, ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన చెప్పారు. త్వరలోనే తాను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతానని జగన్‌కు వివరించారు. ప్రస్తుతం అంబటి రాంబాబును వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఒకటి రెండు రోజుల్లోనే సత్తెనపల్లికి వస్తానని అంబటి పేర్కొనడంతో, ఆయన ఆరోగ్యం వేగంగా కుదుటపడుతున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీ హయాంలో శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు



**విజయవాడ, ఆగస్టు 30 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను సాక్షాత్తు విజయసాయి రెడ్డి చెప్పారని అన్నారు. ఈరోజు (ఆదివారం) విజయవాడలో మీడియాతో బొండా ఉమా మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలో 2019 నుంచి 2024 వరకు బలవంతపు మతమార్పిడులు చేయించారని విజయసాయి రెడ్డి చెప్పారని అన్నారు. మేఘనను మతం మార్చుకోమని ఒత్తిడి చేశారు..మాజీ మంత్రి జోగి రమేశ్ కోడలు మేఘన కూడా తనను ఎలా మోసం చేశారో చెప్పారని బొండా ఉమా అన్నారు. పెళ్లి తర్వాత తనను మతం మార్చుకోమని ఒత్తిడి చేశారని మేఘన చెప్పారన్నారు. వైసీపీ హయాంలో రాముడి విగ్రహా తల నరికేశారని ధ్వజమెత్తారు. అంతర్వేదిలో రథం తగులబెట్టారని మండిపడ్డారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలను అపవిత్రం చేశారని ఆగ్రహించారు. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిని కల్తీ చేసి... కోట్ల రూపాయలు సంపాదించారని దుయ్యబట్టారు. శ్రీవారి హుండీలో కూడా డబ్బులు కొట్టేశారని ధ్వజమెత్తారు. శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు. 'వైసీపీ హయాంలో శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు. మీ హయాంలో జరిగిన నేరాలు, కుంభకోణాలు బయటకు వస్తుంటే మీరు భయపడిపోతున్నారు. మీ తప్పులను కోర్టులు, మీడియా బయటపెడుతుంటే మీరు ఆందోళన చెందుతున్నారు.

# ఉద్యోగ సంఘాల భవిష్యత్ కార్యాచరణ.. 5న తేల్చనున్న ఏపీ జేఏసీ

సెప్టెంబర్ 5న విజయవాడలో ఏపీ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం పీఆర్సీ, డీఏ బకాయిలు, భవిష్యత్ కార్యాచరణపై ప్రధానంగా చర్చ చర్చలు విఫలమైతేనే ఉద్యమం అంటున్న జేఏసీ నేతలు ప్రభుత్వం పలు హామీలు నెరవేర్చినా ఆర్థిక ప్రయో జనాలపై జాప్యం ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణ ఖరారు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ జేఏసీ) తన భవిష్యత్ కార్యా చరణపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 5వ తేదీన విజయవాడలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహిం చనున్నట్లు ప్రకటించింది. ఈ సమావేశంలో ప్రధానంగా పెండిం గ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏ బకాయిలు సహా ఇతర డిమాండ్లపై చర్చించి, తదుపరి కార్యాచరణను ఖరారు చేయనున్నారు. ఈ మేరకు ఏపీ జేఏసీ చైర్మన్ విద్యాసాగర్, సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలు, సంప్రదింపులకే తాము తొలి ప్రాధాన్యం ఇస్తామని, అవి విఫలమైతేనే ఉద్యమ కార్యాచరణ అనివార్యమని వారు స్పష్టం చేశారు. మంత్రుల బృందం ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం, ఉద్యోగుల మధ్య సానుకూల వాతావరణం నెలకొందని వారు పేర్కొన్నారు. అయితే, పీఆర్సీ, పెండింగ్ డీఏలు, ఇతర ఆర్థిక బకాయిల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే రూ.22 వేల కోట్ల బకాయిలు చెల్లించడం, ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు పంపిణీ చేయడం, 11 వేల మందికి ఓపీఎస్ వర్తింపజేయడం, 8 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం వంటి సానుకూల నిర్ణయాలు తీసుకుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయినప్పటికీ, కీలకమైన ఆర్థిక అంశాలపై ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన కొరవడిందని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు. సెప్టెంబర్ 5న జరిగే సమావేశంలో వీటిపైనే ప్రధానంగా చర్చించి, ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే తదుపరి ఉద్యమ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.



# విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి.

**విశాఖపట్నం:** వెయ్యి పడకలతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య రంగం మరో కీలక మైలురాయిని అందుకోబోతోంది. ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆసుపత్రి ఇప్పుడు విశాఖపట్నంలో తన శాఖను ఏర్పాటు చేయనుంది. ప్రజాప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ నగరంగా ఎదుగుతున్న విశాఖలో, ఈ ప్రపంచ స్థాయి వైద్య సంస్థ రాక ఆరోగ్య రంగానికి మరింత బలాన్ని చేకూర్చనుంది. నగరంలోని ఎండాడ ప్రాంతంలో నిర్మించనున్న ఈ ఆసుపత్రికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, రాష్ట్ర ప్రజలు ఇకపై అత్యున్నత వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది. భారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలువిశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి



పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు అందించనున్నారు. ప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళికవిశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. మొదటి దశలో టవర్–ఏ, టవర్–బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్–సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుంది. పరిశోధన, శిక్షణకు పెద్దపీట వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించను న్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు. వైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇం టెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కే ర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# తిరుపతిలో 12 ఏళ్ల బాలుడిని రక్షించిన పోలీసులు..



**తిరుపతి, ఆగస్టు 30:** నగరంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన 12 ఏళ్ల బాలుడిని ఈస్ట్ పోలీసులు సురక్షితంగా గుర్తించి రక్షించారు. మార్కాపురానికి చెందిన వెంకటనారాయణ కుమారుడు కిషోర్ ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బాలుడి ఆచూకీ కోసం పోలీసులు రంగంలోకి దిగి, అతడితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో బాలుడు తెలిపిన ఫోన్ నంబర్ ఆధారంగా పోలీసులు అతడి తల్లిదండ్రులను సంప్రదించి సమాచారం అందించారు. అనంతరం కిషోర్‌ను సురక్షితంగా పోలీసుల వద్దకు తీసుకువచ్చి, తల్లిదండ్రులకు అప్పగించే ముందు తండ్రీకొడుకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోవడానికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన పోలీసులు.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు, బాలుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం కిషోర్‌ను తండ్రి వెంకటనారాయణకు అప్పగించడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# నేపాల్ వరద విపత్తు- 108 మంది భారతీయులు సేఫ్- హెలికాప్టర్లతో రెస్క్యూ

**నేపాల్:** నేపాల్‌లో ముంచెత్తిన ఆకస్మిక వరదలు ఆ ప్రాంతాన్ని అతలాకుతలం చేశాయి. ఇప్పటికే 682 మంది మృతిచెందగా, 2400 మంది గల్లతయ్యారు. అయితే, సహాయ చర్యలు కోసం విదేశీ బృందాలు ఇప్పటికే నేపాల్?కు చేరుకుని సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయి. వరద బురద కారణంగా రోడ్లు దెబ్బతినడంతో కొన్ని చోట్ల హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, నేపాల్ ప్రభావిత ప్రాంతం నుంచి ఇప్పటివరకు 108 మంది భారతీయులను సురక్షితంగా కాపాడినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్? జైస్వాల్ ఎక్స్?లో పోస్టు చేశారు. 40 మంది భారతీయులతో సంప్రదింపులు జరిపామని రణధీర్? జైస్వాల్ పేర్కొన్నారు. సుమారు 900 మంది భారతీయులు చైనా నుంచి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నారని, బీజింగ్‌లో భారత రాయబార కార్యాలయం వారితో సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. అయితే, గల్లంతైన వారిలో ఇంకా 128 మంది భారతీయుల ఆచూకీ కనుగొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. నేపాల్‌కు బయలుదేరిన నాలుగో విమానంమరోవైపు, భారత్ నుంచి 11 టన్నుల సహాయక సామగ్రి ఉన్న నాలుగో విమానం నేపాల్?కు బయలుదేరిందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. "భారత వైమానిక దళానికి చెందిన జ-130జీ విమానం ద్వారా 11 టన్నుల సామగ్రి, డీఎన్ఏ ఫొరెన్సిక్ నిపుణలు, తాత్కాలిక వారధుల నిర్మాణ పరికరాలను నేపాల్‌కు బయలుదేరింది. అదనంగా, 230 అడుగుల సింగిల్ లేన్ మాడ్యులర్ స్టీల్ బ్రిడ్జికి అవసరమైన పరికరాలను తీసుకువెళ్తున్న 16 ట్రక్కులు నేపాల్‌కు చేరుకున్నాయి. మరో ఏడు బెయిలీ వంతెనల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను త్వరలో సరఫరా చేయనున్నారు. వాటిని ఏర్పాటు చేసే సాంకేతిక బృందాలు త్వరలో చేరుకుంటాయి. ఇప్పటివరకు, నిత్యావసర మందులు, పోర్టబుల్ జనరేటర్ సెట్లు, ఆహార ప్యాకెట్లు, నీటి శుద్ధి మాత్రలు, సాంకేతిక పరికరాలతో కూడిన మొత్తం 68.5 టన్నుల సహాయక సామగ్రిని కాఠ్మండుకు చేరుకుంది" అని జైశంకర్ ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు. రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేసిన ప్రధాని?ఇదిలా ఉండగా, నేపాల్‌లో భోటే కోశి నది వరదల అనంతరం పరిణామాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోందని ఆ దేశ ప్రధానమంత్రి బాలేంద్ర షా పేర్కొన్నారు. వరద బాధితులందరూ సురక్షితంగా పూర్తిగా పునరావాసం పొందే వరకు నేపాల్ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని, పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందని శనివారం ప్రకటించారు. రెస్క్యూ ఆపరేషన్? ముమ్మరంగా కొనసాగుతోందని చెప్పారు. గల్లంతైన వారిని గుర్తించే ప్రక్రియలో సహాయక బృందాలు, సాంకేతిక విభాగాలు, అంతర్జాతీయ బృందాలు నిమగ్నమై ఉన్నాయని తెలిపారు. నేపాల్? వరదల బీభత్సంకాగా, ఆకస్మిక వరదలు సృష్టించిన బీభత్సంతో నేపాల్, టిబెట్ సరిహద్దులు అల్లకల్లోలంగా మారాయి. ఎటు చూసినా కూలిన భవనాలు, బురద, మట్టి, చనిపోయిన జంతువులే కనిపిస్తున్నాయి. ఆసుపత్రుల దగ్గర జనం పడిగాపులు కాస్తున్నారు. గోడల మీద పోస్టర్లతో తమ వారి కోసం వెతుకుతున్నారు. విపత్తు జరిగి నాలుగు రోజులవుతున్నా ఇంకా 2,400 మంది ఎక్కడున్నారో తెలియడం లేదు. అటు టిబెట్‌లోనూ 550 మంది గల్లంతయ్యారు. రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో హెలికాప్టర్ల ద్వారానే బాధితులను తరలిస్తున్నారు. దాదాపు 16 వేల మంది భద్రతా, సైనిక సిబ్బంది రేయింబవళ్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని శ్రమిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న 4,400 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.



# ముస్లింలు దేశంలో ఉండకూడదు అనుకుంటే వారు హిందువులు కాదు




హిందూత్వ అంటే ముస్లింలను భారత్ నుంచి పంపేయడం కాదని, మతపరంగా విబేధాలున్నా మానవత్వం పరంగా ఏకత్వంతో ఉండటం అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆయన ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా న్యూయార్క్‌లో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ మాట్లాడారు. భారత్‌లో ముస్లింలకు చోటు లేదని హిందువులు అనుకుంటే వారు హిందువులు కాదని ఆయన అన్నారు. "హిందూ మతం ఏ మతంపైనా వివక్ష చూపదు. దేశంలో హిందువులకు చోటు లేదు అనుకునే హిందువులు.. అసలైన హిందువులు కాదు. మతపరమైన విబేధాలున్నా మానవత్వం పరంగా ఐక్యంగానే ఉంటాం. సంప్రదాయపరంగా చూసినా భారత్.. ప్రతి ఒక్కరికీ ఆశ్రయం ఇచ్చింది. ప్రపంచంలో ఎక్కడా సురక్షితం కాదు అనుకునేవారు ఇండి యాను సురక్షితమైన ప్రదేశంగా గుర్తించారు. ప్రపంచంలో మానవత్వం ఒక్కటే అనే జ్ఞానం ఆర్ఎస్ఎస్‌కు ఉంది. ఎన్ని వైవిధ్యాలు ఉన్నా మనమంతా ఒక్కటే అని చాటి చెప్పడం మా విధి. హిందూ దేశం కావాలని అడుగుతుంటారు కదా.. ముస్లింలను బయటకు పంపిస్తారా అని కొందరు ముస్లింలు అడుగుతుంటారు. అలాంటివాళ్లకు చెప్పేదొక్క టే అలా అనుకునే హిందువులె వరూ హిందు వులు కాదు. నేను, నాది అనుకున్నంత కాలం సమస్యకు పరిష్కారం దొరకదు. మేం, మనం అనుకున్న రోజే పరిష్కా లభిస్తుంది"మోహన్‌భగవత్ వ్యాఖ్యానించారు.

# కాబోయే ప్రధాని విజయ్ అంటూ జోరుగా ప్రచారం

తమిళ లో అధికారంలో ఉన్న 'తమిళగ వెట్రి కళగం, దాని మిత్రపక్షం కాంగ్రెస్ ధ్య రాజకీయ విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ని దేశానికి కాబోయే ప్రధానిగా కీర్తిస్తూ కొందరు టీవీకే నేతలుమద్దతుదారులు చేస్తున్న ప్రచారం కూటమిలో తీవ్ర కలకలం రేపుతున్నది. ఈ పరిణామంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విజయ్‌ని ప్రధానిగా ప్రొజెక్ట్ చేస్తూ సాగుతున్న ఈ ప్రచారం వెనుక పార్టీ నాయకత్వాన్ని ఆకట్టుకోవాలనుకునే కొందరు టీవీకే నేతల ప్రయత్నం ఉన్నప్పటికీ.. ఇది కూటమి జాతీయ రాజకీయ వైఖరిపై గందరగోళం సృష్టిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తొలుత అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు విజయ్‌పై ప్రశంసలకే పరిమితమయ్యారు. కానీ ఇప్పుడు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, ఉత్తర భారతదేశంలో ప్రచార వీడియోల రూపంలోకి విస్తరించింది. ఇది బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల ఓ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన సర్వే ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రధాని అభ్యర్థిగా ఎవరికి మద్దతిస్తారని అడిగిన ప్రశ్నకు.. రాహుల్ గాంధీ తర్వాత 9 శాతం మద్దతుతో విజయ్ మూడో స్థానంలో నిలిచారు.



# కర్మభూమికి విధేయంగా ఉంటూనే జన్మభూమిని మరిచిపోవద్దు

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్.. అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు కీలక సందేశం ఇచ్చారు. ప్రవాస భారతీయులు వారు నివసిస్తున్న, పనిచేస్తున్న దేశానికే (కర్మభూమి) సంపూర్ణ విధేయతతో ఉండాలని చెప్పారు. అయితే కర్మభూమికి విధేయంగా ఉంటూనే జన్మభూమిని కూడా గుర్తుంచుకోవాలని, మరిచిపోవద్దని న్యూయార్క్‌లోని ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగిన 'యూనివర్సల్ వన్‌నెస్ సెలబ్రేషన్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి భగవత్ మాట్లాడుతూ.. "మీరు అమెరికాలో ఉన్నారు. ఇక్కడే జీవిస్తున్నారు, ఇక్కడే సంపాదిస్తున్నారు. కాబట్టి మీరు అమెరికాకు నిజాయతీగా మెలగాలి" అని స్పష్టంచేశారు. అదే సమయంలో భారత్ వారి జన్మభూమి అని గుర్తుచేశారు. కర్మభూమిపట్ల తమ బాధ్యతలను నెరవేర్చిన తర్వాత, జన్మభూమి అయిన భారత్‌కు సేవ చేసేందుకు వారికి అవకాశం ఉందని, అది నిషిద్ధం కాదని చెప్పారు. ఈ విధంగా ప్రవాసులు తమ విధేయత, బాధ్యతలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతీయుల డీఎన్ఏలోనే ఉందని భగవత్ అన్నారు. అమెరికాను ప్రస్తావించినప్పుడు 'బహుళత్వం' అనే పదం వస్తుందని, అదే భారత్ గురించి మాట్లాడితే 'భిన్నత్వంలో ఏకత్వం' అనే మాట వినిపిస్తుందని చెప్పారు. ఈ ఏకత్వం, భిన్నత్వం రెండూ భారత ప్రజల రక్తంలోనే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. భిన్నత్వం కారణంగానే ఏకత్వం మరింత శోభాయమాన ంగా ఉంటుందని, కాబట్టి దానిని మనం ఉత్సవంలా జరుపుకోవాలని అన్నారు. స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉటంకిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ విధి అని తెలిపారు. తన ప్రసంగంలో భగవత్ పలు తాత్విక అంశాలను కూడా ప్రస్తావించారు. భౌతిక సుఖాలు తాత్కాలికమని, అవి శాశ్వతమైన సంతృప్తిని ఇవ్వలేవని అన్నారు. డోనట్స్ తినే ఉదాహరణను చెబుతూ.. ఒక దశలో ఎక్కువగా తిన్న తర్వాత వాటిపై ఆసక్తి పోతుందని, కానీ మళ్లీ కొంతకాలానికి తినాలనిపిస్తుందని వివరించారు. భౌతిక ఆనందం మితిమీరితే సంతృప్తినివ్వడంలో విఫలమవుతుందని చెప్పారు. దేహాలు, వస్త్రధారణ, పూజా విధానాలు వేరైనా మానవులంతా ఒకే ఆధ్యాత్మిక సూత్రంతో ముడిపడి ఉన్నారని అన్నారు. డబ్బు సంపాదన, భౌతిక విజయాలే జీవితంలో అంతిమ లక్ష్యాలు కాదని హితవు పలికారు. మనం ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఎంత పంచుతున్నామన్నదే ముఖ్యమని భగవత్ అన్నారు. భారతీయ తత్వశాస్త్రంలో భౌతిక విజయాన్ని తిరస్కరించలేదని, పురుషార్థాలలో అర్థ, కామాలకు ప్రాధాన్యత ఉందని, అయితే వాటితోపాటు ఉన్నత లక్ష్యాలను కూడా సాధించాలని సూచించారు. వ్యక్తి, సమాజం, పర్యావరణం మధ్య సమతుల్యత అవసరమని, అన్నీ కలిసి అభివృద్ధి చెందినప్పుడే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని చెప్పారు.



# దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయ్

దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మిషన్ శక్తిశాట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఆశావహ బాలికలను భారత్ ఏకం చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రక కార్యక్రమం 108 దేశాలకు చెందిన 12,000 మంది విద్యార్థినులకు ఉపగ్రహ సాంకేతికతలో నైపుణ్యం సాధించడానికి, అంతరిక్ష ఆవిష్కరణలలో కొత్త సరిహద్దులను ఆవిష్కరించడానికి అవకాశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 137వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు."చిన్న, వీధి వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తీసుకొచ్చిన 'పీఎం స్వనిధి' పథకం లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారు. అంటే దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ పథకం ద్వారా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. అందుకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన బబితా శర్మ చక్కని ఉదాహరణ. బబిత గతంలో పూజా సామాగ్రిని విక్రయించే ఒక చిన్న స్టాల్‌ను ఏర్పాటు చేశారు. పీఎం స్వనిధి పథకం ద్వారా ఆమెకు ఆర్థిక సహాయం లభించింది."వికసిత్ భారత్ లక్ష్యం సాకారమయ్యేందుకు దేశానికి డ్రగ్స్ పీడ వదిలిపోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. మన్ కీ బాత్ రేడియో కార్యక్రమం 137వ ఎపిసోడ్‌లో నేడు ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశ భవితను కాపాడుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇటీవల ప్రారంభమైన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమం' విజయవంతంగా సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారీ సంఖ్యలో యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటోందని చెప్పారు. మాద కద్రవ్యాలకు వ్యతిరేకంగా కంటెంట్ క్రియేటర్లు తమ తమ భాషల్లో ప్రచారం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ వ్యసనం కుటుంబా లను, సమాజాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు యువత ఎందుకు దూరంగా ఉండాలో విశదీకరించాలని కంటెంట్ క్రియేటర్లకు సూచించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న వారిని, ఈ వ్యసనానికి బానిసలైన వారికి సాయం చేసే వారిని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంలో ఈ సంవత్సరం భారతీయులందరికీ ఎంతో ప్రత్యేకమైనదని కూడా ప్రధాని చెప్పారు. సూర్యపథ్ తిరంగా కార్యక్రమం ద్వారా ఈ ఏడాది మువ్వన్నెల జెండా యావత్ ప్రపంచాన్ని చుట్టొచ్చిందని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన పీఎం స్వనిధి యోజన గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 35 లక్షల మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించగలిగారని అన్నారు. పరిశరాల పరిశుభ్రతపై నిరంతరం దృష్టి పెట్టాలని కూడా పిలుపునిచ్చారు. స్థానిక ఉత్పత్తులకు భారతీయులు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.



# స్విట్జర్లాండ్ రేవ్ పార్టీలో కాల్పులు.. ఒకరు మృతి.. ఐదుగురికి గాయాలు



**స్విట్జర్లాండ్:** స్విట్జర్లాండ్లో దారుణం జరిగింది. ఒక రేవ్ పార్టీపై కాల్పులు జరపడంతో ఒకరు మరణించారు. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటన నార్తర్న్ స్విట్జర్లాండ్‌లోని అరావు ప్రాంతంలో ఆదివారం వేకువఝాము న 3.00 గంటల సమయంలో జరిగింది. ఘటన జరిగిన ప్రదేశం స్విట్జర్లాండ్ రాజధాని జ్యురిచ్‌కు 46 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆరావు ప్రాంతంలోని ఒక రేస్ కోర్సులో అరావు రేవ్ వాల్యూమ్ 7 పేరుతో ఒక స్విట్జర్లాండ్ ఈవెంట్ కంపెనీ రేవ్ పార్టీ ఏర్పాటు చేసింది. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం వేకువఝాము వరకు ఈ ఈవెంట్ జరిగింది. దీనికి దాదాపు 3,500 మంది వరకు హాజరయ్యారు. అయితే, ఒక గుర్తు తెలియన వ్యక్తి వేకువఝామున ఈవెంట్‌లో పాల్గొన్న వ్యక్తులపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడే మరణించాడు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అలాగే, ఇంకా ఎవరైనా గాయపడ్డారా అనే సమాచారం కూడా తెలియాల్సి ఉంది. కాల్పులు అనంతరం నిందితుడు అక్కడినుంచి పారిపోయాడు. ఈ ఘటనపై సమాచారం అందడంతో అర్గౌ క్యాంటోనల్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆధారాల సేకరణ, గాలింపు చర్యలు పూర్తయ్యే వరకు స్థానికులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కాల్పుల ఘటనకు గల కారణాలు కూడా తెలియదని పోలీసులు వివరించారు. నిందితుడిని అరెస్టు చేసిన అనంతరమే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. మరోవైపు స్విట్జర్లాండ్‌లో ఇటీవల గన్ కల్చర్ పెరిగిపోయింది. ఎక్కువ మంది పౌరులు గన్ కలిగి ఉండటం వల్ల దాడులు కూడా పెరిగిపోయాయి. దీనిపై ప్రజల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో గన్ వాడే విషయంలో నిబంధనలు కఠినతరం చేయాలని స్విట్జర్లాండ్ ప్రభుత్వం భావిస్తోంది.

# హెచ్-1బీ వీసాదారులపై మరో పిడుగు.

**వాషింగ్టన్:** హెచ్-1బీ కార్మికులపై ట్రంప్ ప్రభుత్వం మరో పిడుగు వేసింది. ఉద్యోగాలు కోల్పోయిన తర్వాత హెచ్-1బీ కార్మికులకు లభించే 60 రోజుల గడువును తొలగించేందుకు ట్రంప్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కీలక నియంత్రణ సమీక్షలో వైట్‌హౌస్ ఆమోదించింది. దీంతో ఈ విధానం అమలుకు మరింత చేరువైంది. బ్లూమ్‌బర్గ్ లా ప్రకారం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రతిపాదనకు ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ (ఓఐఆర్ఏ) గురువారం ఆమోదం తెలిపింది. దీనిని అమలు చేసేందుకు త్వరలోనే బహిరంగంగా ప్రకటన విడుదల కావచ్చునని తెలిపింది. 2017లో ప్రవేశపెట్టిన నిబంధనల ప్రకారం హెచ్-1బీ ప్రత్యేక వృత్తి కార్మికులు ఒకవేళ ఉద్యోగం కోల్పోతే వారు 60 రోజులపాటు లేదా అధికారిక చెల్లుబాటు కాలంవరకు అమెరికాలో ఉండవచ్చు. ఆ వ్యవధిలో వారు కొత్త ఉద్యోగాన్ని వెతుక్కోవడమో లేదా అధికారికంగా దేశంలో కొనసాగడానికి ఉన్న ఇతర అవకాశాలను వెతుక్కోవడమో చేసేవారు. అయితే ఈ ప్రతిపాదిత కొత్త నిబంధన ఇప్పుడా 60 రోజుల వెసులుబాటును తొలగిస్తుంది.

# వరదల నుంచి 1,643 మంది పిల్లల్ని కాపాడిన నేపాల్ ప్రిన్సిపాల్

**నేపాల్:** ఆకస్మిక వరదల నుంచి 1,643 మంది పిల్లల్ని కాపాడారు ఒక స్కూల్ టీచర్ కం ప్రిన్సిపాల్. ఆయన సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే అంతమంది ప్రాణాలతో బయటపడగలిగారు. లేకుంటే.. ఆ వరదల్లో పిల్లలు, స్టాఫ్ అంతా కొట్టుకుపోయేవారు. ఇంతమంది ప్రాణాల్ని కాపాడిన ఆ ప్రిన్సిపాల్ సమయస్ఫూర్తిని ఇప్పుడు అందరూ ప్రశంసిస్తున్నారు. నేపాల్‌లో గత బుధవారం ఆకస్మిక వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో అనేక ఊళ్లు కొట్టుకుపోయాయి. వందలాది మంది మరణించారు. రెండు వేల మందికిపైగా గల్లంతయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక ప్రిన్సిపాల్ వరద హెచ్చరికను ముందుగా గుర్తించి, పిల్లల్ని రక్షించాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. నేపాల్ త్రిశూలి వ్యాలీలోని త్రిశూలి సెకండరీ స్కూల్‌లో రాజేంద్ర దవాది ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నాడు. ఆయన ఇంగ్లీష్ టీచర్ కూడా. మూడంతస్తుల ఈ స్కూల్‌లో 1,643 మంది పిల్లలున్నారు. బుధవారం వరద వచ్చిన సమయంలో ఆయన స్కూల్‌లోనే ఉన్నారు. ఈ ప్రాంతాన్ని వరద ముంచెత్తడానికి కొన్ని నిమిషాల ముందు.. ఉదయం 9.20 గంటల సమయంలో రాజేంద్రకు తన స్నేహితుడి నుంచి వరద గురించి వార్నింగ్ కాల్ వచ్చింది. అయితే, తమ స్కూల్ చాలా ఎత్తులో ఉందని, వరద వచ్చే అవకాశం లేదని ఆయన అంచనాకు వచ్చారు. పైగా బిల్డింగ్ కూడా చాలా బలంగా ఉందని నమ్మాడు. కానీ, అప్పుడే గ్రామంలోని మరో వ్యక్తి వచ్చి.. చుట్టూ వరద ముంచెత్తుతోందని, నీటి ప్రవాహం పెరుగుతోందని చెప్పాడు. వెంటనే అప్రమత్తమైన రాజేంద్ర స్కూల్ అలారం మోగించాడు. పిల్లలందరినీ క్లాస్ రూంలలోంచి పంపించమని టీచర్లకు చెప్పాడు. ఇదే సమయంలో స్కూల్ బస్సు డ్రైవర్లను కూడా పిలిచాడు. బస్సులు తీసుకు రమ్మన్నాడు. కానీ, వరద కారణంగా బస్సులు రాలేకపోయాయి. వెంటనే విద్యార్థులందరినీ పక్కనే ఉన్న కొండపైకి ఎక్కమని చెప్పాడు. అక్కడి ఒక బోధి చెట్టు కింద అందరూ సురక్షితంగా తలదాచుకున్నారు.



## అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!





తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## యువత నుంచి రాజకీయ నేతలు ఇష్టపడే “లినెన్ ఫ్యాషన్” - ఒరిజినల్ ఎలా గుర్తుపట్టాలో తెలుసుకోండి!



లినెన్ (నార) దుస్తులు నయా ట్రెండ్?గా మారాయి. మధ్య వయస్కులు, రాజకీయ నాయకులు మాత్రమే కాదు, యువతా వీటి వైపు మొగ్గుచూపుతున్నారు. హుందాతో కూడిన లుక్, సౌకర్యం కోసం వీటికి జై కొడుతున్నారు. చాలామంది క్యాజువల్?గానే కాకుండా ఆఫీస్ వేర్?గా, పార్టీ వేర్?గానూ వాడుతున్నారు. ఇలాంటి దుస్తులు ధరిస్తే శరీరానికి బాగా తగులుతుంది. చెమట కూడా పట్టదు. ఏడాది పొడవునా ఉక్కపోత, వేడి వాతవరణం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వీటి వాడకం బాగా పెరుగుతోంది. ఒకప్పుడు రాజకీయ నాయకులు అంటే ఖద్దరు దుస్తులు మాత్రమే ధరించేవారు. వారు ఇప్పుడు లినెన్?లోకి మారారు.ప్యూర్ లినెన్ : 100% లినెన్?తోనే తయారు చేస్తారు. ధర, నాణ్యత రెండూ ఎక్కువే. త్వరగా ముడతలు పడుతుంది. మెయింటెనెన్స్ ఎక్కువ. ఒకసారికి మించి వేయలేము.కాటన్ బ్లెండ్ : కాటన్, లినెన్ కలిపి తయారు చేస్తారు. ప్యూర్ లినెన్ కంటే మెత్తగా ఉంటాయి. అంతగా ముడతలు పడవు. ధర కాస్త అందుబాటులో ఉంటుంది.సిల్క్ బ్లెండ్ : లినెన్?కు సిల్క్ కలపటం వల్ల వస్త్రానికి ఒక రకమైన మెరుపు వస్తుంది. ఇంట్లో శుభకార్యాలు, పెళ్లిళ్లు, పండగలు లాంటి సందర్భాల్లో ధరించటానికి ఈ దుస్తులు అనువుగా ఉంటాయి. అయితే, ధర చాలా ఎక్కువవిస్కోస్ బ్లెండ్ : ఈ దుస్తులు శరీరానికి అతుక్కుపోయేలా సాఫ్ట్?గా ఉంటాయి. వెస్ట్రన్ డ్రస్సులకు ఇది బాగుంటుంది.తక్కువ బడ్జెట్?లో, ముడతలు ఎక్కువగా పడకూడదనుకుంటే కాటన్ 60 శాతం, లినెన్ 40 శాతం లేదా రెండూ 50 శాతం చొప్పున ఉన్నవి కొనుక్కోవటం మంచిది.ఎలా గుర్తుపట్టాలి? : చేత్తో గట్టిగా నలిపితే వెంటనే ముడతలు పడతాయి. అలా కాకపోతే అది ప్యూర్ లినెన్ కాదని అర్థం. అంతేకాదు, ఈ దుస్తుల్లో అక్కడక్కడ దారాలు కాస్తా లావుగా, అసమానంగా కనిపిస్తాయి. వాటిని స్లబ్స్ అంటారు. ఇది లినెన్ సహజ సిద్ధమైన అందం.గ్లోయింగ్ స్కిన్? కావాలా? - ఈ ఫేస్ ప్యాక్స్ ట్రై చేస్తే బెటర్

అంటున్న నిపుణు లుఅందుబాటు ధరల్లోనే :40-60 శాతం వరకూ కాటన్ లేదా విస్కోస్?తో బ్లెండ్ చేసిన లినెన్ షర్టులు, కుర్తాలు, ప్యాంట్లు, షార్టులు రూ. 600-రూ.1500 లోపు లభిస్తున్నాయి.

100 శాతం ప్యూర్ లినెన్?తో తయారైన దుస్తులు రూ.1500 -రూ. 4500 లోపు లభిస్తున్నాయి. ప్రొఫెషనల్స్, బ్రాండ్ క్వాలిటీ కోరుకునే వారు వీటి వైపు మొగ్గు చూపుతున్నారు.ఐరిష్/బెల్జియన్ లినెన్ (ఇంపోర్టెడ్ లినెన్?తో) తయారయ్యే ప్రీమియం సూట్లు, డిజైనర్ దుస్తుల ధరల రూ. 5 వేలు లేదా ఆ పైన ఉంటున్నాయి

## కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?



: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

**దక్షిణ కాశీ ఈ క్షేత్రం**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

**మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం**

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

‘కోన’ కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి ‘కోన’ ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్న్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

**పూజోత్సవాలు**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

పరమ పవిత్రం కోనేటి స్నానం

కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**కోటి జన్మల పుణ్యఫలం**

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

ాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి ‘కోన’ ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.కోన’ కు చేరుకున్న మునీశ్వరులుకాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి ‘కోన’ ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్న్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**శివ సాక్షాఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు గమనించాలి. దీన్ని ఎంతవరకు్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

## మీరు భోజనానికి ఏ ‘పాత్రలు’ వాడుతున్నారు? - వీటిల్లో తినడం మంచిదికాదట!



ఆధునిక జీవితంలో ప్లాస్టిక్, ఫైబర్, సిరామిక్ ప్లేట్లలో భోజనం చేయడం అలవాటుగా మారిపోయింది. వంటకాలు రుచిగా ఉన్నాయా? ఆరోగ్యకరమైనవి తింటున్నామా? అనే దానిపై పెట్టే శ్రద్ధ, ఏ పాత్రలో తింటున్నాం అనే దానిపై పెట్టడం లేదు. కానీ, పూర్వీకులు వండిన ఆహారానికే కాదు, వడ్డించే పాత్రలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు. ఒక్కో లోహానికి ఒక్కో ప్రత్యేక గుణం ఉంటుందని, ఆయా పాత్రల్లో భోజనం చేస్తే శరీరంలోని ముఖ్య దేహ గుణాలు సమతుల్యమవుతాయని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది. ఇత్తడి, కంచు నుంచి మొదలుకొని పచ్చని విస్తరాకుల వరకు, ఏ పాత్రలో భోజనం చేస్తే ఆరోగ్యానికి ఎంత మేలు జరుగుతుందో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వీసీ రాణి సదాశివమూర్తి ఇలా వివరిస్తున్నారు.బంగారు పాత్రలు : బంగారు పాత్రల్లో ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలోని ముఖ్య దేహ గుణాలు (వాత, పిత్త, కఫ) అదుపులో ఉంటాయి. మెదడుకు సంబ ధించిన సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. సంపూర్ణ ఆరోగ్యాన్ని, స్థిరత్వాన్ని ఇస్తుందని చెబుతున్నారు.వెండి పాత్రలు : వెండి కంచంలో తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. శరీరంలోని అధిక వేడిని ఇది లాగేసుకుంటు ంది. కఫ, వాత గుణాలను సమతుల్యంగా ఉంచుతుంది.కంచు పాత్రలు : కంచు పాత్రల్లో భోజనం చేయడం జ్ఞాపకశక్తికి ఎంతో మంచిది. ఇది ఆహారానికి రుచిని అద్దడంతో పాటు శరీరంలో రక్త ప్రసరణను, ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది.ఇత్తడి పాత్రలు : ఈ పాత్రల్లో భోజనం చేయడం వల్ల వాత గుణం, శరీరంలో వేడి కాస్త పెరుగుతాయి. ఇది ఉదరంలోని క్రిములను, కఫాన్ని నాశనం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

ఇనుము, ఉక్కు పాత్రలు : వీటిలో ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుంది. శరీరంలో వాపులు, తెల్ల మచ్చలు, కామెర్లు వంటి వ్యాధుల నివారణకు దోహదపడుతుంది. ఆకులు/విస్తరాకులు : అరటి లేదా ఇతర విస్తరాకుల్లో భోజనం చేయడం అత్యుత్తమ సహజ పద్ధతి. ఇది ఆహారానికి రుచిని, తినాలనే కోరికను పెంచుతుంది. అన్నిటి కంటే ముఖ్యంగా ఆహారంలోని విషతుల్యాలను, మలినాలను లాగేసుకుంటుందని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.రొమ్ము క్యాన్సర్ ముప్పు ను తగ్గించే సూపర్ ఫుడ్స్ - ఆహారంలో వీటిని చేర్చుకుంటే మేలంటున్న నిపుణులు!ఈ పాత్రలు వద్దట! :రాతి, మట్టి పాత్రలు : భోజనం చేయడానికి రాతి, మట్టి పాత్రలు వాడటం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదని ఆయుర్వేదం సూచిస్తోంది.చెక్క పాత్రలు : ఈ పాత్రల్లో తింటే ఆహారం రుచిగా అనిపించినప్పటికీ, శరీరంలో కఫాన్ని వృద్ధి చేస్తాయి.దేహ తత్వాలు! :వాతం : రక్త ప్రసరణ, శ్వాసక్రియ, నరాల ప్రసారాలు, నాడీ వ్యవస్థ కదలికలను నియంత్రిస్తుంది.పిత్తం : జీర్ణక్రియ, ఆహారాన్ని శక్తిగా మార్చడం (మెటబాలిజం), శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీక రించడం దీని బాధ్యత.కఫం : శరీరానికి బలాన్ని, స్థిరత్వాన్ని ఇవ్వడం, కీళ్లకు తేమను అందించడం రోగనిరోధక శక్తిని పెంచడం. తాగునీటికి ఏది మేలు? : నీరు తాగడానికి పైన పేర్కొన్న లోహ పాత్రలన్నీ మంచివే. అవి అందుబాటులో లేనప్పుడు మట్టి కుండలు అత్యుత్తమం. ఇక స్ఫటికం, గాజు, వైఢూర్యం లాంటి వాటితో చేసిన పాత్రలు చలవ చేసే గుణాన్ని కలిగి ఉంటాయి. : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# జ్ఞాపకశక్తి ఏకాగ్రత సమస్యలు తరచూ వస్తున్నాయా

## అయితే దానర్థం ఏమిటి తగ్గాలంటే ఏం చేయాలి

తరచూ పేర్లు మర్చిపోవడం, మాట్లాడుతున్నపుడు విషయాన్ని మరిచిపోవడం, ఏకాగ్రత కుదరకపోవడం వంటి సమస్యలు కనిపిస్తే చాలామందికి వెంటనే డిమెన్షియా గురించి ఆందోళన కలుగుతుంది. అయితే ప్రతి జ్ఞాపకశక్తి సమస్య డిమెన్షియా కారణంగా వస్తుందని భావించాల్సిన అవసరం లేదు. డిప్రెషన్, దీర్ఘకాలిక ఒత్తిడి, నిద్రలేమి వంటి కొన్ని పరిస్థితులు కూడా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా సామర్థ్యంపై ప్రభావం చూపిస్తాయి. గతంలో ఇలాంటి లక్షణాలను సూడోడిమెన్షియా అని పిలిచేవారు. అయితే దీన్ని వైద్యపరంగా ప్రత్యేకమైన నిర్ధారణగా పరిగణించరు. అయినప్పటికీ సూడో డిమెన్షియా అనే పదంతో చెప్పే లక్షణాలు కల్పితమైనవి కావు. డిప్రెషన్ కారణంగా మెదడులోని కొన్ని జ్ఞాన సంబంధిత సామర్థ్యాలు ప్రభావితమవుతాయి. ముఖ్యంగా ఏకాగ్రత, సమాచారాన్ని వేగంగా ప్రాసెస్ చేయడం, జ్ఞాపకశక్తి, పనులను ప్రణాళిక చేసుకోవడం, ప్రాధాన్యతలను నిర్ణయించడం, ఒక పనిని ప్రారంభించి పూర్తి చేయడం వంటి ఎగ్జిక్యూటివ్ ఫంక్షన్లపై ప్రభావం పడుతుంది. ఏకాగ్రత సరిగా లేకపోతే కొత్త సమాచారాన్ని మెదడు సరిగ్గా నమోదు చేసుకోలేదు. దాంతో ఆ సమాచారాన్ని తర్వాత గుర్తు తెచ్చుకోవడం కూడా కష్టమవుతుంది.



**తక్షణమే కనిపించవు..**

డిప్రెషన్‌కు సంబంధించిన జ్ఞానపరమైన సమస్యలు సాధారణంగా కొన్ని వారాలు లేదా నెలల వ్యవధిలో కనిపిస్తాయి. సమస్యను ఎదుర్కొంటున్న వ్యక్తులు తమలో జ్ఞాపకశక్తి తగ్గుతోందని స్వయంగా గుర్తించి ఆందోళన చెందడం తరచూ కనిపిస్తుంది. పరీక్షల సమయంలో కూడా వారు తమ పనితీరు గురించి బాధపడుతుంటారు. కొన్నిసార్లు సమాధానం చెప్పగల సామర్థ్యం ఉన్నప్పటికీ నాకు తెలియదు అని చెప్పే అవకాశం ఉంటుంది. వారి పనితీరులో హెచ్చుతగ్గులు కూడా కనిపిస్తాయి. అయితే అల్జీమర్స్ వంటి న్యూరో డీజెనరేటివ్ డిమెన్షియా సాధారణంగా నెమ్మదిగా, క్రమంగా అభివృద్ధి చెందుతుంది. ప్రారంభ దశలో కొత్త విషయాలను నేర్చుకోవడం, వాటిని గుర్తుంచుకోవడం వంటి సామర్థ్యాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి. కాలక్రమేణా ఈ సమస్యలు మరింత స్పష్టంగా, నిరంతరంగా కనిపిస్తాయి.

**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..**

వ్యక్తిలో కనిపించే మానసిక లక్షణాలు కూడా కారణాన్ని గుర్తించడంలో వైద్యులకు కొన్ని ఆధారాలను అందిస్తాయి. ఎప్పుడూ బాధగా ఉండటం, జీవితంపై ఆసక్తి తగ్గిపోవడం, తీవ్రమైన అలసట, అపరాధ భావన, ఇతరులకు దూరంగా ఉండటం, నిద్ర లేదా ఆహారపు అలవాట్లలో మార్పులు వంటివి డిప్రెషన్‌కు సంబంధించిన ముఖ్యమైన హెచ్చరిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. అయితే డిప్రెషన్, డిమెన్షియా మధ్య తేడా ప్రతిసారీ స్పష్టంగా ఉండదు. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్ న్యూరోడీజెనరేటివ్ సమస్యతోపాటు ఉంటుంది. మరికొన్ని సందర్భాల్లో అలాంటి వ్యాధి బయటపడకముందే డిప్రెషన్ లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. అందువల్ల సూడోడిమెన్షియాగా భావించి జ్ఞాపకశక్తి సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని అనుకోవడం సరైనది కాదు. జ్ఞాపకశక్తి లేదా ఇతర జ్ఞానపరమైన సమస్యలతో వైద్యుడిని సంప్రదించినప్పుడు ముందుగా వ్యక్తి ఆరోగ్య చరిత్రను వివరంగా పరిశీలిస్తారు. సమస్య ఎప్పుడు ప్రారంభమైంది, ఎంత వేగంగా మారుతోంది, ఎలాంటి మందులు వాడుతున్నారు, నిద్ర ఎలా ఉంది, మానసిక స్థితి ఎలా ఉంది, రోజువారీ పనులు చేయడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా వంటి అంశాలను తెలుసుకుంటారు. కుటుంబ సభ్యులు గమనించిన మార్పులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

**చికిత్స అవసరం..**

అవసరాన్ని బట్టి జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భాష, సమాచారాన్ని ప్రాసెస్ చేసే సామర్థ్యం, పనులను నిర్వహించే సామర్థ్యం వంటి అంశాలను అంచనా వేసేందుకు కాగ్నిటివ్ స్క్రీనింగ్ లేదా న్యూరో సైకాలజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇతర కారణాలను గుర్తించేందుకు రక్త పరీక్షలు, అవసరమైతే మెదడుకు సంబంధించిన ఇమేజింగ్ పరీక్షలను కూడా సూచిస్తారు. జ్ఞాపకశక్తిలో మార్పులు కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. అదే సమయంలో ప్రతి మర్చిపోవడాన్నీ డిమెన్షియాగా భావించి భయపడాల్సిన అవసరం కూడా లేదు. డిప్రెషన్‌కు సరైన చికిత్స అందించడం, నిద్రను మెరుగుపరచడం, మెదడు పనితీరును ప్రభావితం చేసే మందులను వైద్యుల సలహాతో పునఃపరిశీలించడం వంటి చర్యలతో కొన్ని సందర్భాల్లో పరిస్థితి మెరుగుపడుతుంది. అయితే జ్ఞాపకశక్తి లేదా ఆలోచనా సామర్థ్యంలో నిరంతరం క్షీణత కనిపిస్తే దానిని కేవలం ఒత్తిడి లేదా వయసు కారణంగా కొట్టిపారేయకూడదు. వ్యక్తి రోజువారీ పనులు చేయడంలో, సంభాషణల్లో పాల్గొనడంలో, సాధారణ అలవాట్లు కొనసాగించడంలో ఎదుర్కొంటున్న మార్పులను కుటుంబ సభ్యులు గమనించడం చాలా ముఖ్యం. పూర్తి వైద్యపరమైన అంచనా ద్వారా ఈ జ్ఞానపరమైన మార్పులు చికిత్సతో మెరుగుపడే పరిస్థితి కారణంగా వచ్చాయా, లేక భవిష్యత్తులో నిరంతర పర్యవేక్షణ అవసరమయ్యే సమస్యకు సంకేతాలా అనేది తెలుసుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ప్రపంచాన్ని మళ్లీ వణికిస్తున్న మీజిల్స్ టీకాలే రక్షణ

ఈ ఏడాదిలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.1 కోట్ల మంది మీజిల్స్ వైరస్ బారినపడే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేస్తోంది. ఆఫ్రికా, ఆసియా దేశాల్లో కేసులు ఎక్కువగా నమోదయ్యే అవకాశమున్నప్పటికీ, అమెరికా ఖండం, యూరప్‌లోనూ వ్యాధి వ్యాప్తి కొనసాగుతోంది. మీజిల్స్‌కు ప్రత్యేక చికిత్స లేకపోయినా, టీకాలు సురక్షితంగా, సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. టీకాలు తీసుకోని వారికి వినికిడి, చూపు కోల్పోవడం, చివరకు మరణం వంటి తీవ్ర సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. పోషకాహార లోపం, వైద్య సదుపాయాల కొరత ఉన్న ప్రాంతాల్లో ముప్పు మరింత ఎక్కువగా ఉంటుంది.



**95 శాతానికి టీకా వేయాలి..**

మీజిల్స్ అత్యంత వేగంగా వ్యాపించే అంటు వ్యాధుల్లో ఒకటి. ఒక సమాజాన్ని రక్షించాలంటే టీకా కవరేజీ 95 శాతానికి పైగా ఉండాలి. దీనినే సామూహిక రోగనిరోధకత అంటారు. ఒక డోస్‌తో చాలామందికి రక్షణ లభించినా, మెరుగైన రక్షణ కోసం రెండు డోసులు అవసరం. అధిక ఆదాయ దేశాల్లో పరిస్థితి మెరుగ్గా ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో కవరేజీ 95 శాతం కంటే తక్కువగా ఉంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కరోనా మహమ్మారి సమయంలో టీకా సరఫరా వ్యవస్థలు దెబ్బతినడంతో లక్షలాది మంది పిల్లలు ఒక్క డోస్ కూడా పొందని జీరో-డోస్ చిల్డ్రన్ గా మిగిలిపోయారు. యుద్ధాలు, రాజకీయ అస్థిరత, శరణార్థుల సంఖ్య పెరగడం, టీకాల కొరత మీజిల్స్ వ్యాప్తిని మరింత తీవ్రం చేస్తున్నాయి. బురుండి, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సోమాలియా, సూడాన్, యెమెన్ వంటి దేశాల్లో వ్యాప్తి నమోదైంది. బంగ్లాదేశ్‌లో ఈ ఏడాది భారీగా కేసులు నమోదవడంతో పాటు 900 మందికి పైగా మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

**రాజకీయ అస్థిరతలే కారణం..**

రాజకీయ అస్థిరత కారణంగా టీకాల కొనుగోలు, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం పరిస్థితిని మరింత దిగజార్చింది. గావి వంటి అంతర్జాతీయ సంస్థలకు నిధులు తగ్గితే తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాలకు టీకాలు అందించడం మరింత కష్టమయ్యే అవకాశం ఉంది. అమెరికా ఖండంలోనూ పరిస్థితి తీవ్రంగా మారింది. ఒకప్పుడు మీజిల్స్ రహిత ప్రాంతంగా గుర్తింపు పొందిన అమెరికా ఖండం ఇప్పుడు మళ్లీ వ్యాప్తిని ఎదుర్కొంటోంది. కెనడా తన మీజిల్స్ నిర్మూలన హోదాను కోల్పోగా, మెక్సికో, అమెరికా కూడా అదే పరిస్థితికి చేరువయ్యాయి. గ్వాటెమాలాలో ఈ ఏడాదిలో 30 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. తక్కువ టీకా కవరేజీ ఉన్న కొన్ని మతపరమైన, సంప్రదాయవాద వర్గాల్లో వ్యాధి వేగంగా వ్యాపించింది. ఒక ప్రాంతంలో ప్రారంభమైన వైరస్ ఇతర సమాజాలకు, దేశాలకు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది.

**భారీగా పెరుగుతున్న మీజిల్స్ కేసులు..**

2000లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 3.8 కోట్ల మీజిల్స్ కేసులు నమోదయ్యేవి. 2019 నాటికి అవి దాదాపు కోటికి తగ్గాయి. అయితే కరోనా తర్వాత టీకా కవరేజీ తగ్గడంతో ఈ పురోగతి తిరగబడింది. మీజిల్స్ వ్యాప్తిని అరికట్టాలంటే తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాలకు టీకాలు అందించేందుకు అంతర్జాతీయ నిధులను పెంచడంతో పాటు, టీకా సరఫరాను బలోపేతం చేయాలి. టీకాలు అందుబాటులో ఉన్న దేశాల్లో తల్లిదండ్రుల్లో వాటిపై నమ్మకాన్ని పెంచడం కూడా కీలకం. టీకాల భద్రత, ప్రయోజనాలపై సరైన అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ప్రపంచవ్యాప్తంగా మీజిల్స్ వ్యాప్తిని నియంత్రించే దిశగా మళ్లీ పురోగతి సాధించగలమని నిపుణులు చెబుతున్నారు.

# గర్భం దాల్చే సమయానికి ఎక్కువ ఆరోగ్య సమస్యలు

## ఉంటే మహిళలకు ప్రమాదమే అధ్యయనంలో వెల్లడి

గర్భం దాల్చే సమయానికి ఒకటి కంటే ఎక్కువ దీర్ఘకాలిక శారీరక లేదా మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళల్లో గర్భధారణ సమయంలో కొన్ని సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తాజా పరిశోధన వెల్లడించింది. ఇలాంటి మహిళల్లో గర్భస్రావం జరిగే ప్రమాదం 20 శాతం ఎక్కువగా ఉండటంతో పాటు, తీవ్రమైన వికారం, వాంతులు వచ్చే ప్రమాదం 69 శాతం అధికంగా ఉంటుందని అధ్యయనం సూచించింది. ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధన ప్రకారం.. గర్భం ప్రారంభించే సమయంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళల్లో గర్భధారణ సమయంలో ఆందోళన, డిప్రెషన్ వచ్చే ప్రమాదం దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు.



**ఒకటి కంటే ఎక్కువ సమస్యలు ఉంటే..**

ఒకటి కంటే ఎక్కువ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళల్లో సిరల్లో రక్తం గడ్డకట్టే సమస్యగా చెప్పే వెనస్ థ్రాంబోఎంబోలిజం వచ్చే ప్రమాదం రెండు రెట్లకు పైగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అలాగే గర్భధారణ సమయంలో అధిక రక్తపోటుతో కూడిన ప్రీ-ఎక్లాంప్సియా వచ్చే ప్రమాదం 42 శాతం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. మహిళలకు ఉన్న దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల సంఖ్య పెరిగే కొద్దీ గర్భధారణ సమస్యల ప్రమాదం కూడా పెరుగుతున్నట్లు పరిశోధనలో వెల్లడైంది. మూడు లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళల్లో వెనస్ థ్రాంబోఎంబోలిజం ప్రమాదం, ఎలాంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు లేని మహిళలతో పోలిస్తే మూడున్నర రెట్లకుపైగా ఉన్నట్లు గుర్తించారు.

**ముందుగానే అంచనా వేయాలి..**

రెండు లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న గర్భిణులను ప్రసూతి సంరక్షణ ప్రారంభ దశలోనే గుర్తించి, వారి శారీరక, మానసిక ఆరోగ్య అవసరాలను కలిపి అంచనా వేయడం అవసరమని పరిశోధకులు సూచించారు. ప్రసూతి వైద్యం, ప్రాథమిక ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య సేవల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భధారణ సమయంలో ఆందోళన, డిప్రెషన్ వచ్చే ప్రమాదం దాదాపు నాలుగు రెట్లు పెరగడం ఆందోళన కలిగించే అంశమని పరిశోధకులు తెలిపారు. అందువల్ల గర్భధారణ సమయంలో మానసిక ఆరోగ్య సహాయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ అధ్యయనం కోసం 2000 నుంచి 2022 మధ్య నమోదైన 22 లక్షలకు పైగా గర్భధారణలు, ప్రసవాలకు సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని పరిశోధకులు విశ్లేషించారు. ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్, ఉత్తర ఐర్లాండ్‌కు సంబంధించిన ఐదు వేర్వేరు డేటాసెట్ల నుంచి ఈ వివరాలను సేకరించారు.

**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..**

ఒకటి కంటే ఎక్కువ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళల్లో తీవ్రమైన వాంతులు, హైపెరెమిసిస్, గర్భధారణ సమయంలో మధుమేహం, గర్భధారణ రక్తపోటు, ప్రీ-ఎక్లాంప్సియా, ప్రసూతి కొలెస్టాసిస్, ప్లాసెంటా అబ్రప్షన్, వెనస్ థ్రాంబోఎంబోలిజం, గర్భస్రావం, గర్భధారణ సమయంలో ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. గర్భధారణకు ముందే ఒకటి కంటే ఎక్కువ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలను ముందుగానే గుర్తించడం, గర్భధారణ మొత్తం సమయంలో శారీరక, మానసిక ఆరోగ్య సంరక్షణను సమన్వయంతో అందించడం అవసరమని పరిశోధకులు పేర్కొన్నారు. అలాగే గర్భిణి ఆరోగ్యాన్ని అంచనా వేసేటప్పుడు ఒకేసారి ఉన్న అనేక ఆరోగ్య సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని, తగిన సంరక్షణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అయితే ఈ పరిశోధన సాధారణ ఆరోగ్య రికార్డుల ఆధారంగా నిర్వహించిన పరిశీలనా అధ్యయనం కావడంతో కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా గర్భధారణ ఫలితాలు రికార్డుల్లో పూర్తిగా నమోదు కాకపోయి ఉండవచ్చని పరిశోధకులు తెలిపారు. అలాగే కొన్ని వివరాలు వివిధ డేటాసెట్లలో ఒకే విధంగా నమోదు కాకపోయే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు.

# ఇంట్లో చీమలు ఎక్కువగా ఉంటే ఈ సహజసిద్ధమైన

## చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి

ఇంట్లోకి చీమలు రావడం చాలామందికి ఎదురయ్యే సాధారణ సమస్య. ముఖ్యంగా వంటగదిలో ఆహారం, తీపి పదార్థాలు, కిందపడిన ఆహార పదార్థాల వాసనకు చీమలు త్వరగా ఆకర్షితమవుతాయి. అయితే ఆహారం మాత్రమే కాదు.. తేమ కూడా చీమలను ఇంట్లోకి రప్పిస్తుంది. అందుకే వంటగది సింక్‌లు, బాత్‌రూమ్‌లు, అల్మారాలు, వార్డ్‌రోబ్‌లలోని దుస్తుల దగ్గర కూడా చీమలు కనిపిస్తుంటాయి. కొన్నిసార్లు చీమలను కదిలించినప్పుడు అవి కుట్టే అవకాశం కూడా ఉంటుంది. చీమలు విడుదల చేసే ఫార్మిక్ యాసిడ్ కారణంగా చర్మంపై స్వల్ప మంట, చికాకు, ఎర్రటి మచ్చలు కనిపిస్తాయి. ఇంట్లో ఒక్కసారిగా చీమలు ఎక్కువగా కనిపిస్తే, వాటిని దూరంగా ఉంచేందుకు వంటగదిలో సాధారణంగా లభించే కొన్ని పదార్థాలను ఉపయోగించవచ్చు.

**తడి నేల ఉంటే..**

చీమలు ఇంట్లోకి రావడానికి ప్రధాన కారణాల్లో పరిశుభ్రత లేకపోవడం ఒకటి. నేలపై పడిన ఆహారపు ముక్కలు, చిందిన పదార్థాలు, ఇతర ఆహార అవశేషాలను సరిగా శుభ్రం చేయకపోతే చీమలు వాటికి ఆకర్షితమవుతాయి. ముఖ్యంగా వంటగదిలో ఆహారాన్ని మూత లేకుండా ఉంచడం, తీపి పదార్థాలను బయట ఉంచడం వల్ల చీమలు సులభంగా అక్కడికి చేరుతాయి. నీటి కోసం కూడా చీమలు ఇంట్లోకి వస్తుంటాయి. తడిగా ఉండే ప్రదేశాలు, వంటగది సింక్‌లు, బాత్‌రూమ్‌లు, లీక్ అవుతున్న నల్లాల దగ్గర ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. అలాగే తీవ్రమైన ఎండ, భారీ వర్షాలు లేదా చలి సమయంలో బయట వాతావరణం నుంచి రక్షణ కోసం చీమలు ఇంట్లోకి చేరి గూడు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది.

**వెనిగర్ మిశ్రమం..**

చీమలు ఆహారం లేదా నీటి మార్గాన్ని గుర్తించేందుకు ఫెరోమోన్ అనే రసాయన సంకేతాల ఆధారంగా ఏర్పడే వాసన మార్గాలను ఉపయోగిస్తాయి. ఘాటైన వాసన కలిగిన కొన్ని పదార్థాలు ఈ మార్గాలను అంతరాయం కలిగిస్తాయి. దీంతో చీమలకు ఆహారం లేదా నీటి దారి గుర్తించడం కష్టమవుతుంది. ఇంట్లో చీమలు కనిపించే ప్రదేశాల్లో వెనిగర్‌ను ఉపయోగించవచ్చు. సమాన పరిమాణంలో వైట్ వెనిగర్, నీటిని కలిపి స్ప్రే బాటిల్‌లో పోసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వంటగది కౌంటర్‌లు, కిటికీలు, తలుపుల ఫ్రేమ్‌లు, చీమలు లోపలికి వచ్చే మార్గాల్లో స్ప్రే చేయవచ్చు. నేలను తుడిచే నీటిలో కొద్దిగా వెనిగర్ కలపడం వల్ల కూడా చీమలను దూరంగా ఉంచవచ్చు. బిర్యానీ ఆకులు లేదా బే లీవ్స్‌ను కూడా చీమలను దూరంగా ఉంచేందుకు ఉపయోగించవచ్చు. వీటి ఘాటైన వాసన చీమలకు నచ్చదు. కొన్ని బే లీవ్స్‌ను స్వల్పంగా నలిపి చీమలు కనిపించే ప్రాంతాల్లో, తలుపులు లేదా కిటికీల దగ్గర అలాగే చక్కెర డబ్బాలు, తీపి పదార్థాలు ఉంచే ప్రదేశాల దగ్గర పెట్టాలి. ఇలా చేయడం వల్ల చీమలు ఆహార పదార్థాలకు దూరంగా ఉంటాయి.



**పసుపు..**

పసుపు కూడా ఇంట్లో చీమలను నివారించేందుకు ఉపయోగించే మరో సాధారణ వంటింటి పదార్థం. పసుపు వాసన చీమలను నిరుత్సాహపరుస్తుంది. చీమలు ఇంట్లోకి ప్రవేశించే తలుపులు, కిటికీలు లేదా ఇతర ప్రదేశాల దగ్గర పసుపు పొడితో పలుచని గీతలా చల్లాలి. ఎర్ర మిరపకాయ, ఉప్పుతో తయారు చేసిన స్ప్రేను కూడా మనం ఉపయోగించవచ్చు. ఇందుకోసం ఒకటి నుంచి రెండు గ్లాసుల నీటిలో ఒక చెంచా ఉప్పు, ఒకటి నుంచి రెండు చెంచాల ఎర్ర మిరప పొడి వేసి మరిగించాలి. ఆ మిశ్రమం కొద్దిగా చిక్కగా అయ్యాక పూర్తిగా చల్లారనివ్వాలి. అనంతరం వడకట్టి స్ప్రే బాటిల్‌లో పోసుకుని చీమలు కనిపించే మూలలు, కిటికీల దగ్గర, గోడల అంచుల్లో స్ప్రే చేయాలి.

**నిమ్మరసం..**

నిమ్మరసం కూడా చీమల వాసన మార్గాలకు అంతరాయం కలిగిస్తుంది. ఇంట్లోకి చీమలు ప్రవేశించే ప్రదేశాలు, కిటికీలు, వంటగది ఉపరితలాల చుట్టూ తాజా నిమ్మరసాన్ని స్ప్రే చేయాలి. ఉపయోగించిన నిమ్మ తొక్కలను తలుపుల దగ్గర లేదా కిటికీల అంచుల వద్ద ఉంచడం ద్వారా కూడా చీమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయి. చీమలను నివారించేందుకు ఈ వంటింటి చిట్కాలు ఉపయోగపడతాయి. అయితే వీటితోపాటు ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా, పొడిగా ఉంచడం చాలా ముఖ్యం. ఆహార పదార్థాలకు మూతపెట్టి ఉంచడం, కింద పడిన లేదా చిందిన ఆహారాన్ని వెంటనే శుభ్రం చేయడం, నీరు లీక్ అయ్యే ప్రదేశాలను సరిచేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇంట్లోకి చీమలు వచ్చే అవకాశాలను తగ్గించవచ్చు.

# సలాడ్‌లను ఒకేసారి పెద్ద మొత్తంలో

## తీసుకుంటున్నారా అయితే జాగ్రత్త

సలాడ్ అంటే ఆరోగ్యకరమైన ఆహారం అనే అభిప్రాయం చాలామందిలో బలంగా ఉంది. బర్గర్, పాస్తా వంటి ఆహారాలను పక్కన పెట్టి, కూరగాయలతో నిండిన సలాడ్‌ను ఎంచుకోవడం ఆరోగ్యానికి మంచి నిర్ణయమే అనిపిస్తుంది. అయితే కొందరిలో మాత్రం సలాడ్ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, భారంగా అనిపించడం, అసౌకర్యం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. దీనికి కూరగాయలే కారణమని భావించడం సహజం. కానీ అసలు సమస్య సలాడ్‌లోని పదార్థాల కలయిక, అధిక మొత్తంలో పచ్చి ఆహారం తీసుకోవడం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒక సమతుల్య భోజనంలో శరీరం సులభంగా జీర్ణించుకోగలిగే మోతాదులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్ ఉండాలి. అయితే సాధారణంగా తీసుకునే చాలా సలాడ్లలో ఫైబర్ ఎక్కువగా, ప్రోటీన్, కేలరీలు తక్కువగా ఉంటాయి. అలాగే ఒకేసారి పెద్ద మొత్తంలో పచ్చి పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ వాటిని జీర్ణం చేసుకోవడానికి ఎక్కువ శ్రమ పడాల్సి వస్తుంది.

**పెద్ద మొత్తంలో తింటే..**

సలాడ్‌లో ఉండే ప్రతి పదార్థం విడివిడిగా చూస్తే ఆరోగ్యకరమైనదే అవుతుంది. కానీ వాటిని ఒకేసారి ఎక్కువ మొత్తంలో కలిపి తినడం వల్ల కొందరిలో కడుపు ఉబ్బరం, గ్యాస్, పొత్తికడుపులో అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా ఫెర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లుగా పిలిచే ఫాడ్‌మాప్‌లు అధికంగా ఉండే కొన్ని ఆహారాలు సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్న వారిలో ఈ లక్షణాలను ప్రేరేపిస్తాయి. ఉదాహరణకు పచ్చి ఉల్లిపాయల్లో ఫ్రక్టాన్స్, శనగలు, కిడ్నీ బీన్స్‌లో గ్యాలాక్టో-ఒలిగోశాకరైడ్లు ఉంటాయి. కాలీఫ్లవర్, పుట్టగొడుగుల్లో మన్నిటాల్, యాపిల్స్, డ్రై ఫ్రూట్స్‌లో ఫ్రక్టోజ్, సార్బిటాల్ వంటి పదార్థాలు ఉంటాయి. వీటిలో ఒక్కోటి తక్కువ మోతాదులో ఉన్నప్పటికీ, అన్నింటినీ ఒకే గిన్నెలో కలిపి పెద్ద మొత్తంలో తినడం వల్ల జీర్ణవ్యవస్థపై భారం పెరిగి ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఫైబర్ కడుపులో పేరుకుపోయి కుళ్లిపోతుందనే అభిప్రాయం సరైంది కాదు. అన్ని రకాల ఫైబర్‌లు ఒకే విధంగా జీర్ణవ్యవస్థపై పనిచేయవు. సాధారణంగా సమస్య కేవలం పాలకూర లేదా లెట్యూస్ వల్ల రావడం కాదు. ఫెర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లు, అధిక మొత్తంలో పచ్చి ఆహారం, ఇప్పటికే సున్నితంగా ఉన్న జీర్ణవ్యవస్థ.. ఇవన్నీ కలిసి ఉబ్బరానికి కారణమయ్యే అవకాశం ఉంటుంది.



**ఫైబర్ పరిమాణాన్ని ఒక్కసారిగా పెంచితే..** వారంలో ఎక్కువగా ఫైబర్ తీసుకోని వారు ఒక్కసారిగా పెద్ద గిన్నె నిండా పచ్చి కూరగాయలను తినడం ప్రారంభిస్తే కూడా ఇబ్బంది కలుగుతుంది. ఫైబర్ తీసుకునే పరిమాణాన్ని ఒక్కసారిగా పెంచడం వల్ల తాత్కాలికంగా కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఫైబర్ తీసుకునే అలవాటుకు గట్ మైక్రోబయోమ్ అలవాటు పడటానికి కొంత సమయం అవసరం. అందువల్ల కూరగాయలను పూర్తిగా మానేయడం కంటే, ఫైబర్ తీసుకునే పరిమాణాన్ని క్రమంగా పెంచడం మంచిది. సలాడ్‌లో ఉపయోగించే డ్రెస్సింగ్‌ను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. మార్కెట్‌లో లభించే కొన్ని బాటిల్ డ్రెస్సింగ్స్‌లో ఉల్లిపాయ పొడి, వెల్లుల్లి పొడి, చికోరి రూట్, ఎమల్సిఫైయర్లు, ప్రిజర్వేటివ్‌లు, షుగర్ ఆల్కహాల్స్ వంటి పదార్థాలు ఉంటాయి. సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారిలో ఇవి ఉబ్బరం వంటి సమస్యలను కలిగించే అవకాశం ఉంటుంది.

## ఆసియాకప్‌లో తొలి పోరుకు సిద్ధమైన భారత్.. ఎక్కడ చూడాలంటే?




మహిళల ఆసియా కప్ 2026లో టీమ్‌ఇండియా మరో కీలక పోరుకు సిద్ధమైంది. థాయ్‌లాండ్‌తో భారత్ తలపడనుంది. టోర్నీలో తమ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలంటే ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం భారత జట్టుకు కీలకం. మరోవైపు థాయ్‌లాండ్ కూడా బలమైన భారత జట్టుకు గట్టి పోటీ ఇవ్వాలని చూస్తోంది.ఎప్పుడు.. ఎక్కడ మ్యాచ్?భారత్, థాయ్‌లాండ్ మధ్య మహిళల టీ20 ఆసియా కప్ మ్యాచ్ ఆగస్టు 30న జరగనుంది. మ్యాచ్ దుబాయ్ వేదికగా నిర్వహించనున్నారు. భారత కాలమానం ప్రకారం మ్యాచ్ సమయానికి సంబంధించిన అధికారిక వివరాలను ప్రసార సంస్థలు వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం అనుసరించాలి.లైవ్ ఎక్కడ చూడొచ్చు?ఈ మ్యాచ్‌ను టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా వీక్షించొచ్చు. మొబైల్, వెబ్ ప్లాట్‌ఫామ్‌లలో సోనీ లివ్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది.భారత్ జట్టులో ఎవరు ఉన్నారు?టీమ్‌ఇండియాకు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు ప్రతిభావంతులైన యువ క్రికెటర్లు బలంగా నిలుస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండ్ విభాగాల్లో భారత్‌కు మంచి ఎంపికలు ఉన్నాయి.భారత్ స్క్వాడ్:హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధానా, షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తికా భాటియా, దీప్తి శర్మ, రేణుకా సింగ్, రాధా యాదవ్, శ్రేయాంకా పాటిల్ తదితరులు.థాయ్‌లాండ్ కూడా సిద్ధమేమరోవైపు థాయ్‌లాండ్ మహిళల జట్టు భారత్‌తో పోరుకు సిద్ధమైంది. భారత బ్యాటింగ్ లైనప్‌ను అడ్డుకోవడంతో పాటు పవర్‌ప్లేలో వికెట్లు సాధించడం ఆ జట్టుకు ప్రధాన లక్ష్యంగా ఉండనుంది.భారత బలమేంటి?టీమ్‌ఇండియాకు టాప్ ఆర్డర్‌లో అనుభవం పెద్ద బలం. మంధానా, షఫాలీ వంటి బ్యాటర్లు వేగంగా పరుగులు సాధిస్తే భారత్ భారీ స్కోరు చేసే అవకాశం ఉంటుంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మతో పాటు భారత బౌలింగ్ విభాగం కూడా ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచగలదు.థాయ్‌లాండ్ మాత్రం ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడితే భారత్‌కు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉంది. అందుకే ఈ మ్యాచ్‌ను టీమ్‌ఇండియా తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.మ్యాచ్ వివరాలు..మ్యాచ్: భారత్ జం థాయ్‌లాండ్
టోర్నీ: మహిళల టీ20 ఆసియా కప్ 2026
తేదీ: ఆగస్టు 30, 2026
వేదిక: దుబాయ్

## నేను వికెట్ టేకర్‌ని భయ్యా.. జీరో రిస్క్

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లో నిలిచాడు. సాధారణంగా అతడి పేరు వినగానే భారీ సిక్సర్లు, దూకుడైన బ్యాటింగ్ గుర్తుకొస్తుంది. కానీ తాజాగా దులీప్ ట్రోఫీలో బంతితోనూ తన సత్తా చాటాడు. ఈస్ట్ జోన్ తరపున ఆడుతున్న వైభవ్.. నార్త్‌ఈస్ట్ జోన్‌తో జరిగిన క్వార్టర్‌ఫైనల్‌లో కేవలం నాలుగు బంతుల వ్యవధిలో రెండు వికెట్లు పడగొట్టాడు. మూడు ఓవర్లలో 11 పరుగులే ఇచ్చి 2 వికెట్లు తీశాడు. ఈ ప్రదర్శన అనంతరం బీసీసీఐ డొమెస్టిక్ విడుదల చేసిన వీడియోలో వైభవ్ తన బౌలింగ్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ముఖ్యంగా కెప్టెన్ ఇషాన్ కిషన్ తనకు బంతి ఇవ్వడాన్ని ‘రిస్క్’గా భావించాడని చెప్పాడు. అయితే.. తనలోని అసలు బౌలర్ గురించి ఇషాన్‌కు తెలియదని నవ్వుతూ పేర్కొన్నాడు.

బ్యాట్‌తో విఫలం.. బంతితో అదరగొట్టాడు..!

నార్త్‌ఈస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే బ్యాట్‌తో మాత్రం పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. కేవలం 6 బంతులు ఎదుర్కొని 8 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు.ఈస్ట్ జోన్ భారీ ఆధిక్యం సాధించిన తర్వాత నార్త్‌ఈస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లోనూ వికెట్లు త్వరగా పడకపోవడంతో కెప్టెన్ ఇషాన్ కిషన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. యువ వైభవ్ చేతికి బంతిని అందించాడు. ఆ అవకాశాన్ని 15 ఏళ్ల ఈ క్రికెటర్ పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు.4 బంతుల్లో 2 వికెట్లు..!బంతి అందుకున్న కొద్దిసేపటికే వైభవ్ తన ప్రభావం చూపించాడు. మొదట కిషన్ లింగ్దోహ్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత కేవలం మూడు బంతులకే ఇమ్లివతి లెమ్తుర్‌ను ఔట్ చేశాడు. దీంతో నాలుగు బంతుల వ్యవధిలోనే రెండు వికెట్లు అతడి ఖాతాలో చేరాయి.మొత్తంగా తన స్పెల్‌లో 3 ఓవర్లు వేసి 11 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు సాధించాడు. అతడి బౌలింగ్‌తో నార్త్‌ఈస్ట్ జోన్ 75/5 నుంచి 79/7కు కుప్పకూలింది.‘ఇషాన్ భయ్యా రిస్క్ తీసుకుంటున్నాడనుకున్నాడు..’

తన బౌలింగ్ గురించి మాట్లాడిన వైభవ్.. కెప్టెన్ ఇషాన్ కిషన్ తనకు బంతి ఇవ్వడాన్ని రిస్క్‌గా భావించాడని చెప్పాడు.“వికెట్లు పడకపోవడంతో నాకు రెండు, మూడు ఓవర్లు బౌలింగ్ చేయమన్నారు. ఇషాన్ భయ్యా నాకు బంతి ఇవ్వడం రిస్క్ అనుకున్నాడు. కానీ.. నేను వికెట్ టేకర్‌నని ఆయనకు తెలియదు” అంటూ వైభవ్ సరదాగా వ్యాఖ్యానించాడు.‘5 వికెట్లు తీసినా మూడు ఓవర్లే..’తనకు లభించిన అవకాశాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపైనే దృష్టి పెట్టినట్లు వైభవ్ చెప్పాడు.“నేను ఐదు వికెట్లు తీసినా మూడు ఓవర్లకు మించి బౌలింగ్ చేసే అవకాశం




రాదని నాకు తెలుసు. అందుకే లభించిన సమయంలో సాధ్యమైనంత బాగా బౌలింగ్ చేయాలని అనుకున్నా. ఒకే ప్రాంతంలో బంతిని పదేపదే వేయాలని ప్రయత్నించా” అని వివరించాడు.బ్యాటింగ్‌లో రాణించలేకపోయిన తర్వాత బంతితో జట్టుకు సహకరించడం తనకు ఎంతో ఆనందంగా అనిపించిందని కూడా యువ ఆటగాడు చెప్పాడు. బ్యాటర్‌గా వికెట్ తీయడం ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నాడు.

## ఫోర్బ్స్ ఇండియా 2026 జాబితాలో మనోళ్లే తోపులు..



భారత క్రికెటర్లకు మైదానంలోనే కాదు.. బ్రాండ్ ప్రపంచంలోనూ భారీ క్రేజ్ ఉంది. ఆటకు వీడ్కోలు పలికినా కొందరు దిగ్గజాల బ్రాండ్ విలువ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా విడుదలైన ఫోర్బ్స్ ఇండియా షోస్టాపర్స్ 2026 జాబితాలో పలువురు భారత క్రికెటర్లు చోటు దక్కించుకున్నారు. వీరిలో విరాట్ కోహ్లీ అందరికంటే ముందున్నాడు. మొత్తం భారత సెలబ్రిటీల్లోనూ అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు.నంబర్ వన్.. విరాట్ కోహ్లీభారత క్రికెటర్లలో అత్యంత విలువైన బ్రాండ్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ ఏకంగా రూ.3,542 కోట్లుగా ఫోర్బ్స్ జాబితా పేర్కొంది.కేవలం క్రికెటర్లలోనే కాదు.. దేశంలోని అన్ని రంగాల సెలబ్రిటీలను కలిపినా కోహ్లీదే అగ్రస్థానం. బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, ప్రియాంక చోప్రా వంటి ప్రముఖులను వెనక్కి నెట్టి కోహ్లీ నంబర్ వన్‌గా నిలవడం విశేషం.క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా ఈ జాబితాలో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మాస్టర్ బ్లాస్టర్ బ్రాండ్ విలువ రూ.1,676 కోట్లుగా నమోదైంది.అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్ అయి ఎన్నో సంవత్సరాలు గడిచినా.. సచిన్ బ్రాండ్ ప్రభావం మాత్రం కొనసాగుతూనే ఉంది. మొత్తం సెలబ్రిటీల జాబితాలో ఆయన 8వ స్థానంలో నిలిచాడు.నాలుగో స్థానంలో బుమ్రా..ప్రస్తుత తరం భారత క్రికెటర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో అత్యంత విలువైన వారిలో ఒకడిగా నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ రూ.1,142 కోట్లు.ఫోర్బ్స్ జాబితాలో బుమ్రా మొత్తం 16వ స్థానంలో ఉన్నాడు. మైదానంలో భారత పేస్ దళానికి నాయకుడిగా ఎదిగిన బుమ్రా.. వాణిజ్యంగానూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు.

## మీరు ఇంగువ వాడుతున్నారా? ఎవరెస్ట్, లాల్‌జీ గోధూ బ్రాండ్లకు FSSAI బిగ్ షాక్




మీరు మీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తుంటే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI), రెండు కంపెనీల నుండి మిశ్రమ ఇంగువ అమ్మకాలపై నిషేధం విధించింది. ఆ కంపెనీలు ఎవరెస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్, లాల్జీ గోధూ, కంపెనీ. పరీక్షలలో వారి ఇంగువ నమూనాలలో కొన్ని నిర్ధారిత ఆహార ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడైంది.

ఈ మొత్తం వ్యవహారం ఒక వినియోగదారుడి ఫిర్యాదు తర్వాత ప్రారంభమైంది. మార్కెట్లో అమ్ముతున్న ఒక బ్రాండ్ ఇంగువ నాణ్యతను ఆ ఫిర్యాదు ప్రశ్నించింది. దీని తర్వాత, FSSAI మార్కెట్‌లోని కొన్ని ప్రముఖ ఇంగువ బ్రాండ్‌లపై దర్యాప్తును ప్రారంభించింది. ప్రాథమిక పరీక్షలలో ఎవరెస్ట్, లాల్జీ గోధూ కంపెనీల మిశ్రమ ఇంగువ నమూనాలు నాసిరకంగా ఉన్నట్లు తేలింది.

తదనంతరం ముంబైలోని ఈ రెండు కంపెనీల లైసెన్స్ పొందిన యూనిట్ల నుండి తిరిగి నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను పరీక్షల కోసం ఒక ప్రయోగశాలకు పంపారు.గుజరాత్‌లోని ఉమర్‌గావ్‌లో ఉన్న మరో ఎవరెస్ట్ యూనిట్ నుండి కూడా నమూనాలను సేకరించారు. ఈ పనిలో గుజరాత్ ఆహార శాఖకు చెందిన ఒక బృందం కూడా పాలుపంచుకుంది. పరీక్షించిన తర్వాత ఈ నమూనాలు కూడా నిర్ధారిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలింది.

మిశ్రమ ఇంగువలో అసలైన ఇంగువ ఎంత ఉండాలి?

మిశ్రమ ఇంగువను కేవలం శుద్ధమైన ఇంగువతో మాత్రమే తయారు చేయరు. శుద్ధమైన ఇంగువను జిగురు, పిండిపదార్థం, గోధుమ పిండి వంటి పదార్థాలతో కలపడం ద్వారా దీనిని తయారు చేస్తారు.

నిబంధనల ప్రకారం, ఇందులో కనీసం 5 శాతం ఆల్కహాల్‌లో కరిగే సారం ఉండాలి. మిశ్రమంలో ఉన్న శుద్ధమైన ఇంగువ పరిమాణాన్ని అంచనా వేయడానికి ఇది ఒక ప్రమాణం. అయితే, పరీక్షించిన ఉత్పత్తులలో 0 నుండి 3 శాతం మధ్య మిశ్రమ ఇంగువ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులలో కనుగొన్న గాఢతలు సిఫార్సు చేయబడిన ప్రమాణాల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నాయి. పర్యవసానంగా మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలపై ఖీూాూ× నిషేధం విధించింది.ఈ దర్యాప్తు కేవలం కల్తీ చేసిన ఇంగువకు మాత్రమే పరిమితం కాలేదు. లాల్జీ గోధూ యూనిట్ నుండి తీసుకున్న ఆరు వేర్వేరు రకాల అసలైన ఇంగువ నమూనాలను కూడా పరీక్షించారు. నిబంధనల ప్రకారం.. అసలైన ఇంగువలోని పిండిపదార్థం (స్టార్చ్) 1 శాతానికి మించకూడదు. అయితే, ఈ ఆరు నమూనాలలో పిండిపదార్థం 15 నుండి 32 శాతం వరకు ఉంది. అంటే పిండిపదార్థం నిర్దేశించిన పరిమితి కంటే గణనీయంగా ఎక్కువగా ఉంది.అసలు FSSAI ఏ చర్యలు:విచారణ అనంతరం, వివాదాస్పదమైన మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలను నిషేధిస్తూ ఖీూాూ× ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ చర్యను ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 కింద తీసుకున్నారు. ఈ విషయంలో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేని నమూనాలు కలిగిన ఉత్పత్తులపై నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగింది. అందువల్ల ఏదైనా ఆహార ఉత్పత్తికి సంబంధించి ఏ నిర్ణయం తీసుకునే ముందు ప్యాకేజింగ్ సమాచారాన్ని, సంబంధిత అధికారిక అప్‌డేట్‌లను సంప్రదించడం ఉత్తమం.

## మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు! తెలుగు రాష్ట్రాల్లో లేటెస్ట్ రేట్లు ఇవే



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లలో కనిపిస్తున్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నెలకొన్న అంచనాలు, డాలర్ మారకం విలువలో మార్పుల ప్రభావంతో పసిడి ధరలు మరోసారి పైకి కదిలాయి. దీంతో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో బంగారం కొనుగోలు చేసే వారికి స్వల్ప భారం పడుతోంది.తాజా ధరల ప్రకారం 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,850గా నమోదైంది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాములపై దాదాపు రూ.550 పెరుగుదల నమోదైంది. అదే సమయంలో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,930కు చేరగా, గత ధరతో పోలిస్తే సుమారు రూ.600 వరకు పెరిగింది.దేశంలోని ఇతర ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నైల్లో కూడా ఇదే తరహా స్వల్ప పెరుగుదల కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో ఆగస్టు డెలివరీ గోల్డ్ కాంట్రాక్టులు దాదాపు 0.4 శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ, భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ఉన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధరల్లో మాత్రం పెద్దగా మార్పులు కనిపించలేదు. తెలుగు రాష్ట్రాల్లో ఒక గ్రాము వెండి ధర రూ.235గా ఉంది. 100 గ్రాముల వెండి రూ.23,516కు విక్రయిస్తుండగా, కిలో వెండి ధర రూ.2,35,000 నుంచి రూ.2,45,000 మధ్య కొనసాగుతోంది. స్థానిక పన్నులు, తయారీ ఛార్జీలు, నగరాన్ని బట్టి ధరల్లో స్వల్ప వ్యత్యాసం ఉండొచ్చని వ్యాపారులు పేర్కొంటున్నారు.బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్న నేపథ్యంలో కొనుగోలు చేయాలనుకునే వారు రోజువారీ ధరలను పరిశీలించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆభరణాల కొనుగోలులో బంగారం ధరతో పాటు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అదనపు ఖర్చులు కూడా ఉంటాయని గుర్తుంచుకోవాలని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ బలపడటం లేదా బలహీనపడటం, కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాలు రానున్న వెండి ధరల దిశను ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు.. ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ పైసల్ ఆదా..



ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది. మార్కెట్లోకి వచ్చిన పలు కొత్త టెక్నాలజీ యాప్‌లు, మోడరన్ రిటైల్ విభాగాలు ఇప్పుడు డిమార్ట్‌కు గట్టి సవాలు విసురుతున్నాయి. ధరల విషయంలో పోటీ పడటమే కాకుండా కస్టమర్ల సమయాన్ని ఆదా చేసే సరికొత్త వెసులుబాట్లను అందిస్తున్నాయి.

ఆన్‌లైన్ స్టోర్స్‌షాపింగ్ రంగంలో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నవి క్విక్ కామర్స్ యాప్‌లు. ఆర్డర్ చేసిన పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఇంటి తలుపు తట్టే బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి యాప్‌లు, నిత్యావసర ఉత్పత్తులపై ప్రత్యేకమైన క్రాష్ డీల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయి. సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు కూడా మిగులుతుండటంతో చాలా మంది వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు జియో మార్ట్ ఏకంగా ఎంఆర్‌పీపై 40 శాతం వరకు ఆఫర్లు ఇస్తూ, ఉచిత డెలివరీతో డిమార్ట్‌కు గట్టి పోటీనిస్తోంది. నాణ్యమైన ఆర్గానిక్ సరుకుల కోసం బిగ్ బాస్కెట్ తమ ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులపై మంచి డిస్కౌంట్లు ఇస్తుండగా.. అమెజాన్ ఫ్రెష్ , ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ పండుగలు, నెలాఖరు ఆఫర్లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి.ఆఫ్‌లైన్ స్టోర్స్‌కేవలం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లే కాకుండా నేరుగా వెళ్లి కొనుగోలు చేసే ప్రత్యక్ష స్టోర్లలోనూ అనేక ప్రత్యామ్నాయాలు వచ్చాయి. విశాల్ మెగా మార్ట్‌లో కిరాణాతో పాటు దుస్తులు, హోమ్ అప్లయన్స్ డిమార్ట్ కంటే తక్కువ ధరలకే దొరికే సందర్భాలు ఉన్నాయి. అలాగే రిలయన్స్ స్మార్ట్ బజార్ నిర్వహించే ఒకటి కొంటే ఒకటి ఉచితం ఆఫర్లు మధ్యతరగతి జేబుకు పెద్ద ఊరటనిస్తున్నాయి. ఇక పెద్ద ఎత్తున బల్క్ కొనుగోళ్లు చేసే కుటుంబాలకు మెట్రో హోల్‌సేల్ వంటి చోట్ల దక్కే హోల్‌సేల్ రేట్లు డిమార్ట్ ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి.స్మార్ట్ షాపింగ్ఒకప్పుడు తక్కువ ధర అనగానే డిమార్ట్ ఒక్కటే మార్గం అనుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. వినియోగదారులు షాపింగ్ చేసే ముందు ఆన్‌లైన్ యాప్‌లలో లభించే కార్డ్ ఆఫర్లు, ఉచిత డెలివరీ కూపన్లతో పాటు ఆఫ్‌లైన్ ఆఫర్లను పోల్చి చూసుకుంటే.. సమయంతో పాటు ప్రతినెల వేల రూపాయల బడ్జెట్‌ను సులువుగా ఆదా చేసుకోవచ్చు.

# ఆయన తినే రైస్ మనం తినలేము.



చిత్ర పరిశ్రమలో బతికినంత కాలం కింగ్ నాగార్జున లాగా బతకాలి అని ఎంతోమంది హీరోలు కోరుకుంటుంటారు. ఆయన రిచ్‌నెస్ పక్కన పెడితే, ఆయన లైఫ్‌స్టైల్, శారీరక నిర్మాణం, ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తాయి. నాగార్జునగారి వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర, ఆయన ఆహార, ఆరోగ్య రహస్యాలను, ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివరంగా పంచుకున్నారు. నాగార్జున ఆహారం విషయంలో అత్యంత క్రమశిక్షణతో ఉంటారని చంద్ర వెల్లడించారు. ఆయన వారంలో ఐదు రోజులు మామూలు ఆహారాన్నే తీసుకుంటారు, కానీ "మితంగా తీసుకోవాలి" అనే సూత్రాన్ని పాటిస్తారు. ఎక్కువగా తినరు. ఉదయం అల్పాహారంలో ఒక ఇడ్లీ, లేదా ఒక వడ, లేదా ఒక గారె మాత్రమే తీసుకుంటారని తెలిపారు. మళ్ళీ ఆకలి వేసినప్పుడే తింటారని, ఆకలి లేనిదే తినరని స్పష్టం చేశారు. చాలా మంది లాగా ఆకలి ఉన్నా లేకపోయినా దొరికింది తినేయరని చంద్ర వివరించారు.మధ్యాహ్న భోజనంలో నాగార్జునగారికి కొన్ని ప్రత్యేకమైన వంటకాలు తప్పనిసరిగా ఉండాలి. రోజూ బెండకాయ, హాట్ చిప్స్ ఆయన డైట్‌లో ఉంటాయి. అన్నం విషయంలో దంపుడు బియ్యం (పొట్టు తీయనివి) మాత్రమే తింటారు. ఇవి పాత రోజుల్లో తినే పద్ధతికి దగ్గరగా ఉంటాయని చంద్ర పేర్కొన్నారు. అన్నం చాలా మెత్తగా, దాదాపు చివిడిపోయినట్లు ముద్దగా ఉండాలని ఆయన కోరుకుంటారని, అది అందరూ తినలేరని చంద్ర నవ్వారు. దంపుడు బియ్యంతో పాటు రసం, ఒక అరటిపండు కూడా ఆయన ఆహారంలో భాగం. ఇవన్నీ కూడా తక్కువ మోతాదులోనే తీసుకుంటారని వివరించారు. శనివారం రాత్రి నుండి నాగార్జునగారికి ఇష్టమైన ఆహారం పాంప్లెట్ చేప అని చంద్ర వెల్లడించారు. అవుట్‌డోర్ షూటింగ్స్‌కు

# ఇప్పుడు అమ్మ నా పక్కన ఉంటే బాగుండేది.



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటాగా నటించిన లేటేస్ట్ మూవీ చెన్నై లవ్ స్టోరీ. జూలై 24న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో శ్రేయాస్ మీడియా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కథానాయిక శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం తనకెంతో ప్రత్యేకమని, కొంత భావోద్వేగంగా ఉన్నానని ఆమె తెలిపారు. తన దివంగత తల్లిని గుర్తుచేసుకుంటూ, తన సక్సెస్ తన తల్లి చూసుంటే ఎంతో సంతోషించేవారని పేర్కొన్నారు. అయితే, తన తల్లి తనను చూస్తోందని, ఆమె ఆశీస్సుల వల్లే ఈ పేరు వచ్చిందని గౌరీ ప్రియ అన్నారు. తల్లిదండ్రుల మద్దతు లేకుండా తాను ఏదీ సాధించలేనని, తన తండ్రికి కూడా కృతజ్ఞతలు తెలిపారు."ఇంతటి మంచి పేరు, సక్సెస్ వస్తున్న ఈ సమయంలో మా అమ్మ నా పక్కన ఉండి ఉంటే ఎంతగానో సంతోషించేది. నన్ను ఇలా చూసి ఉంటే ఎంత బాగుండేదో అని చుట్టుపక్కల అందరూ అంటున్నారు. కానీ నాకు తెలుసు.. నా అమ్మ ఎప్పటికీ పైనుంచి నన్ను చూస్తూ ఆశీర్వదిస్తూనే ఉంటుంది" అంటూ భావోద్వేగానికి గురైంది.ఒక అమ్మాయి ప్రేమిస్తే ఎలా ఉంటుందో, ఆమె ప్రేమ గెలిచినా, విఫలమైనా ఆ కోణం నుండి సినిమాను చూపించాలనే ఆలోచన చేసినందుకు రచయిత సాయి రాజేష్‌కి, అలాగే తనను ఎంపిక చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అందమైన కథను అద్భుతంగా డైరెక్ట్ చేసిన రవి నంబూరికి హ్యాట్సాఫ్ చెప్పారు. సహనటుడు కిరణ్ అబ్బవరం గురించి మాట్లాడుతూ, ఒక ప్రేమకథలో రెండు పాత్రల మీద రెండున్నర గంటలు కథను నడిపించడం కష్టమైన విషయమని, కానీ కిరణ్ అద్భుతంగా నటించారని కొనియాడారు. కిరణ్‌లో ఒక మంచి స్నేహితుడిని కనుగొన్నానని, తనను ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సిరి, పూజ, మహేందర్, నవీన్, త్రిగుణ్ సహా చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చివరగా, ఒక తెలుగు అమ్మాయిగా, తన కెరీర్‌లో ఇంత తొందరగా ఇంత మంచి కథ, పాత్ర లభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని శ్రీ గౌరీ ప్రియ అన్నారు.

# ఎల్లమ్మలో ఈ యంగ్ హీరోయిన్ ఫిక్స్.?




తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన బలగం సినిమాతో ఒక్కసారిగా ప్రేక్షకుల మనసులు దోచేశాడు కమెడియన్ వేణు. కమెడియన్ గా ప్రస్థానం మొదలు పెట్టి సినిమాలు, టీవీ షోలు చేసి ఆ తర్వాత దర్శకుడిగా మారాడు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించిన వేణు, ఆతర్వాత కమెడియన్ గా రాణించాడు. సినిమాలతో పాటు జబర్దస్త్ లాంటి కామెడీ షోలో ఎన్నో స్కిట్స్ చేసి నవ్వులు పూయించాడు. వేణు దర్శకుడిగా మారి చేసిన మొదటి సినిమా బలగం ఎంత పెద్ద విజయం సాదించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. బలగం లాంటి సినిమా చేసిన తర్వాత వేణు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు ఎల్లమ్మ సినిమాతో రాబోతున్నాడు.ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నాడు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమాలో దేవికి జోడీగా నటించే హీరోయిన్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతుంది. మొదటి సారి దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తున్నారు. ఆయన పక్కన ఎవరు సెట్ అవుతారా అన్న క్యూరియాసిటీ అందరిలోనూ మొదలైంది. ఇప్పటికే ఈ సినిమాలో హీరోయిన్ గా సాయి పల్లవి నటిస్తుందని టాక్ వచ్చింది.. ఆ తర్వాత ఆమె కాదు కీర్తిసురేష్ నటిస్తుందని వార్తలు వచ్చాయి. ఆతర్వాత ఆమె కాదు మృణాల్ ఠాకూర్ ని వార్తలు వినిపించాయి. ఇక ఇప్పుడు ఓ యంగ్ హీరోయిన్ పేరు తెరమీదకు వచ్చింది.ఆహీరోయిన్ ఎవరో కాదు అనంతిక. ఈ అమ్మడు మ్యాడ్ సినిమాలో నటించి మెప్పించింది. ఆతర్వాత ఎనిమిది వసంతాలు అనే సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు రోమాంచికం అనే సినిమా చేస్తుంది. ఇలా వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ చిన్నది. ఇప్పుడు ఎల్లమ్మ సినిమాకు సెలక్ట్ అయ్యిందని టాక్ వినిపిస్తుంది. ఇటీవలే టెస్ట్ కట్ కూడా జరిగిందని. ఆల్మోస్ట్ ఈ అమ్మడు హీరోయిన్ గా ఫిక్స్ అయ్యిందని

# కొత్తింట్లోకి అడుగుపెట్టిన టాలీవుడ్ హీరోయిన్..



టాలీవుడ్ అందాల తార, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నటి ఈషా రెబ్బా జీవితంలో ఒక మైలురాయిని సాధించారు. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా నూతన గృహంలోకి అడుగుపెట్టారు. కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత నిరాడంబరంగా మరియు వేడుకగా ఈ గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. కొత్త ఇంటిలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈషా రెబ్బా కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శుభకార్యంలో భాగంగా ఇంట్లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరిపించారు. సాంప్రదాయ వస్త్రధారణలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఈషా రెబ్బా ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సొంత ఇల్లు కట్టుకోవడం లేదా కొనుగోలు చేయడం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక పెద్ద కల అని, ఆ కల నెరవేరడం చాలా ఆనందంగా ఉందని ఆమె సన్నిహితులతో పంచుకున్నారు.ఈ గృహప్రవేశ వేడుకకు సంబంధించిన అందమైన ఫొటోలను ఈషా రెబ్బా తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫొటోలలో కొత్త ఇల్లు చాలా అందంగా, ప్రశాంతమైన వాతావరణంలో కనిపిస్తోంది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, తోటి సినీ ప్రముఖులు మరియు నెటిజన్లు ఈషా రెబ్బాకు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. "కొత్త ఇంల్లు చాలా అందంగా, ప్రశాంతమైన వాతావరణంలో కనిపిస్తోంది. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, తోటి సినీ ప్రముఖులు మరియు నెటిజన్లు ఈషా రెబ్బాకు సోషల్ మీడియాటిలోకి అడుగుపెట్టిన మీకు అభినందనలు, మీ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా సాగాలి" అంటూ కామెంట్లు పెడుతున్నారు.లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా రెబ్బా, ఆ తర్వాత వైవిధ్యమైన చిత్రాలతో మంచి నటిగా పేరు తెచ్చుకున్నారు. కేవలం తెలుగులోనే కాకుండా ఇతర భాషా చిత్రాలలోనూ నటిస్తూ బిజీగా ఉన్న ఈషా, తాజాగా కొత్తింటికి మారడంతో ఆమె అభిమానులు మరింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..



తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.

# ఆ హీరో అంటే పిచ్చి.. అతనితో మూవీ డేట్‌కు వెళ్తా



టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతోంది పంజాబీ ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 'హిట్ 2', 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', అనగనగా ఒక రాజు వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంటూ ఇండస్ట్రీలో 'లక్కీ ఛామ్'గా మారిపోయింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్‌లోనూ విజయ్ దళపతి సరసన నటించి అక్కడి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆచి తూచి సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. కాగా గతంలో ఈ ముద్దుగుమ్మ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో.. "ఒకవేళ మీరు సినీ పరిశ్రమకు చెందిన ఏ హీరోతోనైనా 'మూవీ డేట్' (సినిమాకు వెళ్లడం) కి వెళ్లాల్సి వస్తే.. ఎవరిని ఎంచుకుంటారు?" అని యాంకర్ అడగ్గా ఆసక్తికర సమాధానం చెప్పింది.ఆ ప్రశ్నకు మీనాక్షి ఏమాత్రం తడుముకోకుండా, ఎంతో ఉత్సాహంగా కోలీవుడ్ స్టార్ హీరో శింబు పేరును చెప్పింది. "నేను మూవీ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఖచ్చితంగా శింబు సార్‌తోనే వెళ్తాను" అంటూ చాలా ఎగ్జైటింగ్‌గా సమాధానం ఇచ్చింది. శింబు స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన నటన అంటే తనకు చాలా ఇష్టమని ఈ బ్యూటీ పేర్కొంది. శింబుపై మీనాక్షి చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com